
నమస్తే తెలంగాణ

మహబూబ్‌నగర్

వాతావరణం
గరిష్ఠం 31.6°
కనిష్ఠం 18.0°

శుక్రవారం 5, జనవరి 2018 ntnews.com ntmbnr.com పేజీలు : 20



మంత్రి లక్ష్మారెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలు

టీఆర్ఎస్‌లో చేరికలు

- గులాబీ గూటికి బాలానగర్, మిడ్జిల్ మండలాల టీడీపీ, కాంగ్రెస్ నేతలు..
- పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి లక్ష్మారెడ్డి
- రెండు రోజుల్లో 300 మంది చేరిక..
- దామరగిద్దలో కాంగ్రెస్, బీజేపీల నుంచి 200 మంది..
- టీఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాద్మి శివకుమార్..

20

జడ్చర్ల నియోజకవర్గంలో కాంగ్రెస్, టీడీపీలకు చెందిన నాయకులు టీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. నిన్నటి వరకు బాలానగర్, రాజాపూర్ మండలాలకు చెందిన నేతలు మంత్రి లక్ష్మారెడ్డి సమక్షంలో గులాబీ గూటికి చేరగా, గురువారం మిడ్జిల్ మండలం వాడ్యాల గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు టీఆర్ఎస్‌లో చేరారు. రెండు రోజుల వ్యవధిలో సుమారు 300 మంది వరకు కారెక్కారు. దామరగిద్దలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు 200 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు.



మద్యం దుకాణాల్లో యథేచ్ఛగా అమ్ముతున్న శనగ ప్యాకెట్లు

మద్యం దుకాణాల్లో.. చిల్లర దోపిడీ

- కొనుగోలుదారుల జేబులకు చిల్లు..
- అధికారుల కండ్ల ముందే చిల్లర దందా..
- చూస్తూ... సహకరిస్తున్న ఆబ్కారీ అధికారులు
- రూ. 1 ప్యాకెటు రూ.8కి అమ్మకం
- చిల్లర అడిగితే కొనుగోలుదారులపై దాడులు..
- దుకాణాల ముందు రోజూ చిల్లర గొడవలే..
- నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు..
- 'మామూళ్ల' కోసం చిల్లర దోపిడీ తప్పదంటున్న యజమానులు

10

మద్యం దుకాణంలో ఏమీ కొన్నా చిల్లర అడగొద్దు.. చిల్లరివ్వాల్సి వస్తే పల్లి ప్యాకెటో.. శనగల ప్యాకెటో తీసుకో.. ఇక్కడ రూపాయి పల్లి ప్యాకెట్ రూ.8 నుంచి రూ.10లకు వస్తది.. అవసరం లేకున్నా తీసుకోవాల్సిందే.. లేదంటే గొడవలే.. ఇలాంటి చిల్లర గొడవలు మద్యం దుకాణాల వద్ద నిత్యం జరుగుతూనే ఉన్నాయి... మద్యం షాపుల్లో ఎలాంటి తినుబండారాలు విక్రయించొద్దని నిబంధనలున్నా.. దుకాణ దారులు బేఖాతరు చేస్తున్నారు.. జిల్లా కేంద్రంలో ఒక్క రోజు రూ.8లక్షల నుంచి రూ.10 లక్షల మద్యం విక్రయాలు జరిగితే.. వాటిలో చిల్లర పేరిట రూ.50వేల నుంచి రూ. 80వేల వరకు దోపిడీ జరుగుతోంది.. ఇదంతా అధికారుల ముందే జరుగుతున్నా తమకేమీ పట్టనట్లు ఉంటున్నారు.. చిల్లర విషయమై ఎవరైనా ప్రశ్నిస్తే అధికారులకు మామూళ్లు ఎలా కట్టాలని ఎదురు ప్రశ్నిస్తున్నారు.. చిల్లర దోపిడీని అరికట్టాలని మద్యం కొనుగోలు దారులు పేర్కొంటున్నారు..

- మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ ప్రతినిధి

19



లారీని ఢీకొన్న కారు.. ఇద్దరి దుర్మరణం

17

చిట్టెం నర్సిరెడ్డి కృషితోనే.. ఉన్నత విద్య

- నారాయణపేటలో డిగ్రీ కళాశాలకు పునాది..
- ఎమ్మెల్యేలు రాజేందర్‌రెడ్డి, చిట్టెం రాంమోహన్‌రెడ్డి
- ఎస్ఎల్‌డీసీని ప్రభుత్వ పరం చేస్తూ జీవో మంజూరు
- కళాశాల ప్రిన్సిపాల్‌కు జీవో అందజేసిన ఎమ్మెల్యేలు



ఎస్ఎల్‌డీసీ ప్రభుత్వ పరమైనట్లు జీవో కాపీని ప్రిన్సిపాల్‌కు అందజేస్తున్న ఎమ్మెల్యేలు

రైతులను ఇబ్బంది పెట్టొద్దు

- ఈ పాస్‌తో రైతులకు మేలు
- ప్రతి గ్రామాన్ని ఓడీఎఫ్ గ్రామంగా మార్చాలి
- కలెక్టర్ రొనాల్డ్‌రోస్

20

మహబూబ్‌నగర్
ntnews.com ntmbnr.com

చిన్నారులకు ఉజ్వల భవిష్యత్తు

- అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆంగ్లబోధన ప్రారంభం
- అర్బన్ పరిధిలో ఆంగ్ల బోధనకు 130 కేంద్రాల ఎంపిక
- సులభ పద్ధతిలో ఆంగ్లాన్ని బోధించేలా టీచర్లకు శిక్షణ


అంగన్‌వాడీ విద్యార్థులు


అంగన్‌వాడీ చిన్నారులతో మాట్లాడుతున్న కలెక్టర్, ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్ రూరల్ : తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు నిర్మాణమవుతుందన్నది అక్షర సత్యం. ఎక్కడ విద్యావంతులు ఎక్కువగా ఉంటే అక్కడ అభివృద్ధి వేగంగా జరుగుతుంది. అది ఆచరణలో కనిపిస్తున్నది. ఇందులో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు మెరుగైన విద్యను అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్నది. సమైక్య పాలనలో కేవలం చిన్నారులకు పిండి ఇచ్చి చేతులు దులుపుకునే కేంద్రాలుగా అంగన్‌వాడీలు ఉండేవి. దీన్ని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించింది. కేంద్రాల్లో క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందేలా చర్యలు చేపట్టింది. అన్ని కేంద్రాలలో అందించే పౌష్టికాహారం వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేయడంతోపాటు, ఇందుకు అనుగుణంగా అన్ని కేంద్రాలలో ఆన్‌లైన్ సౌకర్యం కల్పించారు. దీంతోపాటు అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు మెరుగైన విద్యాబోధన చేయాలని సూచిస్తూ టీచ ర్ల వేత నాలను పెంచారు. దీంతో అంగన్‌వాడీ టీచర్లకు మరింత బాధ్యత పెరిగింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మెరుగైన విద్య అందించేలా కార్యాచరణ రూపొందించారు.

పైలెట్ ప్రాజెక్టు కింద 130 కేంద్రాలు

అంగన్‌వాడీ కేంద్రాలలో ఆంగ్లం బోధించేందుకుగాను ప్రభుత్వం అర్బన్ పరిధిలోని 130 సెంటర్లను ఎంపిక చేసింది. ఈ కేంద్రాలలో పని చేసే టీచర్లకు శిక్షశ్రీ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల ప్రాంగణంలో శిక్షణ ఇచ్చారు. చిన్నారులకు సులభమైన పద్ధతిలో ఆంగ్లాన్ని బోధించే అంశాలపై 15 రోజులపాటు శిక్షణ ఇచ్చారు. శిక్షణా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ పలుమార్లు సందర్శించి పరిశీలించారు. టీచర్లకు శిక్షణ అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆంగ్ల బోధనకు కలెక్టర్‌తోపాటు, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ ఇటీవల శ్రీకారం చుట్టారు. అర్బన్ పరిధిలోని 130 గ్రామాల్లో ఆంగ్లబోధన సక్రమంగా జరిగితే మిగతా అన్ని కేంద్రాల్లో ఆంగ్లబోధన ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

ప్రైవేట్ విద్యకు కళ్లెం..

అంగన్‌వాడీ కేంద్రాలలో ఆంగ్లబోధన ప్రారంభంతో ప్రైవేట్ పాఠశాలల విస్తరణకు కళ్లెం పడే అవకాశం లేకపోలేదు. ప్రైవేట్ పాఠశాలల్లో అందించే ఆంగ్ల విద్యకోసం తల్లిదండ్రులు తమ చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపేవారు కాదు. దీంతో చిన్నారులు ప్రైవేట్‌లోనే విద్యను కొనసాగించే పరిస్థితి ఉంది. అయితే, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆంగ్లబోధన అందించడం చిన్నారుల తల్లిదండ్రులకు ప్రయోజనకరంగా మారనున్నది. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతోపాటు, మెరుగైన విద్యను అందించడంపై ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

బుడగ జంగాల కాలనీ.. సమస్యలను పరిష్కరించండి


కాలనీవాసులతో మాట్లాడుతున్న టీమాస్ నాయకులు

మహబూబ్‌నగర్ రూరల్ : పట్టణంలోని 19వ వార్డులోగల బండమీదిపల్లి బుడగజంగాల కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని టీమాస్ నాయకుడు చంద్రకాంత్ కోరారు. గురువారం బండమీదిపల్లిలో టీమాస్ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా చంద్రకాంత్ మాట్లాడుతూ అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంపై తక్షణం స్పందించాలని అన్నారు. కాలనీలో తాగునీటి సమస్య ప్రధానంగా ఉందన్నారు. కార్యక్రమంలో విష్ణు, తిరుపతయ్య, అరుణ, నవాజ్ ఉన్నారు.

మత్స్యకార మహాగర్జనను విజయవంతం చేయండి

మహబూబ్‌నగర్ వ్యవసాయం : శంషాబాద్‌లో శుక్రవారం నిర్వహించనున్న మత్స్యకార మహాగర్జనకు మత్స్యకారులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు తెలుగు సత్యయ్య కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా చేపపిల్లలు, వివిధ పరికరాలు పంపిణీ చేస్తున్నా కొందరు అధికారులు, పైరవీకారులతో నిజమైన లబ్ధిదారులకు అందడం లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న మహాగర్జనకు చేపల వృత్తిపై ప్రత్యక్ష, పరోక్షంగా ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న తరలిరావాలని ఆయన కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

మాడ్రన్ హైస్కూల్ అభివృద్ధికి చర్యలు

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, కలెక్టర్ రొనాల్డ్‌రోస్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : జిల్లాకేంద్రంలోని మాడ్రన్ హైస్కూల్‌ను మరింతగా అభివృద్ధి పర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, కలెక్టర్ రొనాల్డ్‌రోస్ పేర్కొన్నారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ప్రతి సంవత్సరం పెరిగిపోతుందని, విద్యార్థులకు ఆట స్థలం కొరత ఉందని సభ్యులు కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన కలెక్టరేట్ నిర్మాణమైన తర్వాత ప్రస్తుతం ఉన్న కలెక్టరేట్‌లో కొంత స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. డిజిటల్ తరగతులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కోరగా, కలెక్టర్ డీఈవోను డిజిటల్ తరగతులు ప్రారంభించాలని ఆదేశించారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పి.వినాయకరావు, సభ్యులు టి.నాగేంద్రస్వామి, లయన్ నటరాజ్, శ్రీనివాస చార్య, రవి దత్తు, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు డీజీపీ పర్యటన

మహబూబ్‌నగర్ క్రైం : రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారి డీజీపీ మహేందర్‌రెడ్డి శుక్రవారం జిల్లా పర్యటనకు రానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల ఏరియల్ సర్వేలో భాగంలో పాలమూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ డాక్టర్ బీ.అనురాధ జిల్లా పోలీస్ కార్యాలయంలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. పాత డీపీవో కార్యాలయానికి రంగులు వేయించారు. పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లను ముస్తాబ్ చేశారు. డీజీపీ మహేందర్‌రెడ్డి ఎస్పీ కార్యాలయంలో పోలీసు అధికారులతో సమావేశమయ్యే అవకాశముంది. కాగా, డీజీపీ రాక సందర్భంగా ఎంవీఎస్ డీగ్రి కళాశాల ఆవరణలో హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేశారు. డీజీపీ పర్యటన సందర్భంగా జిల్లా పోలీసు అధికారులందరూ అప్రమతమయ్యారు.


బడీడు పిల్లల్ని బడిలోనే ఉంచాలి : కలెక్టర్


మేకల దగ్గరకు వెళ్లిన చిన్నారులతో మాట్లాడుతున్న కలెక్టర్


రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందిస్తుంటే.. బడీడు పిల్లలు పాఠశాలలో ఉండకుండా పొలం పనుల్లో, మేకల కాపరిగా ఉండడం ఎంతవరకు సమంజసమని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అన్నారు. గురువారం ఆయన దేవరకద్ర పర్యటనకు వెళ్తుండగా మహబూబ్‌నగర్ రూరల్ మండలం, పోతన్‌పల్లికి చెందిన ఖాజా అనే విద్యార్థి మేకలను మేపుతూ రోడ్డుపై కనిపించాడు. బాలుడిని గమనించిన కలెక్టర్ తన వాహనాన్ని నిలిపి పిల్లవాడి దగ్గరికి వెళ్లి బడికి ఎందుకు వెళ్లడం లేదని అడిగారు. నువ్వు వెళ్లకపోవడమే కాకుండా నీ సోదరుని కూడా పొలాల వెంట తిప్పుతావా అని ప్రశ్నించారు. ఆ విద్యార్థి 9వ తరగతి వరకు దేవరకద్రలోని ఉర్దూ మీడియంలో విద్యను అభ్యసించారు. అనంతరం బడికి వెళ్లకపోవడంతో తల్లిదండ్రులు పొలం పనులకు పంపించినట్లు తెలిసింది. వెంటనే మండల విద్యాధికారిని పిలిపించి బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలని హెచ్చరించారు. విద్యార్థిని స్టేట్‌హోంలో చేర్పించాలని సూచించారు. ఆయన వెంట తహశీల్దార్ చెన్నకిష్టయ్య, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు


ఆలయంలో భక్తుల సందడి

మహబూబ్‌నగర్ వ్యవసాయం : జిల్లా కేంద్రంలోని న్యూగంజ్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో గురువారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. పుష్పమి నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ అధ్యక్షుడు కొత్త చంద్రశేఖర్, చంద్రమౌళి గుప్తా, వికాస్ తరంగిణి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా వేడుకల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం 0–16 లోపు చిన్నారుల్లో రోగ నిరోధక శక్తిని పెంచే చుక్కల మందు వేశారు. మరోవైపు స్వాముల ఇరుముడి స్వీకరణ నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కౌకుంట్ల అంజమ్మ, కొత్త కరుణ, వెంకటేశ్వరమ్మ, గుబ్బ సరిత, రాధ, మ్యాడం మల్లేష్, సుధాకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్‌కు సన్మానం


చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్ క్లాక్‌టవర్ : బలిజ కులస్తుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన ఏదుల చంద్రశేఖర్‌ను గురువారం టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాద్మీ శివకుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాద్మీ మాట్లాడుతూ ఏదుల చంద్రశేఖర్ న్యాయవాదిగా పనిచేస్తూ ఎన్నో సేవలు అందించారని, అలాగే బలిజ సంఘంలో గౌరవాధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం ఉందన్నారు. జిల్లా అధ్యక్షుడిగా చంద్రశేఖర్‌ను నియమించడంపై హర్షం ప్రకటించారు. కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి రాజ్‌కుమార్, బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ట్రిపుల్ తలాక్‌పై కేంద్రం వైఖరి సరికాదు

మహబూబ్‌నగర్ క్లాక్‌టవర్ : త్రిపుల్ తలాక్‌పై కేంద్ర ప్రభుత్వ వైఖరి సరికాదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ హైదర్‌అలీ అన్నారు. గురువారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇస్లాంలో షరియత్ ప్రకారం తలాక్ ఇవ్వడానికి ఒక పద్ధతి ఉంటుందని, కాని కొంతమంది తమ స్వార్థం కోసం రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ట్రిపుల్ తలాక్‌పై పూర్తిస్థాయిలో వివరాలు సేకరించకుండా ఏకపక్షంగా లోక్‌సభలో బిల్లు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ బిల్లుపై దేశవ్యాప్తంగా ప్రధాన రాజకీయ పక్షాలు వ్యూహాత్మకంగా మౌనం వహించడం దురదృష్టకరమన్నారు. ట్రిపుల్ తలాక్ బిల్లుపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచించాలన్నారు. రాజ్యసభలో ట్రిపుల్ తలాక్ బిల్లును ఎంపీలు అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మైనార్టీ విభాగం పట్టణ అధ్యక్షుడు మహ్మద్ సర్దార్, పార్టీ మండల అధ్యక్షుడు మహ్మద్ జహంగీర్, అబ్దుల్ సమద్ పాల్గొన్నారు.

సంక్రాంతి నాటికి.. భూ సర్వే పూర్తి

- రికార్డుల్లో తప్పులుంటే సరి చేయించుకోవాలి
- భూ రికార్డుల పరిశీలనకు పట్టాదారులు సహకరించాలి
- రాంపురం గ్రామసభలో కలెక్టర్ రొనాల్డ్‌రోస్



గ్రామసభలో మాట్లాడుతున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

కోయిల్‌కొండ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని సంక్రాంతి నాటికి పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అన్నారు. గురువారం కోయిల్‌కొండ మండలం రాంపూర్ గ్రామంలో నిర్వహించిన సమగ్ర భూ రికార్డుల ప్రక్షాళన రెండవ విడత గ్రామసభలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. భూ రికార్డుల్లో తప్పులు ఉంటే సరి చూసుకోవాలని పట్టాదారులకు సూచించారు. గ్రామసభల్లో ప్రతి రైతు తమ భూ వివరాలను తెలుసుకోవాలని, ఏమైన పొరపాట్లు జరిగినట్లు గుర్తిస్తే అధికారులకు తెలియజేయాలని తెలిపారు. భూ రికార్డుల పరిశీలనకు వచ్చే రెవెన్యూ అధికారులకు రైతులు సహకరించాలని కోరారు. భూ వివాదాల పరిష్కారం కోసమే ప్రభుత్వం భూ రికార్డుల ప్రక్షాళన చేపట్టిందని వివరించారు. మొదటి విడతలో చేపట్టిన భూసర్వేలో ఎలాంటి తప్పులున్నా రెండవ విడతలో సరి చూసుకోవాలని తెలిపారు. మొదటి విడత సర్వేకు సంబంధించిన పూర్తి వివరాలను గ్రామపంచాయతీ నోటీస్‌బోర్డుపై ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ దశరథరెడ్డి, ఎంపీటీసీ పుష్పమ్మ, తహసీల్దార్ సువర్ణరాజు, డిప్యూటీ తహసీల్దార్ నారాయణరావు ఉన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

రాష్ట్రస్థాయి పోటీలకు అక్షర విద్యార్థులు

మక్తల్ టౌన్ : పట్టణంలోని అక్షర హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారని పాఠశాల డైరెక్టర్ ధర్మరాజు తెలిపారు. గత నెల 21న జిల్లా క్రీడా మైదానంలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో పాఠశాల విద్యార్థులు ప్రణవ్, సాయిసుషి, ఆనంద్, జ్ఞాన ప్రకాశ్, పరమేశ్‌లు ప్రతిభకనబర్చడంతో రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను గురువారం పోలీస్ సీఐ వెంకట్, ఎస్‌ఐ వెంకటేశ్వర్లుతో పాటు పలువురు అభినందించారు. విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటి పాఠశాలతోపాటు మక్తల్‌కు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ రాఘవేంద్రారెడ్డి, పీఈటీ వెంకటేశ్ పాల్గొన్నారు.

పట్టుదలకు మారుపేరు..లూయిస్ బ్రెయిలీ

- లూయిస్ జయంతి వేడుకల్లో సీనియర్ సివిల్ జడ్జి శ్రీవిద్య



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి శ్రీవిద్య

మహబూబ్‌నగర్ రూరల్ : లూయిస్ బ్రెయిలీ ఎంతో పట్టుదలగల వ్యక్తి అని సీనియర్ సివిల్ జడ్జి శ్రీవిద్య అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్‌లో గురువారం జిల్లా స్త్రీ, శిశు, వికలాంగ సంక్షేమ శాఖాధికారి శంకరాచారి అధ్యక్షతన లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను జరిపారు.ఈ కార్యక్రమానికి న్యాయమూర్తి శ్రీవిద్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఉపాధ్యాయురాలు యాదేశ్వరి బ్రెయిలీ లిపిలో రాసిన 'వాగ్భూషణం భూషణం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లూయిస్ తన ఏడవ ఏటనే ప్రమాదవశాత్తు ఒక కంటిని కోల్పోవడం జరిగిందన్నారు. ఆ కన్నుకు చికిత్స చేయించలేని పేదరికంలో వారి కుటుంబం ఉండడంవల్ల రెండో కంటిని కూడా లూయిస్ కోల్పోవాల్సి వచ్చిందన్నారు. పలువురు మేధావులు లూయిస్‌ను గదిలో పెట్టి ఎన్నో పుస్తకాలు ఉన్నాయని అబద్ధం చెప్పగా, తన స్పర్శ ద్వారా ఆ గదిలో మూడే పుస్తకాలు ఉన్నాయని గుర్తించారని, అప్పుడే తన మదిలో అంధులకోసం ప్రత్యేకమైన లిపిని కనుక్కోవాలన్న సంకల్పానికి వచ్చారని వివరించారు. ఆయన సంకల్పం నేడు ఎంతోమంది అంధుల జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. లూయిస్ జీవితకాలంమంతా అంధుల అభివృద్ధికే కృషి చేశారని కొనియాడారు. లూయిస్‌ను ఆదర్శంగా తీసుకొని జీవితంలోఉన్నతంగా రాణించాలని సూచించారు. అంధుల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నాయన్నారు. అంతకుముందు అంధ పాఠశాల విద్యార్థులు ఆలపించిన గీతాలు, మిమిక్రీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డీఆర్‌వో వెంకటేశ్వర్లు, లయన్ నటరాజ్, అశోక్ పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారులకు పురస్కారాలు



పురస్కారాలు అందుకున్నవారితో అకూన్ సబర్వాల్

మహబూబ్‌నగర్ క్రైం : గుడుంబా నియంత్రణకు కృషి చేసిన ఉమ్మడి జిల్లాలోని 11మంది ఎక్సైజ్ అధికారులకు ఆ శాఖ డైరెక్టర్ అకూన్ సబర్వాల్ ఉత్తమ పురస్కారాలు అందించారు. గురువారం హైదరాబాద్‌లోని ఆబ్కారీ భవనంలో అకూన్ సబర్వాల్ చేతుల మీదుగా మహబూబ్‌నగర్ ఆబ్కారీ ఇన్‌స్పెక్టర్ ఎన్.దామోదర్‌రెడ్డి, ఎస్‌టీఎఫ్ సీఐ ప్రవీణ్‌కుమార్, షాద్‌నగర్ సీఐ రామకృష్ణ, జడ్చర్ల సబ్ ఇన్‌స్పెక్టర్ బీ.జనార్దన్, అలంపూర్ ఎస్‌ఐ అనంతయ్య, అచ్చంపేట ఎస్‌ఐ నిజామొద్దీన్, ఆమనగల్ హెచ్‌సీ. నవీన్‌కుమార్‌రెడ్డి, కల్వకుర్తి హెచ్‌సీ జనార్దన్‌రెడ్డి, మహబూబ్‌నగర్ టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్ కె.రామచంద్ర, వనపర్తి హెచ్‌సీ బీ.విష్ణు, గద్వాల మహేష్‌లు పురస్కారాలను అందుకున్నారు. కాగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గుడుంబా నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టింది. సారాను ఎవరు విక్రయించినా కఠిన చర్యలు తీసుకోవాలని, బైండోవర్లు చేయాలని ఆదేశించడంతో ఎక్సైజ్ శాఖ కఠిన చర్యలు తీసుకున్నది. రాష్ట్రంలో గుడుంబా రహిత జిల్లాగా మార్చేందుకు ఎక్సైజ్ అధికారులు అహర్నిశలు శ్రమించడంపై అకూన్ సబర్వాల్ అభినందనలు తెలిపారు. గుడుంబా తయారీని మానేసిన వారికి రుణాలను మంజూరు చేయడంలో కూడా పాలమూరు జిల్లా మొదటి స్థానంలో ఉంది. కాగా, పురస్కారాలను అందుకున్న ఎక్సైజ్ అధికారులు, సిబ్బందిని ఉమ్మడి జిల్లాల ఎక్సైజ్ డీసీ జయసేనారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

మినీ స్టేడియం పనులను ప్రారంభిస్తాం

దేవరకద్ర, నమస్తే తెలంగాణ : దేవరకద్ర మండలానికి ప్రభుత్వం మంజూరు చేసిన మినీ స్టేడియం పనులను త్వరలోనే ప్రారంభిస్తామని జిల్లా క్రీడా శాఖాధికారిణి సత్యవాణి తెలిపారు. గురువారం మండలంలోని చౌదర్‌పల్లి గ్రామ సమీపంలో మినీ స్టేడియం నిర్మాణం కోసం ఎంపిక చేసిన స్థలాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మినీ స్టేడియం నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2 కోట్ల 60లక్షలు మంజూరు చేసిందని తెలిపారు. పనులను త్వరలోనే ప్రారంభించి సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ చెన్నకిష్టన్న, పంచాయతీరాజ్ ఏఈ కురుమూర్తి, శ్రీకాంత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



స్థల రికార్డులను పరిశీలిస్తున్న డీవైఎస్‌వో సత్యవాణి



మాట్లాడుతున్న హాకా ఎండీ

విండో కార్యాలయం తనిఖీ

నర్వ : నర్వ సింగిల్ విండో కార్యాలయాన్ని గురువారం హాకా మేనిజింగ్ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. విండో అధ్యక్షుడు చక్క లింగారెడ్డితో సమావేశమై పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించి కార్యాలయానికి సంబంధించిన పలు విధి విధానాలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఎన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని ప్రశ్నించారు. రైతులకు సమయానికి డబ్బులు చెల్లిస్తున్నారా తదితర విషయాలపై ఆరా తీశారు. ఇందుకు విండో అధ్యక్షుడు సమాదానం ఇస్తూ.. ఇప్పటికీ దాదాపు 12 వేల క్వింటాళ్ల కందిని కొనుగోలు చేశామని, మండలంలో నర్వ, లంకాల, చిత్తనూర్, కల్వాలలో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. 2 వేల ఖాళీ గని బస్తాలు లెక్కలు సక్రమంగా లేకపోవడంతో కార్యాలయ నిర్వహణ విధులు సక్రమంగా లేకపోవడంతో ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంబడి డీసీవో అరుణ, మేనేజర్ గోవర్ధన్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

పాఠశాల యాజమాన్య కమిటీలకు శిక్షణ

నర్వ : స్థానిక ఎమ్మార్సీ భవనంలో గురువారం ఎంఈవో బాల్‌రాజ్ అధ్యక్షతన మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు సంబంధించిన పాఠశాల యాజమాన్య కమిటీలకు శిక్షణ ఇచ్చారు. ఆర్‌పీలుగా జీహెచ్‌ఎం విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయుడు వెంకటేష్‌లు యాజమాన్య కమిటీలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు పాఠశాల యాజమాన్య కమిటీల బాధ్యత, విధి విధానాలపై క్లుప్తంగా వివరించారు. కమిటీల ద్వారా పాఠశాలలో చేయాల్సిన పనులు, అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు.కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, యాజమాన్య కమిటీల సభ్యులు, సీఆర్‌పీలు రోజా, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికతో చదివితే విజయం తథ్యం



మాట్లాడుతున్న ఎస్‌ఓ జ్ఞానేశ్వరీ

మక్తల్, నమస్తే తెలంగాణ : 2018 మార్చ్‌లో జరిగె 10 వ తరగతి పరీక్షలకు విద్యార్థులు ప్రణాళికలతో చదివితే విజయం విద్యార్థుల చెంతే ఉంటుందని మాగనూర్ కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్‌వో జ్ఞానేశ్వరీ అన్నారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 10 వతరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివేందుకు సమయ పాలనను కేటాయించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులపట్ల, ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యా బోధనను కొనసాగిస్తున్నామన్నారు. పాఠశాలలో విద్యార్థులు తరగతి గదిలో చదివిన పాఠ్యాంశాలను రివిజన్ చేసేందుకు ప్రత్యేకంగా స్టడీ అవర్‌ను ఏర్పాటు చేసి సబ్జెక్ట్ వారిగా విద్యార్థులకు ఉన్న అపోహలను నివృతం చేస్తున్నట్లు వివరించారు. గత సంవత్సరాల మాదిరిగానే ఈ అకాడమిక్ ఇయర్‌లో 10 వతరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్ల అభివృద్ధికి కృషి



మట్టి రోడ్డును పరిశీలిస్తున్న జడ్పీటీసీ సూర్యప్రకాష్‌రెడ్డి

ఊట్కూర్ : జిల్లా పరిషత్ నిధులతో గ్రామాలకు రోడ్ల సౌకర్యాన్ని మెరుగుపరుస్తామని జడ్పీటీసీ సూర్యప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన తిప్రాస్‌పల్లి నుంచి బాపురం గ్రామానికి, ఊట్కూర్ నుండి లక్ష్మీపల్లి గ్రామానికి వెళ్లే రోడ్లను పంచాయతీరాజ్ ఏఈ జగత్‌చంద్రతో కలిసి పరిశీలించారు. ఆయా గ్రామాలకు వెళ్లే మట్టి రోడ్లు వర్షానికి గుంతలు పడి వాహనాల రాక పోకలకు ఇబ్బంది నెలకొందని అన్నారు.

గ్రామీణ రోడ్లను బాగుపరిచే క్రమంలో తన జడ్పీటీసీ కోటా నిధులచేత ఇరు గ్రామాల రోడ్లను మట్టితో మరమ్మత్తు చేయిస్తానని తెలిపారు. ఈసందర్భంగా రోడ్డు కొలతలు సేకరించారు.

భూ రికార్డుల ప్రక్షాళనతో సమస్యలు దూరం



మాట్లాడుతున్న ఎంఆర్ఐ సతీష్‌కుమార్‌రెడ్డి

ఊట్కూర్ : సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎంఆర్ఐ సతీష్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బిజ్వారం, ఎడవెల్లి గ్రామాల్లో చేపట్టిన రెండవ విడత గ్రామసభను ఉద్దేశించి అధికారులు మాట్లాడారు. గ్రామాల్లో ఎలాంటి అవకతవకలు లేకుండా సాదాబైనామా, భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. భూ ప్రక్షాళన ద్వారా రైతులకు పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వమే 1 బీ భూ రికార్డులను అందజేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో హాజరైన రైతులకు 1బీ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచులు శివలింగమ్మ, మల్లేష్, వీఆర్వోలు సుధాకర్‌రెడ్డి, సిద్ధప్ప, నాయకులు ఆంజనేయులుగౌడ్, గుడిసె రాజప్ప, సుధాకర్‌రెడ్డి, నారాయణ రెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

నర్వ : పశుపోషకులు, రైతులు తమతమ పశువులకు విధిగా గాలికుంటువ్యాధి టీకాలను వేయించాలని పశువైద్యాధికారి అశోక్ సూచించారు. గురువారం మండలంలోని కొత్తపల్లి, లక్కర్‌దొడ్డి గ్రామాల్లో పశువులకు నర్వ పశువైద్యశాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ప్రస్తుతం పశుపోషకులు విధిగా తమ తమ పశువులకు టీకాలు వేయించాలన్నారు. ఈ టీకాలు వేయించడంతో వాతావరణ పరిస్థితులు, ఇతరాత్ర కారణాలతో వచ్చే గాలికుంటు వాధులను నిర్మూలించుకోవచ్చని సూచించారు. విధిగా రైతులు తమ పశువులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలన్నారు.

మందకృష్ణను వెంటనే విడుదల చేయాలి

మక్తల్ టౌన్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని కోరుతూ మక్తల్ పట్టణంలో స్థానిక అంబేద్కర్ చౌక్‌లో కార్యకర్తలు నిరసన నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ కోరుతూ వెంటనే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలనే డిమాండ్‌తో ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న మందకృష్ణను అరెస్ట్ చేసి జైల్లో పెట్టారని, విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ నేతలు కోరారు. మండలంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో ర్యాలీలు, నిరసనలకు అనుమతి లేదని, వెంటనే విరమించుకోవాలని ఎస్సై వెంకటేశ్వర్లు సూచించారు. ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పట్టించుకోకపోవడంతో స్టేషన్‌కు తరలించి, విడుదల చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గుడిసె వెంకటయ్య, జిర్గల్ నగేశ్, కర్రెం అంజి, అర్జున్ రాజ్, నర్సింహా, వెంకటేశ్, భూమారెడ్డిలు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల స్వచ్ఛ భారత్

నెట్‌వర్క్: కొల్లాపూర్ మండలంలోని రామాపూర్ గ్రామంలో కొల్లాపూర్ ప్రభుత్వ పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ సేవా పథకం(ఎన్‌ఎస్‌ఎస్) శిబిరం రెండో రోజు గురువారం విద్యార్థులు స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ బాలరాజు ప్రారంభించారు. ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు గ్రామంలోని రోడ్లను ఊడ్చి పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో క్యాంప్ ఇన్‌చార్జి వెంకటేశం, అధ్యాపకులు దేవరాజు, పాఠశాల హెచ్‌ఎం శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం పోరాడాలి

నెట్‌వర్క్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం అన్ని వర్గాల ప్రజలు సంఘటితమై పోరాడి సాధించుకోవాలని టీమాస్ రాష్ట్ర నాయకుడు నంద్యాల నర్సింహ్మారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని కుడికిళ్ల గ్రామంలో గురువారం జరిగిన టీమాస్ కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో టీమాస్ జిల్లా నాయకుడు పర్వతాలు, మండల నాయకుడు ఈశ్వర్, నాయకులు అర్జునయ్య పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మక్తల్‌టౌన్ /ఊట్కూర్/ నర్వ : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈవో లక్ష్మీనారాయణ చేతుల మీదుగా స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం వద్ద గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ పండిట్, పీఈటీ పోస్టును అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయాలని కోరారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. గజ్వేల్‌లో ఈ నెల 7 న జరిగే ఆయుత ధర్మదీక్ష సభకు పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. 2018 కొత్త సంవత్సరం క్యాలెండర్లను పీఆర్‌టీయూ నాయకులు గురువారం వివిధ కార్యాలయాలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నర్వ ఎమ్మార్సీ కార్యాలయంలో గురువారం ఎంఈవో బాల్‌రాజ్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు వెంకటేష్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాసులు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో 2018 క్యాలెండర్‌ను ఆవిస్కరించారు. ఆయా కార్యక్రమాల్లో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, సభ్యులు కతలయ్య, రాములు, నాగరాజు, వెంకటస్వామి, సందీప్, నిజాముద్దీన్, రాంగోపాల్, నాగరాజు, సుజాతాబాయ్‌లు, పీఆర్‌టీయూ ఊట్కూర్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి నాయకులు గోపాల్‌గౌడ్, హిమాంషుకుమార్, హెచెఎం గోపాలకృష్ణ ,నర్వ మండల ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌గౌడ్, మండల అసోసియేట్ అధ్యక్షుడు సూధాకర్ రెడ్డి, కార్యదర్శి మల్లేష్, హెచ్‌ఎంలు ప్రసన్నకుమారి, సత్యనారాయణరెడ్డి, శివశంకర్, ఉస్మాన్, ప్రసన్న, వెంకటేష్, తిరుపతయ్య, ఉష,వెంకటేష్ పాల్గొన్నారు.



యూటీఎఫ్ క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న దృశ్యం



నర్వలో పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఆదుకోండి ప్లీజ్..

- తలసేమియా వ్యాధితో బాధపడుతున్న విద్యార్థిని
- ఖర్చు భరించలేకున్నాం- తల్లిదండ్రులు
- ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు
- చదువుల్లో ముందుంటుందన్న కేజీబీవీ ప్రిన్సిపాల్

నవాబ్‌పేట: ఆ అమ్మాయి...మట్టిలో మాణిక్యం. పాఠశాలలో చదువుల తల్లిగా పేరు తెచ్చుకుంది. కానీ తన ప్రతిభకు పేద రికం అడ్డుకాదని నిరూపించుకునే సమ యంలోనే పెద్ద అవరోధం అడ్డుతగి లింది. ఆ నిరుపేద బాలికను తలసేమియా అనే మాయ దారి జబ్బు ఆవరించింది. పేదరికం తన కుటుంబా నికే కానీ తన ప్రతిభకు కాదని నిరూపించుకుం టున్న సమయంలో ఇలాంటి జబ్బు రావడంతో తల్లిదండ్రులు తల్లడిల్లుతు న్నారు. ఇందుకు సంబంధించిన వివరాలలోకి వెళ్తే...మండల కేంద్రం లోని కేజీబీవీలో 7వ తరగతి చదువుతున్న వార్ల పావని అనే విద్యార్థినికి తలసేమియా వ్యాధి సోకింది. మండలంలోని తిమ్మయ్య పల్లి గ్రామానికి చెందిన చెన్నయ్య, రాముల మ్మల కూతురు నవాబ్ పేట కేజీబీవీలో చదువుతోంది. ఉన్నట్టుండి కొంత కాలం నుంచి పావని శరీర అవ యవాల్లో మార్పులు రావడం, తరచూ అస్వస్తతకు గురి కావడంతో పరీక్షలు చేయించగా తలసేమియా ఉన్నట్లు డాక్టర్లు నిర్ధారించారు. ప్రతి నెల అమ్మాయికి రక్త మార్పిడి చేయించాలని చెప్పారు. దీంతో విద్యార్థిని తల్లిదండ్రులకు గుండెలపై గుండు పడినంత పనైంది. దీంతో కొంత కాలం నుంచి అమ్మాయి తండ్రి చెన్నయ్య అప్పులు చేసి హైదరాబాద్‌కు వెళ్లి కూతు రుకు డయాలసిస్ చేయిస్తున్నాడు. ప్రతి నెలా ఖర్చుతో కూడుకొని ఉండటంతో చేసేది లేక తల్లిదండ్రులు ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. చదువులో బాగా రాణించే విద్యార్థిని ఆరోగ్యం రోజు రోజుకు విషమిస్తుండటంతో అటు తల్లిదండ్రులు, ఇటు ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాతలు ఆదుకోవాలని కోరుతున్నారు. మరిన్ని వివరాలకు 7989281362 నంబర్‌ను సంప్రదించా లని కోరారు.


పావని

దాతలు ఆదుకోవాలి

విద్యార్థిని పావని చదువులో చాలా ఫస్ట్. అన్ని సబ్జెక్టులలో బాగా చదువుతుంది. కానీ రెండు మూడు నెలల తలసేమియా నుంచి చాలా ఇబ్బందులు పడుతోంది. తల్లిదండ్రులు కూడా చాలా బీదవారు. ఎవ రైనా దాతలు ముందుకు వచ్చి ఆదుకుంటే బాగుంటుంది.



-రాజ్యలక్ష్మి, కేజీబీవీ ప్రిన్సిపాల్, నవాబ్‌పేట

ప్రిన్సిపాల్‌ను కలిసిన టీఆర్‌ఎస్ నాయకులు


ప్రిన్సిపాల్ సంపత్‌రావును కలిసిన నాయకులు

జడ్చర్ల,నమస్తేతెలంగాణ: మంత్రి లక్ష్మారెడ్డి వైద్య విద్యను అభ్య సించిన బళ్లారిలోని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ సంపత్‌రావును స్థానిక టీఆర్‌ఎస్ నాయకులు జడ్చర్లలో కలిశారు. ప్రిన్సిపాల్‌ను కలి సిన వారిలో డాక్టర్ నర్సింహారెడ్డి, తదితరులు ఉన్నారు.

ఆరెకటిక సంఘం కార్యవర్గం ఏర్పాటు

రాజాపూర్: మండల కేంద్రంలో కుచ్చరకల్ గ్రామానికి చెందిన ఆరెకటిక సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు కిషన్‌జీ తెలిపారు. కుచ్చరకల్ గ్రామ కమిటీ అధ్యక్షు డుగా రాంచందర్‌జీ, ప్రధాన కార్యదర్శిగా శ్రీను, కార్యదర్శులుగా జ్ఞానేశ్వర్, రవి, శ్రీశైలం, ప్రచార కార్యదర్శిగా చంద్రశేఖర్, కోశాధి కారిగా జైపాల్, మహిళ సభ్యులుగా యాదమ్మ తదితరులను ఎన్ను కున్నట్లు మండల గౌరవ అధ్యక్షుడు కృష్ణాజీ తెలిపారు. కార్యక్ర మంలో మండల నాయకులు మహేశ్వర్‌జీ, రాజు, నర్సింగ్‌రావు, యాదిలాల్, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ నాయకుడి మృతికి నివాళి

మిడ్జిల్: మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన బీఎస్పీ నాయకులు చంద్రశేఖర్ ఆకస్మికంగా మృతి చెందడం పట్ల గురు వారం మండల కేంద్రంలో ఘనంగా నివాళులు అర్పించారు. కల్వ కుర్తి–జడ్చర్ల ప్రధాన రహదారిపై చిత్రపటాన్ని ఉంచి మౌనం పాటించారు. కార్యక్రమంలో నాయకులు జంగయ్య, సాయిలు, జహంగీర్, బాలయ్య, వెంకట్, దేవరాజు, విజయ్‌కుమార్, సుకు మార్, వెంకటయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

నవాబ్‌పేట: మండలంలోని కూచూర్ గ్రామంలో గురువారం అయ్యప్పస్వామి విజయ్‌కుమార్ ఇంటి ఆవరణలో అయ్యప్ప పడి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వెంకటేష్ గురు స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అయ్యప్ప నామ స్మరణతో మారుమోగింది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు వెంకటేష్, జంగయ్య, మెండె లక్ష్మయ్య, రవికుమార్, అజయ్, నాయకులు పిట్టల రవి, హరలింగం, నర్సింహాగౌడ్, హన్మసానిపల్లి బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.


పడిపూజ నిర్వహిస్తున్న అయ్యప్ప భక్తులు

నేడు టీఆర్‌ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

మిడ్జిల్: మండల కేంద్రంలో శుక్రవారం టీఆర్‌ఎస్ మండల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షుడు గిరినాయక్, ఎంపీపీ దీప, జడ్పీటీసీ హైమావతి తెలి పారు. ఉదయం 10గంటలకు నిర్వహించే కార్యకర్తల సమావేశా నికి మంత్రి లక్ష్మారెడ్డి హాజరవుతారని గ్రామ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు మంత్రి లక్ష్మారెడ్డి రాక

జడ్చర్ల,నమస్తేతెలంగాణ: బాదేపల్లి పట్టణంలోని శివాజీ నగ ర్‌లో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని మంత్రి లక్ష్మారెడ్డి శుక్ర వారం ఉదయం ఆవిష్కరించనున్నారని టీఆర్‌ఎస్ మండల అధ్య క్షులు కోడ్గల్ యాదయ్య తెలిపారు. ఇందులో భాగంగానే పలు అభి వృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

ఇక్కడ ఫార్మసిస్టులే డాక్టర్లు..!

జడ్చర్ల నమస్తే తెలంగాణ: నియోజక వర్గంలో పోలే పల్లి సెజ్ ఉండటంతో జడ్చర్లలో ఈఎస్ఐ దవాఖాన నెలకొల్పారు. అక్కడ పని చేసే వారు పట్టణంలో సమీప గ్రామం లో నివాసం ఉంటారు. వారు అనా రోగ్యానికి గురైనప్పుడు జడ్చర్లలో ఉన్న ఈఎస్ఐ దవా ఖానకు వెళుతుంటారు. కానీ దవాఖానలో డాక్టర్లు అందుబాటులో లేక పోవడం వల్ల ఫార్మసిస్టులే మందులు ఇచ్చి పంపిస్తున్నారు. ఇక్కడ కేటాయించిన డాక్టర్లు మాత్రం విధుల్లో ఉండరు. దీనిపై వివరణ కోసం నమస్తే తెలంగాణ ప్రతినిధి మధ్యాహ్నం 12 గంటలకు వెళ్లినా ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. దీంతో డాక్టర్లపై రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పై అధి కారులు స్పందించి రోగుల ప్రాణాలతో చెలగాటమాడ కుండా సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవా లని కోరుతున్నారు.


ఖాళీగా దర్శనమిస్తున్న ఈఎస్ఐ డాక్టర్ కుర్చీ

కేజీబీవీలో విద్యార్థినులకు వైద్యపరీక్షలు

నవాబ్‌పేట: మండల కేంద్రంలోని కేజీబీవీ స్పోర్ట్స్ అకాడమీలో ప్రత్యేక శిక్షణ పొందుతున్న విద్యార్థినులకు సుశ్రుత ప్రజావైద్యశాల మహబూబ్‌నగర్ వారి ఆధ్వ ర్యంలో గురువారం ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిం చారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన శిబిరానికి జిల్లా క్రీడాభివృద్ధి అధికారి సత్యవాణి ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినులకు ఈ శిబిరం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

విద్యార్థినిలు ఆరోగ్య మెలకువలు పాటించాలని సూచించారు. అనంతరం ఆరోగ్య నియమాలపట్ల డాక్టర్ ప్రతిభ ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగానే 50మంది బాలికలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్‌వో సత్య వాణి, సుశ్రుత దవాఖాన ఎండీ డాక్టర్ ప్రతిభ, వైద్యులు మనోహర్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్య లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థినుల బరువును పరిశీలిస్తున్న దృశ్యం

ఆక్యూఫెషర్ వైద్య శిబిరం ప్రారంభం

జడ్చర్ల,నమస్తేతెలంగాణ: బాదేపల్లి పట్టణంలో గురువారం ఉదయం ఆక్యూఫెషర్ వైద్య శిబిరాన్ని టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు బాద్మీ శివకుమార్ ప్రారంభించారు. ఇందులో వివిధ రకాల రోగా లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, వైద్యులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు లింగంపల్లి విద్యార్థి


ఉపాధ్యాయులతో విద్యార్థి పవన్‌కళ్యాణ్

నవాబ్‌పేట: మండలంలోని లింగంపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి పవన్‌కళ్యాణ్ జాతీయ స్థాయి డాడ్జ్‌పో టీలకు ఎంపికైనట్లు పీఈటీ జగదీష్ తెలిపారు. ఈ నెల 7నుంచి 10వ తేదీ వరకు మహారాష్ట్రలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటాడని ఆయన వివరించారు. గత నెలలో సిద్దిపేటలో జరి గిన పోటీల్లో విద్యార్థి పవన్‌కళ్యాణ్ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ఆయన వివరించారు. ఎంపికైన విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

మరుగుదొడ్ల నిర్మాణ పనులు ప్రారంభం


పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ కృష్ణయ్య

నవాబ్‌పేట: మండలంలోని పుట్టోనిపల్లి తండా ప్రాథమిక పాఠ శాల ఆవరణలో మరుగుదొడ్ల నిర్మాణం పనులను సర్పంచ్ కొండ నోళ్ల కృష్ణయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ.2లక్షల 10వేల నిధు లతో మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలి పారు. తొందరలోనే పూర్తి చేసి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్ర మంలో హెచ్‌ఎం మల్లేష్, ఉపాధ్యాయుడు బాల్‌రాజ్, ఉపాధి అధి కారులు ప్రశాంత్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన

మక్తల్, నమస్తేతెలంగాణ: సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలను తగ్గించవచ్చని ఎస్సై రామకృష్ణ అన్నారు. గురువారం కృష్ణ మండల కేంద్రంలో ప్రజలకు, వ్యాపారస్తులకు సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ దొంగతనాలు కాకుండా కెమెరాలను ఏర్పాటు చేయాలని సర్పంచ్ అధ్యక్షతన ప్రజలకు అవగాహన కల్పించారు.

ప్రభుత్వం కందుల కొనుగోలుతో..
రైతులకు భరోసా



మార్కెట్‌లో కందుల తేమ శాతాన్ని పరిశీలిస్తున్న అధికారులు



కందులను తూకం వేస్తున్న దృశ్యం

- దేవరకద్రలో జోరుగా కందుల కొనుగోళ్లు
- రైతన్నకు తగ్గిన దూరభారం
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

దేవరకద్ర, నమస్తే తెలంగాణ: దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కంది కొనుగోలు కేంద్రంతో రైతులకు ప్రభుత్వం భరోసా కల్పించింది. గతంలో ఈ ప్రాంతంలోని రైతులంతా పండించిన కందులను విక్రయించేందుకు కర్ణాటక రాష్ట్రంలోని రాయిచూర్ మార్కెట్‌కు తీసుకెళ్లి విక్రయించేవారు. అదేవిధంగా అక్కడి వ్యాపారస్తుల చేతుల్లో దోపిడికి గురయ్యేవారు. ప్రభుత్వం హాకతో ఒప్పందం కుదుర్చుకుని ఇక్కడ పండించిన కందిని ఇదే ప్రాంతంలో విక్రయించే విధంగా ఆయా మార్కెట్ యార్డులలో రైతుల నుంచి కోనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటుంది. గత నెల 20న దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డులో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. గత 15 రోజుల్లోనే అధికారులు రైతుల నుంచి దాదాపు 8500 క్వింటాళ్ల కందులను కొనుగోలు చేశారు. రైతుల నుంచి ప్రభుత్వం క్వింటల్‌కు రూ.5450 చొప్పున కొనుగోలు చేస్తున్నారు. రైతులు తీసుకువచ్చిన కందులను తేమ శాతాన్ని బట్టి కొనుగోలు చేస్తున్నారు. రైతుల నుంచి ఆధార్‌కార్డుతో పాటు, పాస్ బుక్, బ్యాంక్ అకౌంట్ నంబర్‌ను తీసుకోని వారం రోజుల లోపల విక్రయించిన కందులకు డబ్బులను రైతుల అకౌంట్‌లో అధికారులు జమ చేస్తున్నారు. రైతుల నుంచి ఎటువంటి హమాలి ఖర్చులు తీసుకోకుండా నేరుగా కొనుగోలు చేస్తున్నారు. నియోజకవర్గంలోని దేవరకద్ర, భూత్పూర్, అడ్డాకుల, మూసాపేట, చిన్నచింతకుంట, కొత్తకోట, మదనాపూర్ మండలాల్లోని రైతులు దాదాపు 60 వేల ఎకరాల్లో కందులను సాగు చేసినట్లు వ్యవసాయధికారులు తెలుపుతున్నారు. అధికారులు రైతుల నుంచి ఎలాంటి ఛార్జీలు తీసుకోకపోవడంతో రైతులు సంతోషంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కోనుగోలు కేంద్రంలో కందులను విక్రయిస్తున్నారు.


దూరం తగ్గింది



గతంలో మార్కెట్‌లో కొనుగోలు లేకపోవడంతో రాయిచూర్‌లో విక్రయించేవారం. ప్రస్తుతం ప్రభుత్వం కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంతో దూరం తగ్గడంతో పాటు తూకంలో, ధరలో ఎలాంటి మోసం లేదు. కందుల కొనుగోలు ఏర్పాటు చేయ డం చాలా బాగుంది.

-వెంకటయ్య, రైతు

మద్దతు ధర బాగుంది



రైతులు పండించిన కందులను గతంలో తక్కువ ధరకు విక్రయించే వాళ్లం. ప్రస్తుతం ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.5450లకు కొనుగోలు చేస్తుండటంతో రైతులకు మంచి గిట్టుబాటు ధర లభిస్తుంది. అదేవిధంగా రైతుల నుంచి ఎలా ంటి అదనపు రుసుములు లేకపోవడంతో రైతులు నష్టపోయేందుకు వీలులేదు.

-కోట్ల వెంకట్‌రెడ్డి, రైతు

పారదర్శకంగా కొనుగోలు



ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రంలో రైతుల నుంచి పారదర్శకంగా కొనుగోలు చేస్తున్నాం. రైతుల నుంచి ఎలాంటి ఛార్జీలు తీసోవడంలేదు. 15 రోజులలోనే రైతుల నుంచి దాదాపు 8500 కింటాళ్ల కందులను కొనుగోలు చేశాం. మండలంలోని రైతులే కాక పక్క మండలం నుంచి కూడా రైతులు కందులను తీసుకోని ప్రతి రోజు వస్తున్నారు. తేమ శాతాన్ని పరీక్షించి కొనుగోలు చేయడం జరుగుతుంది.

-శ్రీనివాసులు, సీఈవో, దేవరకద్ర

చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం



రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం. రైతులు ఎలాంటి అపోహలకు గురికాకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి. రైతుల నుంచి కోనుగోలు చేసిన వారం రోజుల్లోనే వారి వ్యక్తిగత ఖాతాలో డబ్బులు జమా అవుతున్నాయి.

-జెట్టి నరసింహారెడ్డి,
మార్కెట్ కమిటీ చైర్మన్, దేవరకద్ర

దరఖాస్తు చేసుకోండి

మూసాపేట: ప్రభుత్వం అమలు చేస్తున్న యాంత్రికీకరణ పథకం కోసం రైతులు సమగ్ర వివరాలతో ఈ నెల 10వ తేది లోపు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రాజేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం యాంత్రికీకరణ పథకంలో సబ్సిడీ ద్వారా ట్రాక్టర్లను అందజేస్తున్నట్లు, అందుకు అర్హత ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని, సన్న, చిన్న కారు రైతులకు ప్రాధాన్యత ఉంటుందని ఆయన తెలిపారు. రైతులు భూమి పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ కాపీలతో పాటు రెండు ఫొటోలు కావాల్సి ఉంటుందని ఆయన చెప్పారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

చిన్నచింతకుంట: పీఆర్టీయూ, టీఎస్‌యూటీఎఫ్, టీపీయూఎస్ మండల శాఖల ఆధ్వర్యంలో గురువారం ఎమ్మార్సీ భవనంలో వేరువేరుగా మండల విధ్యాధికారి లక్ష్మన్‌సింగ్, జీహెచ్‌ఎంలు రామలింగం, ఆనంద్‌కుమార్‌ల చేతులమీదుగా నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ చిన్నచింతకుంట మండలంలోని విద్యార్థులను విద్యారంగంలో జిల్లాలోనే ప్రథమస్థానంలో నిలిపేందుకు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సురేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, భాస్కర్, స్వాతి, నాగరాజు, సురేందర్‌రెడ్డిలతో, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్వ్యూలు

అడ్డాకుల: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఎస్టీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు ముగిసినట్లు పంచాయతీ రాజ్ ఈవోఆర్డీ ప్రభాకర్ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న 82 మంది అభ్యర్థులకు 27మంది హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు.

ఎక్సైజ్ ఎస్‌ఐకు ప్రశంసా పత్రం



అకున్ సబర్వాల్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకుంటున్న ఎస్‌ఐ జనార్ధన్

మూసాపేట: ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం అమలు పరిచిన నాటు సారా తయారీ, విక్రయాల నిషేదంను అమలు చేసింది. అందుకు మూసాపేట ఎక్సైజ్ ఎస్‌ఐ జనార్ధన్ మండలంలోని గ్రామాల్లో నాటు సారా తయారీతో పాటు, విక్రయాలు చేస్తున్న వారిని పట్టుకుని కేసులు నమోదు చేశారు. వారికి అక్రమ వ్యాపారం వల్ల కలిగే నష్టాలు తెలియజెప్పు, జీవనోపాధి కోసం మంచి మార్గాలను సూచించి సన్మార్గంలో నడిచేందుకు దారి చూపించి ప్రతిభ కనబరిచనందుకుగాను ఉన్నతాధికారులు ఎక్సైజ్ ఎస్‌ఐ జనార్ధన్‌కు ఆ శాఖ తరపున ప్రశంస పత్రం అందించారు. ఆయనకు గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ అకున్ సబర్వాల్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

ఉద్యోగం పర్మనెంట్ చేయండి సార్

దేవరకద్ర, నమస్తే తెలంగాణ: మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో గత 20 ఏళ్ల నుంచి స్వీపర్ ఉద్యోగం చేస్తున్నాని ఉద్యోగం పర్మనెంట్ చేయాలని గురువారం జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలకు వచ్చిన సందర్భంగా స్వీపర్ గోవిందమ్మ కలెక్టర్‌ను కోరింది. ఇందుకు కలెక్టర్ స్పందిస్తూ ప్రస్తుతం పర్మనెంట్ చేసే అవకాశం లేదని సూచించారు.




కలెక్టర్‌తో మాట్లాడుతున్న గోవిందమ్మ

13న జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

దేవరకద్ర, నమస్తే తెలంగాణ: మండలంలోని గోపన్‌పల్లి గ్రామంలో స్వామి వివేకానంద 155వ జయంతిను పురస్కరించుకుని ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నాట్లు నిర్వాహకులు నిరంజన్‌రెడ్డి, బుచ్చన్నలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలో పాల్గొనేవారు 8వ తేది వరకు వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. 13న పోటీలు ప్రారంభమవుతాయన్నారు. మరింత సమాచారానికి 94400 72081, 9490143850 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

సామాజిక రుగ్మతలపై.. అవగాహన పెంచుకోవాలి

భూత్పూర్: సామాజిక రుగ్మతలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు మండలంలోని హస్నాపూర్ గ్రామంలో ర్యాలీ ద్వారా ప్రజలకు తెలియజేశారు. గురువారం ప్రోగ్రాం ఆఫీసర్ మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో 50మంది విద్యార్థులు ర్యాలీలో పాల్గొని సమాజంలోని అంటరానితం, బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, అసంపూర్ణ అక్షరాస్యత, ఆరోగ్యం అంశాలపై, స్వచ్ఛభారత్, మరుగుదొడ్ల నిర్మాణం వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండయ్య, గ్రామస్తులు ఆంజనేయరెడ్డి, నర్సింహారెడ్డి, ఓంకార్‌రెడ్డి, నర్సిరెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు నటరాజ్, మల్లికార్జున్, జగపతిబాబు, శివరామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



హస్నాపూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

విద్యార్థినులకు వైద్య పరీక్షలు

చిన్నచింతకుంట: కస్తూర్బ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు చాలా మంది తామర, జలుబుతో బాధపడుతున్నారని ప్రభుత్వ వైద్యాధికారి రవికుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బ పాఠశాలలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు చదువుతో పాటు వారి ఆరోగ్యంపై ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఎలాంటి లోపాలు కనపడిన తక్షణమే దవాఖానకు పంపించాలని అన్నారు. లేనిపక్షంలో ఒక ఫోన్ చేస్తే మేము ఇక్కడకు వచ్చి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. తామర అంటువ్యాధి అని దానిపై నిర్లక్ష్యం వద్దని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న మందులను పంపిణీ చేశారు. అనంతరం ఆరోగ్య పరిశుభ్రతపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుష్ఠు వ్యాధి నివారణ అధికారి హన్మంతురావు, సూపర్‌వైజర్లు సురేందర్‌గౌడ్, కృష్ణయ్య గౌడ్, వెంకటేశ్వరమ్మ, ఎఏన్‌ఎం పద్మ, 108 సిబ్బంది రాము, చంద్రయ్యలతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు, ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



చెక్కును అందజేస్తున్న సర్పంచ్ భాస్కర్‌గౌడ్

మూసాపేట: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ భాస్కర్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం మరుగుదొడ్లను నిర్మించుకున్న లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలంటే ప్రతి ఇంటికి తప్పని సరిగా మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని, మన ఇంటిని ఏవిధంగా ఉంచుతామో పరిసరాలను కూడా అదేవిధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పాండు రంగయ్య, ఉపసర్పంచ్ ఎండీ తాజోద్దీన్, శరత్‌చంద్రగౌడ్, శ్రీనివాసులు, కుమ్మరి గోవిందమ్మ, వన్నం అనుసూయ తదితరులు పాల్గొన్నారు.

ఎరుకలకు రెండు యూనిట్లు ఇవ్వండి

అడ్డాకుల: ఎస్టీ కార్పొరేషన్ ద్వార మంజూరు చేసిన సబ్సిడీ రుణాలలో ఎరుకలకు రెండు యూనిట్లను మంజూరు చేయాలని ఈవోఆర్‌డీ ప్రభాకర్‌ను మండల ఎరుకలి సంఘం నాయకులు గురువారం కోరారు. మండల కేంద్రంలోని ఎస్టీలకు వచ్చిన ఐదు యూనిట్‌లను కాటవరం, తండా, తిమ్మాయిపల్లి, తండాలకు కేటాయించటంతో లంబాడీలకు 3, ఎరుకలి వారికి 2యూనిట్లు మంజూరు చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎలుసరి బాల్‌రాజు, వెంకటేశ్, సాయి, శ్రీనివాసులు, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట

ntnews.com ntmbnr.com

నేడు మండల సర్వసభ్య సమావేశం

నారాయణపేట రూరల్ : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వ హిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటయ్య తెలిపారు. ఆయా గ్రామాల సర్పం చ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు.

ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

ధన్వాడ : మండలంలోని కొండాపూర్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న భాస్కర్‌రెడ్డి పదవీ విరమణ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. గురువారం పాఠ శాల ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి సేవలను కొనియాడారు. అనంతరం భాస్కర్‌రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మి, సర్పంచ్ శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ బీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశం

ధన్వాడ : మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులతో డీపీఓ వెంకటేశ్వర్లు సమీక్ష సమావేశం నిర్వహించారు. ధన్వాడ, నారాయణపేట, ఉట్కూర్, మండలాలకు చెందిన కార్యదర్శు లతో డీపీఓ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి గ్రామాల్లో జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణాలపై చర్చించారు. ఇంకుడు గుంతల నిర్మాణం, ఇంటి పన్నుల విషయమై చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శశి కళ, ఈవోపీఆర్డీ కాశప్పలు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌తో గ్రామస్తుల వాగ్వివాదం

ధన్వాడ : ధన్వాడ నుంచి కంసాన్‌పల్లి వరకు కొనసాగుతున్న బీటీ రోడ్డు పనులకు సంబంధించి కంసాన్‌పల్లి గ్రామస్తులు కాంట్రాక్టర్‌తో గురు వారం వాగ్వాదానికి దిగారు. రోడ్డుకు తక్కువ మోతదులో డంబర్ వేస్తు న్నావంటూ గ్రామస్తులు గొడవకు దిగారు. గ్రామానికి చెందిన పలువురు పనులు జరుగుతున్న ప్రదేశానికి వచ్చి పనులను పరిశీలించారు. పనులు ఇలా చేస్తే రోడ్డు పాడవుతుందని, లేక లేక మా గ్రామానికి బీటీ రోడ్డు మంజూరైందని, పనులు నాణ్యతతో చేయాలని కోరారు. పనులు మంచి గానే చేస్తామని కాంట్రాక్టర్ వారికి హామీ ఇచ్చారు. బీటీ రోడ్డు నిర్మాణా నికి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి రూ.కోటి 5 లక్షలు మంజూరు చేయించారని, పనులు నాణ్యతతో చేయాలని కోరారు.

దేవాలయ భూములు కాపాడండి

మద్దూర్ : మండలంలోని రెనివట్ల గ్రామంలో శ్రీకృష్ణదేవాలయంకు సంబంధించిన భూములను కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నా రని , అట్టి భూములను కాపాడాలని కోరుతూ గురువారం వీఆర్వోకు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. సర్వేనెంబర్ 171, 172, 202, 414, 415, 416లలో మొత్తం విస్తీర్ణం 0 -38 గుంటలు ఉందని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.

నేత్ర శిబిరానికి అనూహ్య స్పందన

కోస్గి : కోస్గి మండల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో గురువారం నిర్వహించిన ఉచిత నేత్ర శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 68 మంది ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించుకోగా వారిలో 18 మందికి కంటిచూపు పూర్తిగా మందగించిందని, శస్త్ర చికిత్సలు అవసరమని కంటి వైద్యుడు డాక్టర్ జీబీ గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని రాంరెడ్డి కంటి దవాఖానలో వీరికి ఉచిత శస్త్రచికిత్సలు, రవాణాఖర్చులు, ఉచిత ంగా మ ందులు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో లయ న్స్‌క్లబ్ అధ్యక్షుడు హరికుమార్, కార్యదర్శి గంటె ఓంప్రకాష్, సభ్యులు నరేష్, రాజేష్, ఆనంద్, శేఖర్, మల్లేషులు పాల్గొన్నారు.

రెండో విడత భూ రికార్డుల ప్రక్షాళన ప్రారంభం

కోస్గి : రెండో విడత భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రారం భించినట్లు ఆర్ఐ అశోక్ కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని పోలెపల్లిలో రెండో విడత భూ ప్రక్షాళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులు దగ్గర భూ సంబంధిత వివరాలను సేకరించారు. గ్రామానికి చెందిన రైతులు తమ భూమికి సంబంధించిన వివరాలను సరిచూసుకోవాలని కోరారు. కార్య క్రమంలో వీఆర్వో లింగప్ప, గ్రామస్తులు పాల్గొన్నారు.

రోగులకు పండ్ల పంపిణీ

నారాయణపేట టౌన్ : దివంగత మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ లలితా బాయి వర్ధంతి సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో గురువారం సర్కారు దవాఖానలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. అంతకు ముందుగా నాగు రావునామాజీ స్వగృహంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రఘురామయ్యగౌడ్, పోష విన్నోద్, నాయకులు మన్నెవెంకట్రాములు, ప్రభాకర్‌వర్ధన్, సిద్ధామప్ప, బోయ లక్ష్మణ్, డా.క్యాతన్‌రఘునాథ్, మిర్చి వెంకటయ్యలు పాల్గొన్నారు.

తెలంగాణలో అన్ని వర్గాల ..

అభివృద్ధికి చేయూత

- పేట ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి

కోయిల్‌కొండ : తెలంగాణలో అన్ని వర్గాల అభివృద్ధికి టీఆర్ఎస్ ప్రభుత్వం చేయూతను అందిస్తుం దని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం కోయిల్‌కొండ మండల కేంద్రంలో విశ్వకర్మ సంఘం నూతన స ంవ త్సర క్యాలెండర్ ఆవిష్కరణ లో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్ర భుత్వం విశ్వకర్మల అభివృద్ధికి రూ. 260 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ఎంబీసీ కార్పొరేషన్ ద్వారా మ రో వంద కోట్లు కేటాయించిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నా రు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోదీపూర్ రవి, నాయ కులు శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణయ్య, విశ్వ కర్మ సంఘం మండల అధ్యక్షుడు కృష్ణయ్యాచారి, తిరుపతయ్యాచారి, అంజనేయులుచారి పాల్గొన్నారు.

ఫీడర్ పనుల పరిశీలన

కోయిల్‌కొండ మండలంలోని రాళ్లపాడు ఫీడర్ పనులను పేట ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మిషన్ కాకతీయ ఈఈ మోహన్‌గౌడ్ గురు వారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వింజ మూర్ -రాళ్లపాడుకు సంబంధించిన ఫీడర్ పనుల సర్వేను నిర్వహించి ఉన్నతాధికారులకునివేదిస్తామన్నా రు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు కొండారెడ్డి, భీంరెడ్డి, శ్రీనుగౌడ్ పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి



సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

మరికల్ : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ధన్వాడ, మరికల్ మండలాల ఎంపీపీలు శశికళ, బుచ్చప్ప, మరికల్ సర్పంచ్ లక్ష్మీరా మస్వామిలు అన్నారు. గురువారం మరికల్ గ్రామపంచాయతీ పరిధి లోని ఇబ్రహీంపట్నం పరిధిలోని గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ.3 లక్షల సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గ్రామాల్లో ఎక్కువ జనాభా ఉన్న గ్రామాలను స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ఇబ్రాహీంపట్నం, పల్లెగడ్డ, వెంకటపూర్ గ్రామాలను పంచాయతీలుగా మార్చడం కోసం తీర్మానించినట్లు తెలిపారు. మరికల్ నుంచి ఇబ్రహీంపట్నం వరకు 4 కిలోమీటర్ల బీటీ రోడ్డుకు రూ. 1.25 లక్షలు కేటాయించినట్లు తెలి పారు. గ్రామీణ ప్రాంతాలను అభివృ ద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ కనబరు స్తున్నారన్నారు. అభివృద్ధికి మారుపే రుగా టీఆర్ఎస్ ప్రభుత్వం నిలు స్తుందన్నారు. రాబోవు రోజుల్లో అందరం కలిసి కట్టుగా టీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతుగా నిలువా లని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో ఎంపీటీసీ వీరన్న, ఉపస ర్పంచ్ రవికుమార్, టీఆర్ఎస్ ప ట్టణ అధ్యక్షుడు లంబాడి రాములు, జగదీశ్వర్, రామస్వామి, బుచ్చప్ప, గోపి, పాపిరెడ్డి, జనార్ధన్, శ్రీనివా సులు, శ్యాంసుందర్, నర్సింహులు, మల్లప్ప, రవిలు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



సదస్సులో మాట్లాడుతున్న న్యాయవాది

నారాయణపేట రూరల్ : చట్టా లపై అవగాహన పెంచుకోవాలని న్యాయవాదులు బాలప్ప, సోయల్, ఏజీపీ సతీష్‌కుమార్‌గౌడ్‌లు అ న్నారు. గురువారం మండలంలోని కొల్లంపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠ శాలలో సీనియర్ సివిల్ జడ్జి జయ లక్ష్మి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు విద్యార్థులకు చట్టా లపై అవగాహన కల్పించారు. విద్యా ర్థుల హక్కులు, సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, బాలికల అక్రమ రవాణా తదితర విషయాలపై వివరించారు. కార్యక్ర మంలో జీహెచ్ఎం చెన్నారెడ్డి, జేవీ వీపీఎస్ జిల్లా కన్వీనర్ హజమ్మ, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



దుప్పట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

దుప్పట్ల పంపిణీ

నారాయణపేట టౌన్ : నారాయణపేట లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ చేశారు. డీఎస్పీ శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ సురేష్, సీఐ ఎర్రంశెట్టి రామకృష్ణలు ముఖ్య అతిథులుగా హాజరై దుప్పట్లను అందజేశారు.లయన్స్ క్లబ్ స భ్యులు హరినారాయణ్‌భట్టడ్, సరాఫ్‌నాగరాజ్, డా.మల్లికార్జున్, ఎలేరి సత్యనారాయణ, సచిన్‌మంగ్లి, జయంత్‌రెడ్డి , ఎస్ఐ నాగ పురి మధుసూదన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కుర్మలమ్మ జాతరోత్సవాలు ప్రారంభం

నారాయణపేట రూరల్ : మండలంలోని బొమ్మన్‌పాడు గ్రా మంలో గురువారం కుర్మలమ్మ జాతర ఉత్సవాలు ప్రారంభమ య్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మేళతాళాలతో భజనలు చేస్తూ పుర వీధుల గుండా జల్లి బిందెతో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్ర మంలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శుక్ర వారం జరిగే బోనాల ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కోరారు. జాతరలో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకో కుండా ఎస్ఐ మధుసూదన్‌గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు చేపట్టారు.

మున్సిపల్ కార్మికుల ధర్నా

నారాయణపేట టౌన్ : వేతనాలు పెంచాలని మున్సిపల్ కార్మి కులు గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యా లయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ కార్మికులకు కనీసం వేతనం రూ.18వేలు అందించాలని, మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. కార్మికుల సమస్యల సాధనకై ఈ నెల 6,7వ తేదీల్లో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహి రంగసభ ఉంటుందని ఈ సభకు కార్మికులు అధిక సంఖ్యలో తర లిరావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బాల్‌రాం, రవి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

మాదసి కుర్వలకు ఎస్సీ సర్టిఫికేట్లు ఇవ్వాలి

మరికల్ : మాదసి కురుమలని ప్రభుత్వం వెంటనే మాదసికుర్వ ఎస్సీ సర్టిఫికేట్లను అందజేయాలని రాష్ట్ర కుర్వ సంఘం నాయ కులు కస్నె లక్ష్మయ్య డిమాండ్ చేశారు. గురువారం మరికల్, ధన్వాడ ఉమ్మడి మండలాల మాదసి కుర్వ సంఘం సమావేశాన్ని పాతకుర్వగేరి శివాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1967లో కుర్వలకు మాదసి కుర్వలుగా గుర్తించి ఎస్సీ సర్టిఫికేట్లు అందజేశారని ఈ సందర్భంగా గుర్తుచే శారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పెద్దమల్లయ్య, తిమ్మన్న, బాల్‌రాజ్, ఎంపీటీసీ మల్లయ్య, అశోక్‌కుమార్,గోపి, తిరుప తయ్య,నర్సింహులు, శ్రీనివాసులు, రా ములు, కృష్ణచైతన్య, భీంరాజ్, యాదయ్య, తీలేరు మల్లప్పలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కంది కొనుగోళ్లు

నారాయణపేట టౌన్ : పేట వ్యవసాయ మార్కెట్‌యార్డులో హాకా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంది కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు గిట్టుబాటు ధర రూ.5450తో రైతులు ధాన్యాన్ని విక్రయిస్తున్నారు. బుధవారం నాటికి హాకా సంస్థ ఆధ్వర్యంలో 2800 క్వింటాళ్ల కొనుగోళ్లు చేసినట్లు హాకా సంస్థ మేనేజర్ శ్రీని వాసమూర్తి తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలతో యార్డు లోని గోదాం నిండిపోయింది. దీంతో గురువారం ట్రక్కుల ద్వారా ధాన్యాన్ని లోడ్ చేయించి గోదాంను కొంతవరకు ఖాళీ చేయించి మధ్యాహ్నం నుంచి తిరిగి రైతుల నుంచి కంది కొనుగోళ్లను ప్రారం భించినట్లు ఆసంస్థమేనేజర్ తెలిపారు. గురువారం రాత్రి వరకు దాదాపు 500 క్వింటాళ్ల కంది కొనుగోలు చేసినట్లు చెప్పారు.



గన్ని బ్యాగుల కోసం బారులు తీరిన రైతులు



విద్యార్థిని ప్రశ్నిస్తున్న కలెక్టర్

బడిలో చేర్పించండి

కలెక్టర్ రొనాల్డ్‌రోస్

దేవరకద్ర, నమస్తే తెలంగాణ : బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అన్నారు. గురువారం కోయిల్‌కొండ మండలంలో పామపూరం గ్రామంలో భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని వస్తుండగా మహబుబ్‌నగర్ అర్బన్ మండలంలోని పోతన్‌పల్లి గ్రామ సమీపంలో బడిఈడు పిల్లలు గోర్ల దగ్గర ఉండటం గమనించి అక్కడున్న చిన్నారులను బడికి వెళ్తున్నారా.. లేదా అని అడుగగా చిన్నరులు పొంతన లేని సమాదానాలు చెప్పారు. ఓ బాలుడు ఎండీ ఖాజా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నట్లు తెలుపడంతో కలెక్టర్ గ్రామానికి తిరిగి వెళ్లి ఆ విద్యార్థిని బడికి పంపించారు. మరో విద్యార్థి ఎండీ మౌలలీ ఒక సారి బైక్ మెకనిక్ చేస్తున్నాని, మరోసారి దేవరకద్రలో ఉర్దు మిడియం పాఠశాలల్లో 9వ తరగతి చదువుతున్నని తెలపడంతో అక్కడి నుంచి విద్యార్థిని దేవరకద్రలోని ప్రభుత్వ ఉర్దు మిడియం పాఠశాలకు తీసుకువచ్చారు. అక్కడున్న ఉపాధ్యాయులతో కలెక్టర్ విద్యార్థి వివారలు అడుగగా మౌలాలీ ఈ ఏడాది ప్రారంభం నుంచి బడికి రావడం లేదని సూచిండంతో బడికి రాని విద్యార్థులను విద్యా పక్షవారోత్సవాల్లో పాఠశాల ఉపాధ్యాయులు, మండల విద్యాధికారులు ఎంచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో చదువుకోవాలని కలెక్టర్ సూచిస్తే నేను చదువను అని చెప్పడంతో కలెక్టర్ పాఠశాల ఉపాధ్యాయులు, పోలీసులు విద్యార్థి తల్లి దండ్రులను పిల్లిపించి కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. అయిన విద్యార్థి మొండికేస్తే నేరుగా హైదరాబాద్‌లో ఉన్న స్టేట్ హోంకు తరలించాలని పోలీసులకు సూచించారు. తహసీల్దార్ చెన్నకిష్టన్న ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- పరిమితికి మించి ఆటోలలో తరలించొద్దు
- ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ
- డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్లు వాహనాలు నడిపితే జైలుకే
- ట్రాఫిక్‌ను తనిఖీ చేసిన ఎస్పీ డాక్టర్ బి.అనురాధ



ఆటో డ్రైవర్‌కు జరిమానా విధిస్తున్న ఎస్పీ



ట్రాఫిక్‌ను తనిఖీ చేస్తున్న ఎస్పీ

మహబూబ్‌నగర్ క్రైం : జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారుల్లో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ డాక్టర్ బి.అనురాధ హెచ్చరించారు. గురువారం జిల్లా కేంద్రంలోని బస్టాండు కూడలిలో ఎస్పీ ఆకస్మికంగా ట్రాఫిక్‌ను తనిఖీ చేశారు. కలెక్టర్ బంగ్లా ముందు నుంచి వెళ్తున్న పలు ఆటోలను తనిఖీ చేసి ఓ ఆటోలో పరిమితికి మించి, ఆటో డ్రైవర్ ముందు సీట్లో ఇద్దరు వ్యక్తులు కూర్చొని ప్రయాణిస్తుండగా ఆటోను అదుపులోకి తీసుకొని ట్రాఫిక్ నిబంధనల ప్రకారం విరుద్ధంగా నడుపుతున్నావని ఆటో డ్రైవర్‌ను ఎస్పీ మందలించింది. లైసెన్సు ఆర్‌సి ఉన్నాయా? లేవా? తనిఖీ చేశారు. ఆఆటో డ్రైవర్‌కు రూ.2500 జరిమానా, ఛార్జిషీట్ వేశారు. అక్కడే బస్టాండు కూడలిలో పండ్ల బండ్లు, టెంకాయ వ్యాపారం చేసుకునే వారు రోడ్డుపైకి పెట్టుకుంటే ఎలా అని వెంటనే తీసివేయాలని హెచ్చరించారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ బస్టాండు నుంచి అంబేద్కర్ చౌరస్తా, ప్రధాన రహదారుల్లో సాయంత్రం వేళ నిత్యం ట్రాఫిక్ అంతరాయం, ట్రాఫిక్‌జామ్‌లు, సాయంత్రం 4.30 నుంచి 5.00 గంటల మ ధ్యంలో ట్రాఫిక్ ఎలా ఉంటుందని పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు. అ ం దులో భాగంగా నేరుగా ట్రాఫిక్‌ను పరిశీలించేందుకు వచ్చామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ పోలీసులు బాగానే పని చేస్తున్నారన్నారు. ఆటో డ్రైవర్లు, ఇతర వాహనాలు పరిమితికి మించి వాహనాలు నడుపుతున్నారని, ఆటోల్లో ముగ్గురు లేదా నలుగురి ప్రయాణికులనే తరలించాలని అన్నారు. నిరంతరం వాహన తనిఖీలు కూడా చేస్తామన్నారు. ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వాహనదారులు ట్రాఫిక్ సిగ్నల్స్, నిబంధనలు పాటించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే జరిమానాలు వేయడమే కాకుండా జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. లైసెన్సు లేకుండా రోడ్డుపైకి వాహనాలు తీసుకొస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎస్పీ వెంబడి డీఎస్పీ భాస్కర్, ట్రాఫిక్ సీఐ అమర్‌నాథ్‌రెడ్డి, ఎస్సై రాంబాబు, పీఆర్‌ఓ రంగినేని, పోలీసు సిబ్బంది ఉన్నారు.

అమ్మాయిలకు అండగా షీటీం

బస్టాండు సమీపంలో ట్రాఫిక్‌ను పరిశీలిస్తుండగా ఇద్దరు విద్యార్థినిలు కళాశాల నుంచి ఇంటికి వెళ్తుండగా వారిని ఎస్పీ పలకరించారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులతో ఎస్పీ మాట్లాడుతూ మీ కళాశాల వద్ద, రోడ్లపై వెళ్తున్నప్పుడు ఎవరైనా వేధిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. వేధించినట్లయితే అధైర్యపడకుండా షీటీం పోలీసులకు గాని, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని అన్నారు. షీటీం పనితనంపైవారికి అవగాహన కల్పించారు.



సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

గ్రామ స్వరాజ్యమే ధ్యేయం

- తిప్రాస్‌పల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

ఊట్కూర్ : గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ నాయకత్వంలో టీఆర్ఎస్ సర్కార్ పనిచేస్తోందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని తిప్రాస్‌పల్లి గ్రామంలో ఎమ్మెల్యే సీడీఎఫ్ నిధులు రూ. 5 లక్షలతో చేపట్టిన సిమెంటు రోడ్డు నిర్మాణం పనులను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే చిట్టెం పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సదినియోగం చేసుకుని ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా పేట- మక్తల్ ప్రధాన రహదారి నుంచి గ్రామ పంచాయతీ భవనం వరకు నిర్మించే సీసీ రోడ్డు పనులను నాణ్యతగా చేపట్టాలని ఏఈ జగత్‌చంద్రను ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సూర్యప్రకాష్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ అరవింద్‌కుమార్, మాజీ ఎంపీపీ వెంకట్రామారెడ్డి, సర్పంచ్ కిష్టమ్మ, నిడుగుర్తి సర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులుకృష్ణార్జున్‌రెడ్డి, గోవిందప్ప, సోనియావిద్యాసాగర్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

15లోపు రేషన్ సరుకులు తీసుకోవాలి

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : రేషన్ షాపుల ద్వారా అందజేస్తున్న బియ్యాన్ని ప్రతి నెల 15వ తేదీలోపు లబ్ధిదారులు తమకు కేటాయించిన రేషన్ షాపుల్లో లబ్ధిదారులు తీసుకోవాలని డీఎస్‌వో శారద ప్రియదర్శిని చెప్పారు. ఈ మేరకు ఆమె బుధవారం నమస్తే తెలంగాణతో మాట్లాడారు. ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారంలో గతంలో 20వ తేదీ వరకు లబ్ధిదారులు రేషన్ షాపుల ద్వారా బియ్యం తీసుకునే వీలు ఉండేదని, ప్రస్తుతం ఆ నిబంధనలను తొలగించడం జరిగిందన్నారు. లబ్ధిదారులు పూర్తిస్థాయిలో మారిన విధానాలను దృష్టిలో ఉంచుకొని తమతమ రేషన్ షాపుల్లో ఇకపై 15వ తేదీలోపు సరుకులు తీసుకోవాలని డీఎస్‌వో కోరారు. రేషన్ డీలర్లు సైతం లబ్ధిదారులకు అందుబాటులో ఉండడంతోపాటు తమ పరిధిలోని కార్డు దారులందరికీ పూర్తిస్థాయిలో ప్రచారం కల్పించాలన్నారు. గ్రామల్లో ఈ విషయం అందరికీ తెలిసేందుకుగాను టాంటాం చేయాలని, ప్రజలందరికీ తెలిసేంత వరకు ఈ ప్రచారం మరింత ఉధృతంగా చేయాలని స్పష్టంచేశారు. ప్రతి లబ్ధిదారుడికి రేషన్ సరుకులు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నెల 15వ తేదీలోపు బియ్యం సరుకులు పంపిణీ పూర్తి చేసి..16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రేషన్ డీలర్లు డీడీలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. 21వ తేదీ నుంచి నెల చివరి వరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న 804 రేషన్‌షాపులకు బియ్యం సరఫరా చేయడం జరుగుతుందని.. తిరిగి మరుసటి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు బియ్యం అందించే ప్రక్రియ ప్రతి నెల పక్కాగా జరిగాలని చెప్పారు. ఈ విధానాలను తూచ తప్పకుండ డీలర్లు పాటిస్తు మారిన విధానాలను అమలు చేయాలన్నారు.

టీబీ కేసుల వివరాలు తెలియజేయండి

మహబూబ్‌నగర్ వైద్య విభాగం : ఉమ్మడి జిల్లాలో నమోదవుతున్న టీబీ బాధితుల వివరాల నివేదికను జిల్లా క్షయ నియంత్రణకు తెలపాలని జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం టీబీ అనుమానిత కేసుల వివరాల సేకరణపై సమావేశం నిర్వహించారు. ఎస్‌వీఎస్ దవాఖానలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ టీబీ నియంత్రణ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రైవేటు డాక్టర్స్, ల్యాబ్ టెక్నిషియన్లు, డయోగ్నోస్టిక్ సెంటర్ నిర్వాహకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రైవేటు దవాఖానలలో, రక్త పరీక్ష కేంద్రాలలో, డయోగ్నోస్టిక్ సెంటర్లలో ఏవైనా టీబీ కేసులు, అనుమానిత టీబీ కేసుల బాధితుల వివరాలను జిల్లా క్షయ నియంత్రణ కార్యాలయం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. టీబీ కేసుల వివరాలు, శిక్షణను రాష్ట్ర టీబీ అధికారి డాక్టర్ సుమలత తెలిపారు. ఎస్‌వీఎస్ కళాశాల హెచ్‌వోడీ గంధయ్య, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

రైలు కింద పడి పంచాయతీ సెక్రటరీ ఆత్మహత్య


మహబూబ్‌నగర్ క్రైం : జిల్లాకేంద్రంలో రైలు కింద పడి నవాబ్‌పేట మండల పంచాయతీ సెక్రటరీ ఆత్మహత్య చేసుకున్న సంఘటన గరువారం రాత్రి చోటు చేసుకుంది. రైల్వే ఎస్సై రాఘవేందర్‌గౌడ్ వివరాల ప్రకారం జిల్లాకేంద్రంలోని వీరన్నపేటలో నివాసం ఉంటున్న సిద్ధ ప్రవీణ్‌కుమార్ (26) నవాబ్‌పేట మండలం యన్మన్‌గండ్ల పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తున్నారు. గురువారం రాత్రి ఇంటి నుంచి బయలుదేరి పట్టణంలోని పాత తోట రైల్వే పట్టాల వద్ద వస్తున్న రైలు కింద పడి ఆత్మ హత్య చేసుకున్నాడు. రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం జనరల్ దవాఖానాకు తరలించారు.

NEET MODEL PAPER

For Feedback... vijetha.nt@gmail.com



విజేత



Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad

Continue From Dec 30th (2017)

24) (A): Chloroplast, mitochondria and peroxisomes are not considered as a part of the endomembrane system
(R): Function of chloroplast , mitochondria and peroxisomes are not coordinated with ER, golgi complex , lysosomes and vacuoles
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true , but R is false
4) If both A & R are false

25) Read the following statements and find out the incorrect statement
1) Palmitic acid is saturated while arachidonic acid is unsaturated fatty acid
2) Monoglycerides, diglycerides and triglycerides are lipids having both glycerol and fatty acids
3) Saturated fatty acids have one or more C=C double bonds while unsaturated fatty acids are with-out double bonds
4) Fat and oils are differentiated on the basis of melting point

26) Find the incorrect matching
1) Essential oils- Lemon grass oil
2) Terpenoids-Monoterpenes , diterpenes
3) Polymeric substances- Rubber, gums, nucleotides
4) Pigments- Carotenoids, anthocyanins

27) Glycosidic bond is formed between
1) Carbon and oxygen atoms of two adjacent monosaccharides
2) Carbon and hydrogen atoms of two adjacent monosaccharides
3) Hydrogen and oxygen atoms of two adjacent monosaccharides
4) Two carbon atoms of two adjacent monosaccharides

28) The key features of metaphase are
1) Spindle fibers attach to kinetochores of chromosomes
2) Chromosomes are moved to spindle equator and get aligned along metaphase plate
3) Splitting of centromere
4) Both 1 &2

29) Select the correct option

II a) Synapsis	1) Anaphase-II
b) Synthesis of RNA and protein	2) Zygotene
c) Action of enzyme recombinase	3) G2 – phase
d) Centromeres do not separate but chromatids move towards opposite poles	4) Anaphase -I
	5) Pachyte

1) a-1,b-2,c-5,d-4
2) a-2,b-3,c-4,d-5
3) a-2,b-1,c-3,d-4
4) a-2,b-3,c-5,d-4

30) Meiosis is evolutionary significant because it result in
1) Genetically similar daughters
2) Four daughter cells
3) Eggs and sperms 4) Recombinations

31) Once water is absorbed by the root hairs, it can move deeper into root layers by two distinct pathways
1) One is xylem & second in phloem
2) One is active & second is passive
3) One is apoplast & second is symplast
4) One is tracheid & second is vessel

32) Nitrification is done in two steps. In first step NH3 is converted into nitrite and in second step nitrite is converted into nitrate by
1) Nitrosomonas & Nitrococcus respectively
2) Nitrosomonas & Nitrobacter respectively
3) Nitrococcus & Nitrobacter respectively
4) Both 2 & 3

33) The evidence that during photosynthesis oxygen comes from water
1) Photosynthetic bacteria employ H2S & CO2 to form carbohydrates , water and sulphur
2) Isolated illuminated chloroplasts release oxygen if provided with potassium ferrocyanide
3) Isotopic 180 provided as H2 180 appears as 1802 liberated in photosynthesis
4) All the above

34) CAM plants do not show photorespiration due to
1) Keeping stomata closed during day time
2) Using PEP carboxylase
3) Fixing CO2 into organic acid in night and releasing Co2 during day
4) Performing Calvin cycle at night

35) How many molecules of NADH are produced when four molecules of phosphoglyceraldehyde are converted into four molecules of pyruvate ?
1) 2 2) 6 3) 8 4) 4

36) Interfascicular cambium and cork cambium are able to divide and produce cells that once again lose the capacity to divide but mature to perform specific function. This phenomenon is called
1) Differentiation
2) Dedifferentiation
3) Redifferentiation
4) Heterophylly

37) Vermiform appendix is part of
1) Reproductive system
2) Alimentary canal
3) Vascular system
4) Nervous system

38) Which group of three of following statements (1-5) contains all the three statements regarding beriberi ?
1) A crippling disease prevalent among the native population of Africa
2) A deficiency disease caused by lack of thiamine
3) A nutritional disorder in infants and young children
4) Occurs in those countries where the staple diet is polished rice
5) The symptoms are pain from neuritis, paralysis muscle wasting, progressive oedema, mental deterioration and finally heart failure

A) 2,4,5 B) 1,2,4 c) 1,3,5 D) 2,3,5

39) Gaseous (O2 & CO2) exchange between alveoli and blood, and blood and tissues takes place by
A) Simple diffusion
B) Facilitated diffusion
C) active transport
D) All of the above

40) Match the columns I & II and choose the correct combination from the options given

Column I	Column II
a) Eosinophils	1) Involved ininflamma tory reaction
b) Basophils	2) Allergic reactions
c) Neutrophils	3) Responsible for immune response
d) Lymphocytes	4) Phagocytic cells
e) Monocytes	5) Gas transport

A) a-4,b-5,c-1,d-2,e-3
B)a-2,b-1,c-4,d-3,e-5
C) a-1,b-2,c-3,d-4,e-3
D) a-2,b-1,c-4,d-3,e-4

41) Match the columns I & II , and choose the correct combination from the options given

Column I	Column II
a) Superior Vena Cava	p) Carries deoxygenated blood to lungs
	q) Carries oxygenated blood from lungs
b) Inferior Vena Cava	r) Brings deoxygenated blood from lower parts of body to right atrium
c) Pulmonary Artery	
d) Pulmonary Vein	t) Brings deoxygenated blood from upper parts of body into right atrium

1) a-q,b-t,c-r,d-p 2) a-t,b-p,c-q,d-r
3) a-t,b-r,c-p,d-q 4) a-t,b-p,c-r,d-q

42) Match the columns

Column I	Column II
a) Uremia	1) Excess of protein level in urine
b) Haematuria	2) Presence of high ketone bodies in urine
c) Ketonuria	3) Presence of blood cells of urine
d) Glycosurria	4) Presence of glucose in urine
e) Proteinuria	5) Presence of excess urea in blood

A) a-2, b-1,c-3, d-4, e-5
B) a-3, b-5, c-2, d-1, e-4
c) a-5, b-3, c-4, d-2, e-1
D) a-5, b-3, c-2, d-4, e-1

43) The entire process of response to peripheral nervous stimulation , that occurs involuntarily, i.e without conscious effort or thought and requires the involvement of a part of CNS is called a
1) Limbic system
2) Sensory reception
3) Reflex arc 4) Reflex action

44) During transmission of nerve impulse through a nerve fiber , the potential on the inner side of plasma membrane would change
1) First negative , then positive & continue to be positive
2) First positive, then negative & continue to be negative
3) First positive, then negative & again back to positive
4) First negative , then positive & again back to negative

45) A pregnant female delivers a baby who suffer from stunted growth, mental retardation low intelligence quotient & abnormal skin. This is the result of
1) Cancer of the thyroid gland
2) Over secretion of pars distalis
3) Deficiency of iodine in diet
4) Low secretion of growth hormone

46) The two cells at which pollen grains are discharged are
1) Larger generative cell & smaller vegetative cell
2) Larger vegetative cell & smaller body cell
3) Smaller vegetative cell & larger body cell
4) Smaller generative cell & larger vegetative cell

47) Minerals required for the germination of pollen grains on stigma are
1) Ca, B 2) Mn, Ca
3) N, S 4) Fe, Ca

48) The chemical complex which controls the chemotropic movement of Pollen tube in style is
1) K+, salts, amino acids
2) Organic acids , K+
3) Ca,B inositol sugar complex
4) Phenols & lignins

49) When pollen grains of a flower fall on the stigma of another flower of the same plant, this condition is called
1) Genetically self-pollination
2) Genetically self-pollination & ecologically cross pollination
3) Ecologically cross-pollination
4) Genetically cross-pollination and ecologically self-pollination

50) When the body of he ovule , the embryo sac, and the micropyle lie at right angles to the funiculus , the ovule is called
1) Amphitropous 2) Anatropous
3) Campylotropous 4) Hemianatropous

51) Umbilical cord suspends embryo in amniotic cavity and is attached to the midgut region of the embryo. In eutherians, this umbilical cord is formed of the stalk of
1) Yolk sac & amnion
2) Allantois & chorion
3) Yolk sac & chorion
4) Allantois & Yolk sac

52) Find the incorrect match with respect to increase in the levels of following hormones :
1) Oxytocin- Uterine contraction during labor
2) Prolactin- Lactation after child birth
3) Progesterone- Uterine contraction
4) Luteinizing hormone- Stimulates ovulation

Key

24) 1 25) 3 26) 3 27) 4 28) 4 29) 4 30) 4 31) 3 32) 4 33) 4 34) 3 35) 4 36) 3 37) 2 38) 1 39) 1 40) 4 41) 3 42) 4 43) 4 44) 4 45) 3 46) 4 47) 1 48) 3 49) 2 50) 4 51) 2 52) 3

మద్యం దుకాణాల్లో.. చిల్లర దోపిడీ

- కొనుగోలుదారుల జేబులకు చిల్లు..
- అధికారుల కళ్ల ముందే అమ్మకాలు
- చూస్తూ... సహకరిస్తున్న ఆబ్కారీ అధికారులు
- రూ. 1 ప్యాకెటు 8 రూపాయలు
- అమ్మకందారులను చిల్లర అడగొద్దు..
- చిల్లర అడిగితే కొనుగోలుదారులపై దాడులు..
- దుకాణాల ముందు రోజూ చిల్లర గొడవలే..
- నిబంధనలకు విరుద్ధంగా చిల్లర దందా..
- 'మామూళ్ల' కోసం చిల్లర దోపిడీ తప్పదంటున్న యజమానులు



మద్యం దుకాణం వద్ద గుమికూడిన కొనుగోలు దారులు

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ ప్రతినిధి : 'అవును... ఒక్క సీసా తీసుకుంటే ఆరేడు రూపాయలు చిల్లర ఇవ్వాలి. కానీ మేం కచ్చితంగా రూపాయిదో, రెండు రూపాయలదో శనగ ప్యాకెట్టో, బుడ్డల ప్యాకెట్లో చేతులు పెట్టి పంపిస్తాం... ఆ చిల్లరే లేకుంటే మేం కొంతమందికి ఇచ్చే మామూళ్లు ఎక్కడ నుంచి వస్తాయి' ఇది స్వయంగా ఓ మద్యం దుకాణ యజమాని బహిరంగంగా చెబుతున్న మాటలు. మద్యం దుకాణాల్లో చిల్లర దోపిడీ పెరిగింది. ఇదే అంశంలో రోజుకో చోట దుకాణాల ముందు గొడవ జరుగుతూనే ఉంది. తాజాగా న్యూ టౌన్ సమీపంలోని ఓ మద్యం దుకాణంలో ఇటీవల ఇదే విషయంలో గొడవ జరిగింది. ఓ క్వార్టర్ బాటిల్ తీసుకున్న మద్యం ప్రియుడు.. రూ.8 చిల్లర డబ్బులు ఇవ్వాల్సి ఉండగా... రూపాయి విలువ చేసే చిన్న శనగల ప్యాకెట్టు చేతిలో పెట్టి పో.. పో.. అంటూ వెళ్లగొట్టే ప్రయత్నం చేశారు. కానీ.. మద్యం కొనుగోలు చేసిన సదరు వ్యక్తి మాత్రం తనకు కచ్చితంగా చిల్లర ఇవ్వాల్సిందే అంటూ నిలదీశాడు. చాలా సేపు తర్వాత రూ.5 చేతిలో పెట్టి చిల్లర లేవంటూ వెళ్లగొట్టారు. ఇదీ తాజాగా జరిగిన సంఘటన. ఇలా ప్రతి రోజూ మద్యం దుకాణాల ముందు గొడవలు సాగుతున్నాయి. కానీ.. మద్యం యజమానులు మాత్రం చిల్లర దోపిడీ చేస్తూనే ఉన్నారు.

నిబంధనలిలా..!

ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీ ప్రకారం దుకాణాల్లో సీసీ కెమెరాల నిఘా నీడన మద్యం విక్రయాలు జరుపాల్సి ఉంది. కానీ.. ఎక్కడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం లేదు. ఇక కొనుగోలు చేసిన ప్రతి మద్యం సీసాకు ఆన్‌లైన్ రశీదు ఇవ్వాలి. కానీ చిన్న బిల్లు కూడా కౌంటర్ దాటడం లేదు. ఇక మద్యం దుకాణంలో తినుబండారాలు, గ్లాసులు వంటి వాటిని విక్రయించేందుకు ఎలాంటి అనుమతి లేదు. దుకాణాల్లో వాటిని విక్రయిస్తే చర్యలు తీసుకునే వెసలుబాటు ఉంది.

కానీ.. జిల్లాలోని మద్యం దుకాణాల్లో అధికారులు, మద్యం ప్రియులు ఎదురుగానే బహిరంగంగా తినుబండారాలు విక్రయిస్తున్నారు. అంతేకాకుండా అతి తక్కువకు వచ్చే వాటిని చిల్లర పేరిట ఎక్కువ ధరకు అంటగడుతున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే... మద్యం దుకాణాల నిర్వాహకులు, సహాయకులు ఎదురుతిరుగుతున్నారు. ప్రతీ వైన్‌షాపులో కౌంటర్లపై కుప్పలు కుప్పలుగా బుడ్డలు, శనగ ప్యాకెట్లు దర్శనమిస్తున్నాయి.

చిల్లర అసలే ఇవ్వరు

మద్యం దుకాణాల్లో చిల్లర దోపిడీ యథేచ్ఛగా సాగుతున్నది. రూ.10 లోపు చిల్లర రావాల్సి ఉంటే.. రూపాయి శనగ ప్యాకెటు ఇచ్చి పంపుతున్నారు. గ్లాసుల వ్యాపారం కూడా మద్యం దుకాణాల్లో జోరుగా నడుస్తోంది. ఉదాహరణకు ఓ క్వార్టర్ మద్యం, ఓ గ్లాసు తీసుకుంటే ఆయా రకం మద్యాన్ని బట్టీ దాదాపు రూ.8 నుంచి రూ.10 వరకు చిల్లర కొనుగోలుదారునికి ఇవ్వాల్సి ఉంటుంది. కానీ.. అక్కడ పని చేస్తున్న వారు మాత్రం రూపాయి కూడా ఇవ్వడం లేదు. చిల్లర లేదంటూ రూపాయి విలువ చేసే శనగ ప్యాకెట్టును చేతిలో పెడుతున్నారు. కచ్చితంగా చిల్లర ఇవ్వమంటే మీరే తెచ్చి తీసుకుపోండి అంటూ కసురుకుంటున్నారు.

దీనికోసం దుకాణాల యజమానులు కొత్త ప్లాన్ వేశారు. తమ మద్యం దుకాణాల్లో పని చేసే సిబ్బందితో చిన్న చిన్న ప్యాకెట్లను తయారు చేయించి రూ.8 నుంచి రూ.10 చిల్లరకు బదులుగా ప్యాకెట్లను చేతుల్లో పెడుతున్నారు. దీంతో మద్యం ప్రియులకు జేబులకు తూట్లు పెడుతున్నారు.

వేలాది రూపాయల చిల్లర

మద్యం దుకాణాల్లో వేలాది రూపాయల చిల్లర దోపిడీ జరుగుతోంది. జిల్లా కేంద్రంలో ఒక్క రోజు దాదాపు రూ.8లక్షల నుంచి రూ.10 లక్షల మేరకు మద్యం విక్రయాలు జరిగితే... వాటిలో దాదాపు చిల్లర పేరిట రూ.50 వేల నుంచి రూ. 80వేల వరకు దోపిడీ చేస్తున్నారు. ఒక్క రూపాయి ఖర్చుతో రూ.8 చిల్లరకు టోపీ పెడుతున్నారు. ఈ విషయంలో అధికారులకు కూడా చాలా మేరకు ఫిర్యాదులున్నాయి. కానీ.. కారణాలేమైనప్పటికీ.. ఒక్కరు కూడా అటువైపు కనీసం చూడటం లేదు. అధికారులు కూడా ఎక్కడా అలాంటి అమ్మకాలేం చేయడం లేదంటూ చెబుతున్నారు. నిబంధనల ప్రకారం మద్యం కొనుగోలుదారులకు చిల్లరకు బదులు ఎలాంటి తినుబండారాల ప్యాకెట్లు ఇవ్వరాదని, అసలు మద్యం కౌంటర్లపై అలాంటివేవీ ఉండరాదంటూ చెబుతున్నారు. కానీ.. కండ్ల ముందే నిబంధనలకు వ్యతిరేకంగా చిల్లర దోపిడీ జరుగుతున్నా... పట్టించుకోవడం లేదు. అడపాదడపా తనిఖీలకు వెళ్లుతున్న ఆబ్కారీ అధికారులకు సంచుల్లో శనగ, బుడ్డల ప్యాకెట్లు, ప్లాస్టిక్ గ్లాసులు కనిపిస్తున్నా... వాటిపై కన్నెత్తి చూడటం లేదు.

మరి మామూళ్లు

చిల్లర దోపిడీని మద్యం వ్యాపారులు కూడా ఒప్పుకుంటున్నట్లుగానే చెబుతున్నారు. అసలు ఈ ప్యాకెట్లు అమ్మకుంటే తాము చెల్లించే మామూళ్లు ఎలా వస్తాయంటూ ప్రశ్నిస్తున్నారు. రూపాయి ప్యాకెట్టును రూ.8 వరకు ఇస్తున్నట్లు బహిరంగంగానే చెబుతున్నారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేస్తే... ఏమవుతుందంటూ కాలరెగరేస్తున్నారు. ఏదిఏమైనా... అటు అధికారులు, ఇటు మద్యం వ్యాపారులు కలిసి మందు కొనుగోలుదారులకు మాత్రం చుక్కలు చూపిస్తున్నారు. తెలియకుండానే చిల్లర పేరిట వేలాది రూపాయలను వెనకేస్తున్నారు. ఈ వ్యవహారంలో ఇప్పటికైనా ఆబ్కారీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాల్సిందే.

దుకాణాల్లో తినుబండారాలు అమ్మకూడదు..


మద్యం దుకాణాల్లో శనగలు, బుడ్డల ప్యాకెట్లు, తినుబండారాలు అమ్మే రూల్ లేదు. ఇప్పటి వరకు అలా అమ్ముతున్నట్లు మా దృష్టికి రాలేదు. ఫిర్యాదులు వస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. స్పెషల్ టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో దుకాణాల్లో తనిఖీలు చేపిస్తాం. నిబంధనలకు వ్యతిరేకంగా అమ్మితే చర్యలు తీసుకుంటాం. కానీ మద్యం కొనుగోలు చేసేవారికి ఇవ్వాల్సిన చిల్లర కచ్చితంగా ఇవ్వాల్సిందే. తినుబండారాల ప్యాకెట్లు పెట్టి పంపించినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటాం.

- కె.అనిత, ఎక్సైజ్ సూపరింటెండెంట్, మహబూబ్‌నగర్



భీమా నీటితో సాగుచేసిన వేరుశనగ పంట

తొలిసారిగా శనగ పంటవేశా..



ఎన్నో సంవత్సరాలుగా మక్తల్ శివారులో ఉన్న మా పొలంలో వర్షధార పంటలే సాగు చేశాం. అనుకున్నంత స్థాయిలో దిగుబడి వచ్చేది కాదు. వానాకాలం నుంచి ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి సాగుకు రిజర్వాయర్ నీటిని అందిస్తుండడంతో ఎడవ కాలువ పక్కనే ఉన్న 5 ఎకరాల పొలంలో తొలిసారిగా వేరు శనగ పంటను సాగు చేశాను. రైతాంగానికి సాగుకు నీరు అందించేందుకు అహర్నిషలు కృషి చేసిన రైతు బాంధవుడు ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డికి రైతులు ఎళ్లప్పుడు రుణపడి ఉంటారు.

- బసిరెడ్డి, రైతు, మక్తల్

- సాగుబడి పెరిగింది..
- భీమా నీటితో పచ్చగా పంట పొలాలు
- రైతుల వలసలకు చెక్ పెట్టిన ప్రభుత్వం
- ఆరుతడి పంటలపై దృష్టి
- ఆనందంలో అన్నదాతలు..
- సీఎం కేసీఆర్‌కు, ఎమ్మెలే చిట్టెం రాంమోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు

భీమా నీటితో.. రైతన్న ధీమా

మక్తల్, నమస్తేతెలంగాణ : ఎన్నో ఏళ్లుగా సాగునీరు లేక రైతులు వర్షాధార పంటలపై ఆధారపడి పంటలను సాగు చేశారు. వరణుడు కరునిస్తేనే పంట చేతికి వస్తుందని వరుణిడిపై భారం వేసి జీవనం సాగించేవారు. మక్తల్ నియోజకవర్గ రైతాంగం కళల స్వప్నమైన భీమా ఫేజ్1లో అంతర్భాగమైన స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు సీఎం కేసీఆర్ కృతనిశ్చయంతో పనిచేశారు. ప్రభుత్వం సహకారంతో ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి రిజర్వాయర్‌ను పూర్తి చేసి కృష్ణమ్మనీటితో రిజర్వాయర్‌ను నింపారు. దీంతో ఈ ప్రాంత రైతాంగం కళల స్వప్నం సాకారం కావడంతో సంతోషంలో మునిగి తేలుతున్నారు. చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఎడమ కాలువ ద్వారా దిగువ ప్రాంతాలైన నర్వ, అమరచింత, ఆత్మకూర్ మండలాలకు నీటిని విడుదల చేస్తున్న క్రమంలో కాలువ పరివాహక ప్రాంతాల్లో ఉన్న రైతాంగం ఆరుతడి పంటలు వేస్తు భీమా నీటితో ధీమాగా పొలాలు సాగు చేసుకుంటున్నారు. రిజర్వాయర్ ప్రాంతంలోనే మక్తల్ మాగనూర్, నర్వ మండలాల్లోని రైతులు కాలువ నుంచి మోటర్ల ద్వారా నీటిని తోడుకుంటూ తమ బీడు భూములను పంట పొలాలుగా మార్చుకుంటున్నారు.

రిజర్వాయర్ నీటితో పచ్చగా..

మక్తల్ శాసన సభ్యులు చిట్టెం రాంమోహన్‌రెడ్డి పట్టుదలతో నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందించాలనే లక్ష్యంతో చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, భూత్పూర్ రిజర్వాయర్‌లను పూర్తి చేసి కృష్ణ నీటితో నింపారు. దీంతో నియోజకవర్గంలో ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన రైతాంగం పొలాలను సాగు చేసుకునేందుకు పల్లెలకు తిరిగి వచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి పల్లె పచ్చటి పంటలతో స్వాగతం పలుకుతున్నది.

ఆరుతడి పంటలే ప్రధానం..

రిజర్వాయర్ పూర్తి కాక ముందు వర్షధార పంటలు సాగు చేసేవారు. రిజర్వాయర్ పూర్తి అయ్యాక సాగుకు నీరు రావడంతో ఆరుతడి పంటలు పండిస్తున్నారు. వేరుశనగకు ప్రాధాన్యత ఇస్తున్నారు.



వేరుశనగ పంటకు నీరు పెడుతున్న రైతు

ప్రతి బడికీ వెబ్‌సైట్

- ఆన్‌లైన్‌లో పాఠశాలల సమగ్ర స్వరూపం

ధన్వాడ : పిల్లలందరికి అత్యున్నతమైన ప్రమాణాలతో విద్యను అందించాలంటే ప్రభవంతమైన పాఠశాలలు అవసరం. ఇది సాధ్యం కావాలంటే దేశ వ్యాప్తంగా సమగ్ర, సంపూర్ణమూల్యాంకన విధానం ఏర్పర్చడం ఒక్కటే మార్గం. దీన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా చర్యలకు ఉపక్రమించింది. ఇందులో భాగంగా కేంద్ర మానవవనరుల (హెచ్ఆర్) మంత్రిత్వశాఖ నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్(ఎన్‌యూఈపీఏ) ఆధ్వర్యంలో ఇటీవల శాల సిద్ధి పేరుతో పాఠశాల ప్రమాణాలు, మూల్యంకన జాతీయ కార్యక్రమానికి (ఎన్‌టీఎస్‌ఎస్‌ఈ) శ్రీకారం చుట్టింది. పాఠశాలలకు సంబంధించిన సమగ్ర స్వరూపంను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, ఇందుకోసం ప్రతి పాఠశాలకు ఒక వైబ్‌సైట్ కేటాయించడం, దాని ద్వారా పాఠశాల నిర్వహణ తీరు తెన్నులను సమాజంలోని ప్రతి ఒక్కరూ మానిటరింగ్ చేసే వీలు కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం.

46 కీలక ప్రమాణాలు.. ఏడు క్షేత్రాలుగా విభజన

శాల సిద్ధి కార్యక్రమంలో భాగంగా సంబంధిత వెబ్ పోర్టల్‌లో నమోదు చేసేందుకు వీలుగా మొత్తం ఎంపిక చేసిన 46 కీలకమైన విద్యాప్రమాణాలు 7 క్షేత్రాలుగా విభజించారు. ప్రతి ప్రధాన క్షేత్రం ఉపోద్ఘాతంతో మొదలవుతుంది. ఇందులో ఒక క్రమ పద్ధతిలో స్పందనాత్మక ప్రశ్నలు, వాస్తవ సమాచారం, కీలక ప్రమాణాల వివరణ సూచిక, సాక్ష్యాధికారాలు అనే సోపానాలు ఉంటాయి. పాఠశాలలకు సంబంధించిన సమగ్ర సమాచారం అంటే విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలు, బోధన సిబ్బంది, అభ్యసన కార్యక్రమాలు, విద్యార్థుల హాజరు, సామాజిక భాగస్వామ్యం తదితర అన్ని అంశాలకు సంబంధించిన వివరాలు ఏడు క్షేత్రాల వారీగా విడివిడిగా నమోదు చేయాల్సి ఉంటుంది. వాటి ద్వారా సమగ్ర స్వరూపం తెలియజేస్తూ తరగతి గదులు, వంట గదులు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, అందుబాటులో ఉన్న సామగ్రి ఇంకా అవసరమున్న వాటి వివరాలను విధిగా ఎంట్రీ చేయాలి. వాటికి సంబంధించిన ఫొటోలను సైతం అప్‌లోడ్ చేయాలి.

కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న శాలసిద్ధి కార్యక్రమంలో భాగంగా పాఠశాల వివరాలు నమోదు ప్రక్రియ నత్తనడకన సాగుతున్నది. అధికారులు టెలీకాన్ఫరెన్స్ ద్వారా, శిక్షణ సమావేశాల ద్వారా అవగాహన కల్పిస్తున్నది. దీనిపై వేగం పెంచాలని విద్యాశాఖ అధికారులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచిస్తున్నారు. వివరాల నమోదుకు ప్రభుత్వం ఈనెల 10వ రకు గడువు విధించింది. అయినప్పటికీ లక్ష్యం పూర్తి స్థాయిలో నెరవేర్చడంలో కొంత ఆలస్యం అయింది. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు వేలలో ఉండగా నమోదు వందల్లో మాత్రమే ఉంది.

ప్రతి పాఠశాలకు వెబ్‌పోర్టల్..

ఎన్‌పీ ఎస్‌ఎస్‌ఈలో భాగంగా ప్రతి పాఠశాలలకు ప్రత్యేకంగా ఒక వెబ్ పోర్టల్‌ను రూపొందించుకునే వెసులుబాటును కల్పించారు. దీనికి కోసం ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, యూ-డైస్ కోడ్‌తో లాగిన్ ఐడీ సృష్టించుకోవాలి. దానికి ఒక పాస్‌వార్డ్‌ను ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి పాఠశాల తన స్వీయ మూల్యాంకన నివేదికను, పాఠశాలలోకి సంబంధించిన పూర్తి వివరాలను ఇంటర్ యాక్టివ్ ద్వారా వెబ్‌పోర్టల్‌లో నమోదు చేయాలి. ఇతరులు కూడా తమ నివేదికలు ఈ వెబ్‌పోర్టల్ పొందుపర్చడం కోసం వీలు ఉంటుంది. అవసరమైనప్పుడు వెబ్‌పోర్టల్ నిక్షిప్తం చేసిన సమాచారాన్ని డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉంటుంది. మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలోను వేరు వేరుగా వెబ్‌పోర్టల్‌ను ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ వెబ్‌పోర్టల్‌లో నమోదు చేసిన సమాచారం అంతాటిని పిల్లల తల్లిదండ్రులతో ప్రతి ఒక్కరూ చదివి పరిపుష్టిని అందించవచ్చు. ఆసక్తి గల వారు పాఠశాల అభివృద్ధికి చర్యలు చేపట్టవచ్చు.

శాల సిద్ధి ముఖ్య ఉద్దేశ్యాలు..

- పాఠశాలలలోని వైవిద్యతకు అనుగుణంగా ప్రతి పాఠశాల మూల్యాంకనానికి సాంకేతికంగా పటిష్టమైన సాధనలు, విధానాలను అభివృద్ధి చేయడం
- పాఠశాలల మూల్యంకన చట్టాన్ని, దాన్ని ఆచరణను దేశంలోని అన్ని రాష్ట్రాలు సందర్భాని వినియోగించుకోనుటకు ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయడం
- పాఠశాల మూల్యాంకనం వ్యవస్థికరించడం కోసం పాఠశాలలు, సంస్థాగత సిబ్బంది సామర్థ్యంను పెంపొందించడం
- సుస్థిర, శాశ్వత ప్రాతిపదికన పాఠశాలలను అభివృద్ధి చేయడం
- పాఠశాలలకు ఉండే నిర్దిష్టమైన అవసరాలకు అనుగుణంగా సరైన మూల్యాంకన విధానం రూపొందించడం, దానికి తగ్గ వ్యవస్థ ఏర్పాటు

క్షేత్రాల వారిగా నమోదు చేయాల్సి వివరాలు...

- పాఠశాలకు అవసరమైన నిధులు, అందుబాటులో ఉన్న సదుపాయాలు, అవసరం ఉన్నవి. వినియోగించినవి
- బోధన, అభ్యసన, మందింపునకు సంబంధించిన సమాచారం
- విద్యార్థి ప్రగతి, సాధన, అభివృద్ధి సమాచారం
- ఉపాధ్యాయులు పనితీరు, వృత్తిపర అభివృద్ధి నిర్వహన సమాచారం
- పాఠశాల నాయకత్వ సమాచారం
- సమిల్లిత విద్య, ఆరోగ్యం, భద్రత సమాచారం
- ఉపయుక్తమైన, ఉత్పాదక సామాజిక భాగస్వామ్య సమాచారం



ప్రైవేట్ దవాఖానలపై నిఘా

- క్లినికల్ ఎస్టాబ్లిస్‌మెంట్ యాక్ట్‌కు సర్కార్ తుది మెరుగులు
- అడ్డగోలు బిల్లు, ఫీజుల చెక్
- శస్త్ర చికిత్సలపై ఆన్‌లైన్ నమోదు
- ఎప్పటికప్పుడు తనిఖీలు
- ఉల్లంఘిస్తే చర్యలు

ధన్వాడ : ప్రైవేట్ దవాఖానలు, డయాగ్నోస్టిక్ సెంటర్ల ఆగడాలకు చెక్ పెట్టేందుకు సర్కార్ సన్నద్ధమైంది. ఇష్టారాజ్యంగా శాస్త్ర చికిత్సలు చేస్తూ రోగుల నుంచి భారీగా ఫీజులు వసూలు చేసే వారికి ముకుతాడు వేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నది. రాష్ట్రంలో అనవసర శాస్త్ర చికిత్సల సంఖ్య బాగా పెరిగింది. డబ్బుల కోసం దవాఖానల నిర్వాహకులు అవసరం లేకున్నా శాస్త్ర చికిత్సలు చేస్తూ రోగులను దగా చేస్తున్నారు. నిర్వహణ వ్యయం భారీగా పెరిగిపోవడంతో ప్రైవేట్ దవాఖాన యజమానులు సామాన్య ప్రజలతో ఆటలాడుతున్నారు. నిర్వహణ వ్యయం తట్టుకోవడానికి ప్రైవేట్ దవాఖాలను డయాగ్నోస్టిక్ కేంద్రాలు నైతికి విలువలు పాటించడం లేదు. దీంతో మొత్తం వైద్య వ్యవస్థకే చెడ్డపేరు వస్తున్నది. గుండెకు సంబంధించిన సమస్య వస్తే అవసరం లేకుండానే బైపాస్ సర్జరీలు చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. అవసరం ఉన్నా లేకున్నా వైద్య పరీక్షలు చేస్తూ డబ్బులు గుంజుతున్నారు. ఈ తరహా కేసులు నమోదవుతున్న సంఖ్య ఏడాదికేడాది పెరుగుతూనే ఉంది. ప్రశ్నించేవారు లేకపోవడంతో ప్రైవేట్ దవాఖానలది ఇష్టారాజ్యంగా మారింది. అవసరం లేకున్నా ఆపరేషన్ తీరుపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు అందుతున్నాయి. దవాఖానల నియంత్రణ పర్యవేక్షణ ఉద్ధేశించిన క్లినికల్ ఎస్టాబ్లిస్‌మెంట్ (రిజిస్ట్రేషన్, రెగ్యులేషన్) చట్టం అమలు చేయడం కోసం ప్రభుత్వం కసరత్తులు చేస్తున్నది. త్వరలోనే ప్రైవేట్ యాజమాన్యలతో సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఈ చట్టం అమలులోకి వస్తే అవకతవకలకు పాల్పడే దవాఖానలపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. జాతీయ స్థాయిలో ఉన్న క్లినికల్ ఎస్టాబ్లిస్‌మెంట్ చట్టం 2010ను రాష్ట్రానికి వర్తింపజేస్తూ గత అసెంబ్లీ సమావేశంలో బిల్లును ఆమోదింపజేయడం జరిగింది. చట్టం రూపం దాల్చి రోగులకు నిర్దిష్ట ప్రమాణాల మేరకు వైద్యం, వసతులు సేవలు, అందించాల్సి ఉంటుంది. ప్రైవేట్ దవాఖానలు రోగులకు విధించే బిల్లులపై పరిమితులు పాటించాల్సి ఉంటుంది. ప్రస్తుతం దవాఖానలో వైద్యంతో పాటుగా ఫీజుల విషయంలోను నిర్దిష్ట మార్గదర్శకాలు లేవు. ఒకే రకమైన చికిత్స, ఆపరేషన్‌లకు వేరు వేరు దవాఖానల్లో వేరు వేరు గుంజుతున్నారు. ఈ బిల్లులపై ప్రభుత్వానికి నియంత్రణ, పర్యవేక్షణ అధికారాలు లేవు. దీంతో ప్రైవేట్ దవాఖానలు రోగుల నుంచి ఫీజులు ఇష్టారీతిలో వసూళ్లు చేస్తున్నారు. ప్రసూతికి వచ్చిన వారికి డాక్టర్లు సాధారణ ప్రసవాల కంటే సిజరియన్ల ద్వారానే కాన్పులు చేస్తున్నారు. దీనివల్ల ప్రైవేట్ దవాఖాల వారు వారితో సిజరియన్‌కు పెద్ద మొత్తంలో డబ్బులు వసూళ్లు చేస్తున్నారు. తద్వారా భారీ ఫీజులు చెల్లించడంతో పాటు సదరు మహిళ ఆరోగ్యం కూడా దెబ్బతీనే పరిస్థితి నెలకొంటుంది. దీనికి తోడు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న డయాగ్నోస్టిక్ సెంటర్లను అనుమతి లేకుండానే నడిపిస్తున్నారు. వాటిని ప్రమాణాల మేరకు నిర్వహించడం లేదు. కొత్త చట్టం అమలులోకి వస్తే ఈ పరిస్థితుల్లో కొంత మార్పు వచ్చే అవకాశం ఉంది. చట్టం అమలులోకి వచ్చిన తర్వాత రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక కౌన్సిల్ ఏర్పాటు చేస్తారు. ఈ కౌన్సిల్ ద్వారా ప్రైవేట్ దవాఖానల్లో, వైద్య సేవలను పర్యవేక్షిస్తారు. ఫీజులను క్రమద్ధీకరిస్తారు. ఇందుకు టీజీహెచ్‌ఎస్, ఆరోగ్య శ్రీ ప్యాకేజీల ధరలను ప్రమాణికంగా తీసుకుంటారు. రాష్ట్రంలోని అన్ని దవాఖానలు, డయాగ్నోస్టిక్, నర్సింగ్‌హోంలు ఈ కౌన్సిల్ పరిధిలోకి వస్తాయి. ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న దవాఖానల వివరాలను ఆన్‌లైన్‌లో ఉంచుతారు. అవసరమైతే ఆయా దవాఖానలను అధికారులు తనిఖీలు నిర్వహించి ప్రమాణాలను ధ్రువీకరించుకుంటారు. నిర్దిష్ట ప్రమాణాలను పాటించకుంటే చర్యలు తీసుకుంటారు. ఏ వైద్యసేవలనైనా తనిఖీలు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. ఎక్కువ బిల్లులు వసూళ్లు చేస్తున్నట్లు ఫిర్యాదులొస్తే తనిఖీలు చేసి ఆ దవాఖానపై చర్యలు తీసుకుంటారు. అవసరం లేకున్నా శస్త్ర చికత్సలు నిరూపణ అయితే అట్టి దవాఖాన డాక్టర్లపై చర్యలు తీసుకుంటారు. ఆయా దవాఖానలో ఎంతమందికి ఏ వైద్య సేవలు అందించారనే సమాచరం కూడా ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో ఉంచాలి. దవాఖానలో మౌలిక సదుపాయాలు, రోగికి అవసరమైన ఇతర సదుపాయాలు సమకూర్చాలి. ఈ విషయంలో ప్రమాణాలను పాటించని దవాఖానలపై నేరుగా చర్యలను తీసుకునే అధికారం ప్రభుత్వనికి ఉంటుంది. కొత్త చట్టం అమల్లోకి రావడానికి ముందు ప్రైవేట్ యాజమాన్యాలతో ప్రత్యేకంగా చర్చించాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఏది ఏమైనా క్లినికల్ ఎస్టాబ్లిస్‌మెంట్ త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు. జిల్లా కేంద్రంతో పాటుగా జిల్లాలో జడ్చర్ల, నారాయణపేట, కోస్గి, దేవరకద్రలలో ప్రైవేట్ దవాఖానలు ఎక్కువగా ఉన్నాయి.

మద్యం దుకాణాల్లో.. చిల్లర దోపిడీ

- కొనుగోలుదారుల జేబులకు చిల్లు..
- అధికారుల కళ్ల ముందే అమ్మకాలు
- చూస్తూ... సహకరిస్తున్న ఆబ్కారీ అధికారులు
- రూ. 1 ప్యాకెటు 8 రూపాయలు
- అమ్మకందారులను చిల్లర అడగొద్దు..
- చిల్లర అడిగితే కొనుగోలుదారులపై దాడులు..
- దుకాణాల ముందు రోజూ చిల్లర గొడవలే..
- నిబంధనలకు విరుద్ధంగా చిల్లర దందా..
- 'మామూళ్ల' కోసం చిల్లర దోపిడీ తప్పదంటున్న యజమానులు


మద్యం దుకాణం వద్ద గుమికూడిన కొనుగోలు దారులు

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ ప్రతినిధి : 'అవును... ఒక్క సీసా తీసుకుంటే ఆరేడు రూపాయలు చిల్లర ఇవ్వాలి. కానీ మేం కచ్చితంగా రూపాయిదో, రెండు రూపాయలదో శనగ ప్యాకెట్టో, బుడ్డల ప్యాకెట్లో చేతులు పెట్టి పంపిస్తాం... ఆ చిల్లరే లేకుంటే మేం కొంతమందికి ఇచ్చే మామూళ్లు ఎక్కడ నుంచి వస్తాయి' ఇది స్వయంగా ఓ మద్యం దుకాణ యజమాని బహిరంగంగా చెబుతున్న మాటలు. మద్యం దుకాణాల్లో చిల్లర దోపిడీ పెరిగింది. ఇదే అంశంలో రోజుకో చోట దుకాణాల ముందు గొడవ జరుగుతూనే ఉంది. తాజాగా న్యూ టౌన్ సమీపంలోని ఓ మద్యం దుకాణంలో ఇటీవల ఇదే విషయంలో గొడవ జరిగింది. ఓ క్వార్టర్ బాటిల్ తీసుకున్న మద్యం ప్రియుడు.. రూ.8 చిల్లర డబ్బులు ఇవ్వాల్సి ఉండగా... రూపాయి విలువ చేసే చిన్న శనగల ప్యాకెట్టు చేతిలో పెట్టి పో.. పో.. అంటూ వెళ్లగొట్టే ప్రయత్నం చేశారు. కానీ.. మద్యం కొనుగోలు చేసిన సదరు వ్యక్తి మాత్రం తనకు కచ్చితంగా చిల్లర ఇవ్వాల్సిందే అంటూ నిలదీశాడు. చాలా సేపు తర్వాత రూ.5 చేతిలో పెట్టి చిల్లర లేవంటూ వెళ్లగొట్టారు. ఇదీ తాజాగా జరిగిన సంఘటన. ఇలా ప్రతి రోజూ మద్యం దుకాణాల ముందు గొడవలు సాగుతున్నాయి. కానీ.. మద్యం యజమానులు మాత్రం చిల్లర దోపిడీ చేస్తూనే ఉన్నారు.

నిబంధనలిలా..!

ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీ ప్రకారం దుకాణాల్లో సీసీ కెమెరాల నిఘా నీడన మద్యం విక్రయాలు జరుపాల్సి ఉంది. కానీ.. ఎక్కడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం లేదు. ఇక కొనుగోలు చేసిన ప్రతి మద్యం సీసాకు ఆన్‌లైన్ రశీదు ఇవ్వాలి. కానీ చిన్న బిల్లు కూడా కౌంటర్ దాటడం లేదు. ఇక మద్యం దుకాణంలో తినుబండారాలు, గ్లాసులు వంటి వాటిని విక్రయించేందుకు ఎలాంటి అనుమతి లేదు. దుకాణాల్లో వాటిని విక్రయిస్తే చర్యలు తీసుకునే వెసలుబాటు ఉంది.

కానీ.. జిల్లాలోని మద్యం దుకాణాల్లో అధికారులు, మద్యం ప్రియులు ఎదురుగానే బహిరంగంగా తినుబండారాలు విక్రయిస్తున్నారు. అంతేకాకుండా అతి తక్కువకు వచ్చే వాటిని చిల్లర పేరిట ఎక్కువ ధరకు అంటగడుతున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే... మద్యం దుకాణాల నిర్వాహకులు, సహాయకులు ఎదురుతిరుగుతున్నారు. ప్రతీ వైన్‌షాపులో కౌంటర్లపై కుప్పలు కుప్పలుగా బుడ్డలు, శనగ ప్యాకెట్లు దర్శనమిస్తున్నాయి.

చిల్లర అసలే ఇవ్వరు

మద్యం దుకాణాల్లో చిల్లర దోపిడీ యథేచ్ఛగా సాగుతున్నది. రూ.10 లోపు చిల్లర రావాల్సి ఉంటే.. రూపాయి శనగ ప్యాకెటు ఇచ్చి పంపుతున్నారు. గ్లాసుల వ్యాపారం కూడా మద్యం దుకాణాల్లో జోరుగా నడుస్తోంది. ఉదాహరణకు ఓ క్వార్టర్ మద్యం, ఓ గ్లాసు తీసుకుంటే ఆయా రకం మద్యాన్ని బట్టీ దాదాపు రూ.8 నుంచి రూ.10 వరకు చిల్లర కొనుగోలుదారునికి ఇవ్వాల్సి ఉంటుంది. కానీ.. అక్కడ పని చేస్తున్న వారు మాత్రం రూపాయి కూడా ఇవ్వడం లేదు. చిల్లర లేదంటూ రూపాయి విలువ చేసే శనగ ప్యాకెట్టును చేతిలో పెడుతున్నారు. కచ్చితంగా చిల్లర ఇవ్వమంటే మీరే తెచ్చి తీసుకుపోండి అంటూ కసురుకుంటున్నారు.

దీనికోసం దుకాణాల యజమానులు కొత్త ప్లాన్ వేశారు. తమ మద్యం దుకాణాల్లో పని చేసే సిబ్బందితో చిన్న చిన్న ప్యాకెట్లను తయారు చేయించి రూ.8 నుంచి రూ.10 చిల్లరకు బదులుగా ప్యాకెట్లను చేతుల్లో పెడుతున్నారు. దీంతో మద్యం ప్రియులకు జేబులకు తూట్లు పెడుతున్నారు.

వేలాది రూపాయల చిల్లర

మద్యం దుకాణాల్లో వేలాది రూపాయల చిల్లర దోపిడీ జరుగుతోంది. జిల్లా కేంద్రంలో ఒక్క రోజు దాదాపు రూ.8లక్షల నుంచి రూ.10 లక్షల మేరకు మద్యం విక్రయాలు జరిగితే... వాటిలో దాదాపు చిల్లర పేరిట రూ.50 వేల నుంచి రూ. 80వేల వరకు దోపిడీ చేస్తున్నారు. ఒక్క రూపాయి ఖర్చుతో రూ.8 చిల్లరకు టోపీ పెడుతున్నారు. ఈ విషయంలో అధికారులకు కూడా చాలా మేరకు ఫిర్యాదులున్నాయి. కానీ.. కారణాలేమైనప్పటికీ.. ఒక్కరు కూడా అటువైపు కనీసం చూడటం లేదు. అధికారులు కూడా ఎక్కడా అలాంటి అమ్మకాలేం చేయడం లేదంటూ చెబుతున్నారు. నిబంధనల ప్రకారం మద్యం కొనుగోలుదారులకు చిల్లరకు బదులు ఎలాంటి తినుబండారాల ప్యాకెట్లు ఇవ్వరాదని, అసలు మద్యం కౌంటర్లపై అలాంటివేవీ ఉండరాదంటూ చెబుతున్నారు. కానీ.. కండ్ల ముందే నిబంధనలకు వ్యతిరేకంగా చిల్లర దోపిడీ జరుగుతున్నా... పట్టించుకోవడం లేదు. అడపాదడపా తనిఖీలకు వెళ్లుతున్న ఆబ్కారీ అధికారులకు సంచుల్లో శనగ, బుడ్డల ప్యాకెట్లు, ప్లాస్టిక్ గ్లాసులు కనిపిస్తున్నా... వాటిపై కన్నెత్తి చూడటం లేదు.

మరి మామూళ్ల

చిల్లర దోపిడీని మద్యం వ్యాపారులు కూడా ఒప్పుకుంటున్నట్లుగానే చెబుతున్నారు. అసలు ఈ ప్యాకెట్లు అమ్మకుంటే తాము చెల్లించే మామూళ్లు ఎలా వస్తాయంటూ ప్రశ్నిస్తున్నారు. రూపాయి ప్యాకెట్టును రూ.8 వరకు ఇస్తున్నట్లు బహిరంగంగానే చెబుతున్నారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేస్తే... ఏమవుతుందంటూ కాలరెగరేస్తున్నారు. ఏదిఏమైనా... అటు అధికారులు, ఇటు మద్యం వ్యాపారులు కలిసి మందు కొనుగోలుదారులకు మాత్రం చుక్కలు చూపిస్తున్నారు. తెలియకుండానే చిల్లర పేరిట వేలాది రూపాయలను వెనకేస్తున్నారు. ఈ వ్యవహారంలో ఇప్పటికైనా ఆబ్కారీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాల్సిందే.

దుకాణాల్లో తినుబండారాలు అమ్మకూడదు..


మద్యం దుకాణాల్లో శనగలు, బుడ్డల ప్యాకెట్లు, తినుబండారాలు అమ్మే రూల్ లేదు. ఇప్పటి వరకు అలా అమ్ముతున్నట్లు మా దృష్టికి రాలేదు. ఫిర్యాదులు వస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. స్పెషల్ టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో దుకాణాల్లో తనిఖీలు చేపిస్తాం. నిబంధనలకు వ్యతిరేకంగా అమ్మితే చర్యలు తీసుకుంటాం. కానీ మద్యం కొనుగోలు చేసేవారికి ఇవ్వాల్సిన చిల్లర కచ్చితంగా ఇవ్వాల్సిందే. తినుబండారాల ప్యాకెట్లు పెట్టి పంపించినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటాం.

- కె.అనిత, ఎక్సైజ్ సూపరింటెండెంట్, మహబూబ్‌నగర్


భీమా నీటితో సాగుచేసిన వేరుశనగ పంట

భీమా నీటితో.. రైతన్న ధీమా

తొలిసారిగా శనగ పంటవేశా..



ఎన్నో సంవత్సరాలుగా మక్తల్ శివారులో ఉన్న మా పొలంలో వర్షధార పంటలే సాగు చేశాం. అనుకున్నంత స్థాయిలో దిగుబడి వచ్చేది కాదు. వానాకాలం నుంచి ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి సాగుకు రిజర్వాయర్ నీటిని అందిస్తుండడంతో ఎడవ కాలువ పక్కనే ఉన్న 5 ఎకరాల పొలంలో తొలి సారిగా వేరు శనగ పంటను సాగు చేశాను. రైతాంగానికి సాగుకు నీరు అందించేందుకు అహర్నిషలు కృషి చేసిన రైతు బాంధవుడు ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డికి రైతులు ఎళ్లప్పుడు రుణపడి ఉంటారు.

- బసిరెడ్డి, రైతు, మక్తల్

- సాగుబడి పెరిగింది..
- భీమా నీటితో పచ్చగా పంట పొలాలు
- రైతుల వలసలకు చెక్ పెట్టిన ప్రభుత్వం
- ఆరుతడి పంటలపై దృష్టి
- ఆనందంలో అన్నదాతలు..
- సీఎం కేసీఆర్‌కు, ఎమ్మెలే చిట్టెం రాంమోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు

మక్తల్, నమస్తేతెలంగాణ : ఎన్నో ఏళ్లుగా సాగునీరు లేక రైతులు వర్షాధార పంటలపై ఆధారపడి పంటలను సాగు చేశారు. వరణుడు కరునిస్తేనే పంట చేతికి వస్తుందని వరుణిడిపై భారం వేసి జీవనం సాగించేవారు. మక్తల్ నియోజకవర్గ రైతాంగం కళల స్వప్నమైన భీమా ఫేజ్1లో అంతర్భాగమైన స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు సీఎం కేసీఆర్ కృతనిశ్చయంతో పనిచేశారు. ప్రభుత్వం సహకారంతో ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి రిజర్వాయర్‌ను పూర్తి చేసి కృష్ణమ్మనీటితో రిజర్వాయర్‌ను నింపారు. దీంతో ఈ ప్రాంత రైతాంగం కళల స్వప్నం సాకారం కావడంతో సంతోషంలో మునిగి తేలుతున్నారు. చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఎడమ కాలువ ద్వారా దిగువ ప్రాంతాలైన నర్వ, అమరచింత, ఆత్మకూర్ మండలాలకు నీటిని విడుదల చేస్తున్న క్రమంలో కాలువ పరివాహక ప్రాంతాల్లో ఉన్న రైతాంగం ఆరుతడి పంటలు వేస్తు భీమా నీటితో ధీమాగా పొలాలు సాగు చేసుకుంటున్నారు. రిజర్వాయర్ ప్రాంతంలోనే మక్తల్ మాగనూర్, నర్వ మండలాల్లోని రైతులు కాలువ నుంచి మోటర్ల ద్వారా నీటిని తోడుకుంటూ తమ బీడు భూములను పంట పొలాలుగా మార్చుకుంటున్నారు.

రిజర్వాయర్ నీటితో పచ్చగా..

మక్తల్ శాసన సభ్యులు చిట్టెం రాంమోహన్‌రెడ్డి పట్టుదలతో నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందించాలనే లక్ష్యంతో చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, భూత్పూర్ రిజర్వాయర్‌లను పూర్తి చేసి కృష్ణ నీటితో నింపారు. దీంతో నియోజకవర్గంలో ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన రైతాంగం పొలాలను సాగు చేసుకునేందుకు పల్లెలకు తిరిగి వచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి పల్లె పచ్చటి పంటలతో స్వాగతం పలుకుతున్నది.

ఆరుతడి పంటలే ప్రధానం..

రిజర్వాయర్ పూర్తి కాక ముందు వర్షధార పంటలు సాగు చేసేవారు. రిజర్వాయర్ పూర్తి అయ్యాక సాగుకు నీరు రావడంతో ఆరుతడి పంటలు పండిస్తున్నారు. వేరుశనగకు ప్రాధాన్యత ఇస్తున్నారు.


వేరుశనగ పంటకు నీరు పెడుతున్న రైతు

ప్రతి బడికీ వెబ్‌సైట్

- ఆన్‌లైన్‌లో పాఠశాలల సమగ్ర స్వరూపం

ధన్వాడ : పిల్లలందరికి అత్యున్నతమైన ప్రమాణాలతో విద్యను అందించాలంటే ప్రభవంతమైన పాఠశాలలు అవసరం. ఇది సాధ్యం కావాలంటే దేశ వ్యాప్తంగా సమగ్ర, సంపూర్ణమూల్యాంకన విధానం ఏర్పర్చడం ఒక్కటే మార్గం. దీన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా చర్యలకు ఉపక్రమించింది. ఇందులో భాగంగా కేంద్ర మానవవనరుల (హెచ్ ఆర్) మంత్రిత్వశాఖ నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్(ఎన్ యూఈపీఏ) ఆధ్వర్యంలో ఇటీవల శాల సిద్ధి పేరుతో పాఠశాల ప్రమాణాలు, మూల్యంకన జాతీయ కార్యక్రమానికి (ఎన్‌టీఎస్‌ఎస్‌ఈ) శ్రీకారం చుట్టింది. పాఠశాలలకు సంబంధించిన సమగ్ర స్వరూపంను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, ఇందుకోసం ప్రతి పాఠశాలకు ఒక వైబ్‌సైట్ కేటాయించడం, దాని ద్వారా పాఠశాల నిర్వహణ తీరు తెన్నులను సమాజంలోని ప్రతి ఒక్కరూ మానిటరింగ్ చేసే వీలు కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం.

46 కీలక ప్రమాణాలు..
ఏడు క్షేత్రాలుగా విభజన

శాల సిద్ధి కార్యక్రమంలో భాగంగా సంబంధిత వెబ్ పోర్టల్‌లో నమోదు చేసేందుకు వీలుగా మొత్తం ఎంపిక చేసిన 46 కీలకమైన విద్యాప్రమాణాలు 7 క్షేత్రాలుగా విభజించారు. ప్రతి ప్రధాన క్షేత్రం ఉపోద్ఘాతంతో మొదలవుతుంది. ఇందులో ఒక క్రమ పద్ధతిలో స్పందనాత్మక ప్రశ్నలు, వాస్తవ సమాచారం, కీలక ప్రమాణాల వివరణ సూచిక, సాక్ష్యాధికారాలు అనే సోపానాలు ఉంటాయి. పాఠశాలలకు సంబంధించిన సమగ్ర సమాచారం అంటే విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలు, బోధన సిబ్బంది, అభ్యసన కార్యక్రమాలు, విద్యార్థుల హాజరు, సామాజిక భాగస్వామ్యం తదితర అన్ని అంశాలకు సంబంధించిన వివరాలు ఏడు క్షేత్రాల వారీగా విడివిడిగా నమోదు చేయాల్సి ఉంటుంది. వాటి ద్వారా సమగ్ర స్వరూపం తెలియజేస్తూ తరగతి గదులు, వంట గదులు, మరుగుదొడ్లు, తాగు నీటి సౌకర్యం, అందుబాటులో ఉన్న సామగ్రి ఇంకా అవసరమున్న వాటి వివరాలను విధిగా ఎంట్రీ చేయాలి. వాటికి సంబంధించిన ఫొటోలను సైతం అప్‌లోడ్ చేయాలి.

కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న శాలసిద్ధి కార్యక్రమంలో భాగంగా పాఠశాల వివరాలు నమోదు ప్రక్రియ నత్తనడకన సాగుతున్నది. అధికారులు టెలీకాన్ఫరెన్స్ ద్వారా, శిక్షణ సమావేశాల ద్వారా అవగాహన కల్పిస్తున్నది. దీనిపై వేగం పెంచాలని విద్యాశాఖ అధికారులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచిస్తున్నారు. వివరాల నమోదుకు ప్రభుత్వం ఈనెల 10వ రకు గడువు విధించింది. అయినప్పటికీ లక్ష్యం పూర్తి స్థాయిలో నెరవేర్చడంలో కొంత ఆలస్యం అయింది. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు వేలలో ఉండగా నమోదు వందల్లో మాత్రమే ఉంది.

ప్రతి పాఠశాలకు వెబ్‌పోర్టల్..

ఎన్‌పీ ఎస్‌ఎస్‌ఈలో భాగంగా ప్రతి పాఠశాలలకు ప్రత్యేకంగా ఒక వెబ్ పోర్టల్‌ను రూపొందించుకునే వెసులుబాటును కల్పించారు. దీనికి కోసం ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, యూ-డైస్ కోడ్‌తో లాగిన్ ఐడీ సృష్టించుకోవాలి. దానికి ఒక పాస్‌వార్డ్‌ను ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి పాఠశాల తన స్వీయ మూల్యాంకన నివేదికను, పాఠశాలలోకి సంబంధించిన పూర్తి వివరాలను ఇంటర్ యాక్టివ్ ద్వారా వెబ్‌పోర్టల్‌లో నమోదు చేయాలి. ఇతరులు కూడా తమ నివేదికలు ఈ వెబ్‌పోర్టల్ పొందుపర్చడం కోసం వీలు ఉంటుంది. అవసరమైనప్పుడు వెబ్‌పోర్టల్ నిక్షిప్తం చేసిన సమాచారాన్ని డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉంటుంది. మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలోను వేరు వేరుగా వెబ్‌పోర్టల్‌ను ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ వెబ్‌పోర్టల్‌లో నమోదు చేసిన సమాచారం అంతాటిని పిల్లల తల్లిదండ్రులతో ప్రతి ఒక్కరూ చదివి పరిపుష్టిని అందించవచ్చు. ఆసక్తి గల వారు పాఠశాల అభివృద్ధికి చర్యలు చేపట్టవచ్చు.

శాల సిద్ధి ముఖ్య ఉద్దేశ్యాలు..

- పాఠశాలలలోని వైవిద్యతకు అనుగుణంగా ప్రతి పాఠశాల మూల్యాంకనానికి సాంకేతికంగా పటిష్టమైన సాధనలు, విధానాలను అభివృద్ధి చేయడం
- పాఠశాలల మూల్యంకన చట్టాన్ని, దాన్ని ఆచరణను దేశంలోని అన్ని రాష్ట్రాలు సందర్భాని వినియోగించుకోనుటకు ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయడం
- పాఠశాల మూల్యాంకనం వ్యవస్థీకరించడం కోసం పాఠశాలలు, సంస్థాగత సిబ్బంది సామర్థ్యంను పెంపొందించడం
- సుస్థిర, శాశ్వత ప్రాతిపదికన పాఠశాలలను అభివృద్ధి చేయడం
- పాఠశాలలకు ఉండే నిర్దిష్టమైన అవసరాలకు అనుగుణంగా సరైన మూల్యాంకన విధానం రూపొందించడం, దానికి తగ్గ వ్యవస్థ ఏర్పాటు

క్షేత్రాల వారిగా నమోదు చేయాల్సి వివరాలు...

- పాఠశాలకు అవసరమైన నిధులు, అందుబాటులో ఉన్న సదుపాయాలు, అవసరం ఉన్నవి. వినియోగించినవి
- బోధన, అభ్యసన, మందింపునకు సంబంధించిన సమాచారం
- విద్యార్థి ప్రగతి, సాధన, అభివృద్ధి సమాచారం
- ఉపాధ్యాయలు పనితీరు, వృత్తిపర అభివృద్ధి నిర్వహన సమాచారం
- పాఠశాల నాయకత్వ సమాచారం
- సమిల్లిత విద్య, ఆరోగ్యం, భద్రత సమాచారం
- ఉపయుక్తమైన, ఉత్పాదక సామాజిక భాగస్వామ్య సమాచారం



ప్రైవేట్ దవాఖానలపై నిఘా

- క్లినికల్ ఎస్టాబ్లిస్‌మెంట్ యాక్ట్‌కు సర్కార్ తుది మెరుగులు
- అడ్డగోలు బిల్లు, ఫీజుల చెక్
- శస్త్ర చికిత్సలపై ఆన్‌లైన్ నమోదు
- ఎప్పటికప్పడు తనిఖీలు
- ఉల్లంఘిస్తే చర్యలు

ధన్వాడ : ప్రైవేట్ దవాఖానలు, డయాగ్నోస్టిక్ సెంటర్ల ఆగడాలకు చెక్ పెట్టేందుకు సర్కార్ సన్నద్ధమైంది. ఇష్టారాజ్యంగా శాస్త్ర చికిత్సలు చేస్తూ రోగుల నుంచి భారీగా ఫీజులు వసూలు చేసే వారికి ముకుతాడు వేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నది. రాష్ట్రంలో అనవసర శాస్త్ర చికిత్సల సంఖ్య బాగా పెరిగింది. డబ్బుల కోసం దవాఖానల నిర్వహకులు అవసరం లేకున్నా శాస్త్ర చికిత్సలు చేస్తూ రోగులను దగా చేస్తున్నారు. నిర్వహణ వ్యయం భారీగా పెరిగిపోవడంతో ప్రైవేట్ దవాఖాన యజమానులు సామాన్య ప్రజలతో ఆటలాడుతున్నారు. నిర్వహణ వ్యయం తట్టుకోవడానికి ప్రైవేట్ దవాఖాలను డయాగ్నోస్టిక్ కేంద్రాలు నైతికి విలువలు పాటించడం లేదు. దీంతో మొత్తం వైద్య వ్యవస్థకే చెడ్డపేరు వస్తున్నది. గుండెకు సంబంధించిన సమస్య వస్తే అవసరం లేకుండానే బైపాస్ సర్జరీలు చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. అవసరం ఉన్నా లేకున్నా వైద్య పరీక్షలు చేస్తూ డబ్బులు గుంజుతున్నారు. ఈ తరహా కేసులు నమోదవుతున్న సంఖ్య ఏడాదికేడాది పెరుగుతూనే ఉంది. ప్రశ్నించేవారు లేకపోవడంతో ప్రైవేట్ దవాఖానలది ఇష్టారాజ్యంగా మారింది. అవసరం లేకున్నా ఆపరేషన్ తీరుపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు అందుతున్నాయి. దవాఖానల నియంత్రణ పర్యవేక్షణ ఉద్ధేశించిన క్లినికల్ ఎస్టాబ్లిస్‌మెంట్ (రిజిస్ట్రేషన్, రెగ్యులేషన్) చట్టం అమలు చేయడం కోసం ప్రభుత్వం కసరత్తులు చేస్తున్నది. త్వరలోనే ప్రైవేట్ యాజమాన్యలతో సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఈ చట్టం అమలులోకి వస్తే అవకతవకలకు పాల్పడే దవాఖానలపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. జాతీయ స్థాయిలో ఉన్న క్లినికల్ ఎస్టాబ్లిస్‌మెంట్ చట్టం 2010ను రాష్ట్రానికి వర్తింపజేస్తూ గత అసెంబ్లీ సమావేశంలో బిల్లును ఆమోదింపజేయడం జరిగింది. చట్టం రూపం దాల్చి రోగులకు నిర్దిష్ఠ ప్రమాణాల మేరకు వైద్యం, వసతులు సేవలు, అందించాల్సి ఉంటుంది. ప్రైవేట్ దవాఖానలు రోగులకు విధించే బిల్లులపై పరిమితులు పాటించాల్సి ఉంటుంది. ప్రస్తుతం దవాఖానలో వైద్యంతో పాటుగా ఫీజుల విషయంలోను నిర్దిష్ట మార్గదర్శకాలు లేవు. ఒకే రకమైన చికిత్స, ఆపరేషన్‌లకు వేరు వేరు దవాఖానల్లో వేరు వేరు గుంజుతున్నారు. ఈ బిల్లులపై ప్రభుత్వానికి నియంత్రణ, పర్యవేక్షణ అధికారాలు లేవు. దీంతో ప్రైవేట్ దవాఖానలు రోగుల నుంచి ఫీజులు ఇష్టారీతిలో వసూళ్లు చేస్తున్నారు. ప్రసూతికి వచ్చిన వారికి డాక్టర్లు సాధారణ ప్రసవాల కంటే సిజరియన్ల ద్వారానే కాన్పులు చేస్తున్నారు. దీనివల్ల ప్రైవేట్ దవాఖాల వారు వారితో సిజరియన్‌కు పెద్ద మొత్తంలో డబ్బులు వసూళ్లు చేస్తున్నారు. తద్వారా భారీ ఫీజులు చెల్లించడంతో పాటు సదరు మహిళ ఆరోగ్యం కూడా దెబ్బతీనే పరిస్థితి నెలకొంటుంది. దీనికి తోడు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న డయాగ్నోస్టిక్ సెంటర్లను అనుమతి లేకుండానే నడిపిస్తున్నారు. వాటిని ప్రమాణాల మేరకు నిర్వహించడం లేదు. కొత్త చట్టం అమలులోకి వస్తే ఈ పరిస్థితుల్లో కొంత మార్పు వచ్చే అవకాశం ఉంది. చట్టం అమలులోకి వచ్చిన తర్వాత రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక కౌన్సిల్ ఏర్పాటు చేస్తారు. ఈ కౌన్సిల్ ద్వారా ప్రైవేట్ దవాఖానల్లో, వైద్య సేవలను పర్యవేక్షిస్తారు. ఫీజులను క్రమద్ధీకరిస్తారు. ఇందుకు టీజీహెచ్‌ఎస్, ఆరోగ్య శ్రీ ప్యాకేజీల ధరలను ప్రమాణికంగా తీసుకుంటారు. రాష్ట్రంలోని అన్ని దవాఖానలు, డయాగ్నోస్టిక్, నర్సింగ్‌హోంలు ఈ కౌన్సిల్ పరిధిలోకి వస్తాయి. ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న దవాఖానల వివరాలను ఆన్‌లైన్‌లో ఉంచుతారు. అవసరమైతే ఆయా దవాఖానలను అధికారులు తనిఖీలు నిర్వహించి ప్రమాణాలను ధ్రువీకరించుకుంటారు. నిర్దిష్ట ప్రమాణాలను పాటించకుంటే చర్యలు తీసుకుంటారు. ఏ వైద్యసేవలనైనా తనిఖీలు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. ఎక్కువ బిల్లులు వసూళ్లు చేస్తున్నట్లు ఫిర్యాదులొస్తే తనిఖీలు చేసి ఆ దవాఖానపై చర్యలు తీసుకుంటారు. అవసరం లేకున్నా శస్త్ర చికత్సలు నిరూపణ అయితే అట్టి దవాఖాన డాక్టర్లపై చర్యలు తీసుకుంటారు. ఆయా దవాఖానలో ఎంతమందికి ఏ వైద్య సేవలు అందించారనే సమాచరం కూడా ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో ఉంచాలి. దవాఖానలో మౌలిక సదుపాయాలు, రోగికి అవసరమైన ఇతర సదుపాయాలు సమకూర్చాలి. ఈ విషయంలో ప్రమాణాలను పాటించని దవాఖానలపై నేరుగా చర్యలను తీసుకునే అధికారం ప్రభుత్వనికి ఉంటుంది. కొత్త చట్టం అమల్లోకి రావడానికి ముందు ప్రైవేట్ యాజమాన్యాలతో ప్రత్యేకంగా చర్చించాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఏది ఏమైనా క్లినికల్ ఎస్టాబ్లిస్‌మెంట్ త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు. జిల్లా కేంద్రంతో పాటుగా జిల్లాలో జడ్చర్ల, నారాయణపేట, కోస్గి, దేవరకద్రలలో ప్రైవేట్ దవాఖానలు ఎక్కువగా ఉన్నాయి.

ఉదా: $A = \{1, 2, 3, 4\}$, n = 3

A ఉపసమితుల సంఖ్య $= \{\emptyset, \{1\}, \{2\}, \{3\}, \{1, 2\}, \{2, 3\}, \{1, 3\}, \{1, 2, 3\}\}$

A శూన్యేతర ఉపసమితుల సంఖ్య $= 2^n - 1 = 2^3 - 1 = 7$

A క్రమోప సమితుల సంఖ్య $= 2^n - 1 = 2^3 - 1 = 7$

A శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య $= 2^n - 2 = 2^3 - 2 = 6$

8. ఘాత సమితి

A అనే సమితి ఉపసమితులు మూలకాలుగా కలిగిన సమితిని A ఘాత సమితి అంటారు. దీనిని P(A)తో సూచిస్తారు.

ఉదా:

$A = \{1, 2\}$

ఉపసమితుల సంఖ్య $= \{\emptyset, \{1\}, \{2\}, \{1, 2\}\}$

$P(A) = \{\emptyset, \{1\}, \{2\}, \{1, 2\}$,

గమనిక: $n(A) = x$ అయితే $[n(P(A))] = 2^x$

ఉదా:

$n(A) = 2$ అయితే $[n(P(A))] = 2^2 = 4$

ఉపసమితుల సంఖ్య అన్నా, ఘాత సమితుల సంఖ్య అన్నా ఒకటే.

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత

తుల్యసమితులు అన్ని సమ సమితులేనా?

సమితులు-సంబంధాలు

- సమితులు అనే భావనను అభివృద్ధిపరిచిన జర్మన్ శాస్త్రవేత్త 'జార్జ్ కాంటర్'.
- జార్జ్‌కాంటర్‌ను 'సమితి శాస్త్ర పితామహుడు' అంటారు.

సమితి

సునిర్వచిత వస్తువుల సముదాయాన్ని సమితి అంటారు. ఇక్కడ వస్తువులు అంటే అంకెలు, అక్షరాలు, వ్యక్తులు కావచ్చు.

- సమితిలోని వస్తువులను 'కామా'లతో వేరుపరుస్తూ { } అనే కుండలీకరణం మధ్యలో ఉంచాలి.
- సమితులను సూచించడానికి సాధారణంగా A, B, C మొదలైన గుర్తులను ఉపయోగించాలి.

గమనిక: ఒక సమితిలో ఒక వస్తువు ఒకటి కంటే ఎక్కువ సార్లు పునరావృతమైతే అట్టి వస్తువులను ఒకేసారి గుణించాలి.

ఉదా:

$A = \{2, 4, 6, 8\}$

$K = \{a, e, i, o, u\}$

R= {O.Uలో పనిచేసే గణితశాస్త్ర అధ్యాపకులు}

1. కింది వాటిలో ఏది సమితి?

ఎ. ఒక తరగతిగదిలోని తెలివైన విద్యార్థులు

బి. కొన్ని వాస్తవ సంఖ్యలు

సి. ఇండియాలోని అందమైన యువకులు

డి. తెలంగాణ గుండా ప్రవహిస్తున్న నదులు

సమాధానం: డి

సమితులలో రకాలు (రూపాన్ని బట్టి)

1. జాబితా రూపం/రోస్టర్ రూపం

- సమితులలోని మూలకాలను ',' లతో వేరుపరుస్తూ { , } అనే కుండలీకరణం మధ్యలో ఉంచుతారు.

ఉదా:

ఆంగ్ల భాషలోని అచ్చుల సమితిని జాబితా రూపంలో కింది విధంగా రాయవచ్చు.

$A = \{a, e, i, o, u\}$ – జాబితా రూపం/ రోస్టర్ రూపం

$N = \{1, 2, 3, 4, ...\}$ – జాబితా రూపం

2. లాక్షణిక రూపం/ నిర్మాణ రూపం

- సమితిలోని మూలకాల మధ్యగల సామాన్య ధర్మం ఆధారంగా రాయడం జరుగుతుంది.

ఉదా:

$A = \{a, e, i, o, u\}$ – జాబితా రూపం

A= {x/x అనేది ఆంగ్ల భాషలోని అచ్చు} – లాక్షణికరూపం

$N = \{1, 2, 3, 4, ...\}$

N= {x/xఅనేది ఒక సహజ సంఖ్య}

సంకేతాలు:

- ε అనే గుర్తును 'చెందును' (belongs to) అనే అర్థాన్ని సూచించుటకు వాడుతారు.
- $\notin$ అనే గుర్తును 'చెందదు' అనే అర్థాన్ని సూచించడానికి వాడుతారు.

ఉదా: $X = \{1,2,3,4,5\}$

3 అనే మూలకం X అనే సమితిలో ఉంది. దీనిని గుర్తుపరంగా $3\varepsilon X$ గా రాస్తాం.

3 అనే మూలకం X అనే సమితిలో లేదు. కాబట్టి దీనిని గుర్తు పరంగా $6\notin X$ గా రాస్తాం.

సమితులలో రకాలు – (మూలకాలను బట్టి)

1. పరిమిత సమితి

- ఒక సమితిలోని మూలకాల సంఖ్య పరిమితమైతే దానిని పరిమిత సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది పరిమిత సమితి?

ఎ. $A= \{x/x\varepsilon Z, x^2 < 30\}$



బి. $K= \{x/x\varepsilon R, x^2 =1\}$

సి. $R= \{x/x\varepsilon N, x+1=2\}$

డి. పైవన్నీ

సమాధానం: డి

2. అపరిమిత సమితి

- ఒక సమితిలోని మూలకాల సంఖ్య అపరిమితమైతే ఆ సమితిని అపరిమిత సమితి అంటారు.

ఉదా:

$N =\{1,2,3,4, ...\}$

$Z = \{.......-3, -2, -1, 0, 1, 2, 3, ...\}$

$W = \{0, 1, 2, 3, ...\}$

3. శూన్య సమితి

- మూలకాలు లేని సమితిని శూన్య సమితి అంటారు. దీనిని $\emptyset$, { } లతో సూచిస్తారు.

ఉదా:

1. కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?

ఎ. $\{\emptyset\}$ బి. $\{0\}$ సి. $\emptyset$ డి. పైవన్నీ

2. కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?

ఎ. A = {పదవ తరగతి ఫెయిలై ఇంటర్ చదివే విద్యార్థులు}

బి. K = {బాలికల కళాశాలలో చదివే బాలురుల సముదాయం}

సి. $R= \{x/x \varepsilon N, x+2=2\}$

డి. పైవన్నీ

సమాధానాలు: 1-డి, 2-డి

కొన్ని ప్రత్యేక సమితులు

1. ఏక మూలక సమితి

- ఒక సమితిలో ఒకే ఒక మూలకం ఉన్న అట్టి సమితిని ఏక మూలక సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది ఏక మూలక సమితి.

ఎ. A = {భారతదేశ మహిళా రాష్ట్రపతుల సముదాయం} లేదా {ప్రతిభాపాటిల్}

బి. K = {సరి ప్రధాన సంఖ్యల సముదాయం} లేదా {0}

సి. $R= \{x/x \varepsilon N, x^2=4\}$

డి. పైవన్నీ

సమాధానం:డి

2. విశ్వసమితి

- ఒక ప్రత్యేక సందర్భంలో మూలకాలన్నింటిని కలిగిన సమితిని విశ్వసమితి అంటారు. దీనిని Ω లేదా μ లతో సూచిస్తారు.

ఉదా: μ= {10లోపు ప్రధాన సంఖ్యలను కలిగిన సమితి}

A = {2} = {సరిప్రధాన సంఖ్యల సమితి}

3. సమ సమితులు

- A సమితిలోని మూలకాలన్నీ B సమితిలో ఉంటూ, B సమితిలోని మూలకాలన్నీ A సమితిలో ఉంటే A, Bలను సమ సమితులు అంటారు.

A, Bలు సమ సమితులైతే A=B అని రాస్తారు.

ఉదా–1:

A= {x/x అనేది follow అనే మాటలోని అక్షరం}

B= {x/x అనేది wolf అనే మాటలోని అక్షరం}

C= {f,o,w,l} లలో సమసమితులు [c]

వివరణ

- జాబితారూపం $A = \{f, o, l, w\}$
- జాబితారూపం $B = \{w, o, l, f\}$
- జాబితారూపం $C = \{f,o,w,l\}$

A = B = C లు సమ సమితులు అవుతాయి.

ఉదా–2:

$E = \{a, e, i, o, u\}$

F = {ఆంగ్లభాషలోని అచ్చులు}

వివరణ

$E = \{a, e, i, o, u\}$, $F = \{a, e, i, o, u\}$

E=F లు సమ సమితులు.

సమితుల కార్డినల్ సంఖ్య

- ఒక సమితిలోని మూలకాల సంఖ్యను ఆ సమితి కార్డినల్ సంఖ్య అంటారు.
- A సమితిలోని మూలకాల సంఖ్యను n(A)తో సూచిస్తారు.

ఉదా: $A = \{1, 2, 3, 4\}$ అయితే $n(A) = 4$

1. $K = \{1, 2, 2, 3, 3, 4\}$ అయితే $n(A) = ?$

సమాధానం: $K = \{1, 2, 3, 4\}$ = $n(A) = 4$

2. $R= \{x/x\ \varepsilon\ mathematics\}$ అయితే $n(A) = 8$

ప్రశ్నలు

1. $n(\emptyset)$ =

ఎ. 0 బి. 1 సి. $\emptyset$ డి. చెప్పలేం

సమాధానం: ఎ

2. $V= \{X/X\ \varepsilon Q, 0<X<2\}$ అయితే $n(V) = ?$

సమాధానం: $n(V) = \infty$

Reason: రెండు అకరణీయ సంఖ్యల మధ్య అనంతమైన అకరణీయ సంఖ్యలు ఉంటాయి.

ప్రశ్నలు

1. $B = \{X/X\ \varepsilon N, X+4 = 2\}$ అయితే $n(B)$ =

ఎ. 1 బి. 0 సి. $\emptyset$ డి. చెప్పలేం

సమాధానం: బి

వివరణ

$x+4 = 4$ $N = \{1, 2, 3, ...\}$

$0+4 = 4$ but $0 \notin N$

$n(B) = 0$

2. $C = \{X/X\ \varepsilon W, X+4 = 4\}$ అయితే $n(C)$ =

ఎ. 1 బి. 0 సి. $\emptyset$ డి. చెప్పలేం

సమాధానం: ఎ

వివరణ

$x+4 = 4$

$0+4 = 4$ so that $0\varepsilon N$

$w = \{0, 1, 2, 3 ....\}$

$n(c) = 1$

3. $F = \{X/X\ \varepsilon IR, X2 = 1\}$ అయితే $n(F)$ =

ఎ. 1 బి. 2 సి. 0 డి. ∞

సమాధానం: బి

వివరణ

$F = \{x/x\ \varepsilon IR, x2 = 1\}$ – లాక్షణిక రూపం

$1\varepsilon IR$, $12 = 1$; $-1\varepsilon IR$, $(-1)2 = 1$

$F = \{1, -1\}$

$n(F) = 2$

4. తుల్య సమితులు

- A, B అనే రెండు పరిమిత సమితులలో మూలకాల సంఖ్య సమానమైతే వాటిని తుల్య సమితులు అంటారు.

బీవీ రమణ
డైరెక్టర్
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
తాండూరు, వికారాబాద్
9441022571



- అంటే A, B ల మధ్య అన్వేక సాదృశ్యం ఉండాలి.
- A, B లు తుల్య సమితులైతే గుర్తు పరంగా A<———>B లేదా (A~B) తో సూచిస్తారు.

ఉదా: $A = \{1, 2, 3, 4\}$, $B = \{a,b,c,d\}$ అయితే $n(A)=4$, $n(B) = 4$

- $n(A)= n(B)$
- కావున A, Bలు తుల్య సమితులు.

A<———>B

గమనిక:

- సమ సమితులన్నీ తుల్య సమితులు. కానీ తుల్యసమితులు సమ సమితులు కానవసరం లేదు.

5. ఉప సమితి

- B సమితిలో ఉన్న ప్రతి మూలకం A సమితిలో ఉంటే B అనేది Aకు ఉపసమితి అవుతుంది.
- దీనిని గుర్తు పరంగా $B\subset A$

ఉదా:

1. $A = \{1, 2, 3, 4,5, 6\}$, $B = \{2, 4, 6\}$

$B\subset A$ అవుతుంది.

2. $B = \{2, 4, 6\}$, $B = \{2, 4, 6\}$

$B\subset A$

గమనిక:

1. ప్రతి సమితి దానికదే ఉప సమితి.

$A\subset A$ (పరావర్తన ధర్మం)

2. శూన్య సమితి ప్రతి సమితికి ఉపసమితి.

6. క్రమోప సమితి

- $B\subset A$, $B\neq A$ అయితే Bను Aకు క్రమోప సమితి అంటారు.

ఉదా:

$A = \{1, 2, 3, 4,5, 6\}$, $B = \{1, 3, 5\}$

$B\subset A$, $B\neq A$

7. ఉన్నత సమితి

- B సమితి Aకు క్రమోపసమితి అయితే A సమితిని Bకి ఉన్నత సమితి అంటారు. దీనిని గుర్తుపరంగా $A\supset B$ అని రాస్తారు.

ఉదా:

1. $A = \{1, 2, 3, 4\}$, $B = \{1, 2, 3\}$

$B\supset A$, $B\neq A$

B, Aకు క్రమోప సమితి.

A, Bకు ఉన్నత సమితి. $A\supset B$

2. $A = \{1, 2, 3, 4\}$, $B = \{1, 2, 3, 4\}$

$B\subset A$, $B=A$

B, Aకు క్రమోప సమితి కాదు, ఉన్నత సమితి కాదు.

గమనిక:

1. $A\subset B$, $B\subset A$ అయితే A=B అవుతుంది. దీనినే ప్రతిసౌష్టవ ధర్మం అంటారు.

2. $A\subset B$, $B\subset C$ అయితే $A\subset C$ అవుతుంది. దీనిని సంక్రమణ ధర్మం అంటారు.

3. A సమితిలోని మూలకాల సంఖ్య n అయితే.

i. ఉపసమితుల సంఖ్య $=2^n$

ii. శూన్యేతర ఉపసమితుల సంఖ్య $= 2^n-1$

iii. క్రమోప సమితుల సంఖ్య $= 2^n-1$

iv. శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య $= 2^n-2$

మహబూబ్‌నగర్

ntnews.com ntmbnr.com

ప్రగతి దిశగా ముందుకెళ్దాం

- అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ పాలమూరుగా మార్చుదాం
- అభివృద్ధి పనుల్లో అందరూ భాగస్వాములు కావాలి
- పలు సంఘాల క్యాలెండర్ల ఆవిష్కరణలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్



క్రైస్తవ సోదరులతో కలిసి నూతన సంవత్సర కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : కొత్త సంవత్సరంలో నూతనోత్తేజంతో ప్రగతి దిశగా ముందుకు సాగుదామని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలు సంఘాల క్యాలెండర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అదేవిధంగా పలు శాఖల అధికారులు, సంఘాల నాయకులు ఎమ్మెల్యేకు పూలబొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలమూరు నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధిపర్చేందుకు సమష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ పాలమూరు అనే స్థాయికి తీసుకెళ్తామని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం సరికొత్త ఆలోచనా విధానాలను అమలు చేస్తున్నదని వివరించారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అభివృద్ధి పనులకు అందరూ సహకరించాలని కోరారు. అనంతరం క్రిస్టియన్ ఎంప్లాయీస్ అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించి నూతన సంవత్సరం కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో క్రిస్టియన్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, కార్యదర్శులు సల్మాన్‌రాజు, ప్రదీప్‌కుమార్, అరుణ్ జాన్‌సన్, మోసెస్, స్టీఫెన్, పాల్ సుధాకర్, టీటస్ పాల్, ఏపీ.మోసెస్ ఉన్నారు. అదేవిధంగా నాయీ మిత్రమండలి క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ అశ్విని చంద్రశేఖర్, అయ్యప్ప, జయరాములు, గంగాధర్, అశోక్‌కుమార్ ఉన్నారు. అదేవిధంగా పట్టణ పద్మశాలి సంఘం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించగా, ఆ సంఘం అధ్యక్షుడు అనంతరాములు, బాలరాజు, ఎం.ప్రభాకర్, బాల్‌రాజు, లక్ష్మీకాంత్, రాంమోహన్, అంజమ్మ, రామేశ్వరి పాల్గొన్నారు. అనంతరం పద్మశాలీ ఉద్యోగ సంఘం (సెంట్రల్ యూనియన్) నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించగా, సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, బాలరాజు, యాదగిరి, సత్యనారాయణ, లక్ష్మీకాంత్, ప్రభాకర్ పాల్గొన్నారు.



నాయీ మిత్రమండలి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే



పట్టణ పద్మశాలీ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోండి

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : విద్యార్థులకు అందజేయనున్న ఉపకార వేతనాలకు సంబంధించి ఈ-పాస్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ ఆధికారి ఒక ప్రకటనలో తెలిపారు. 2017-18 సంవత్సరానికి సంబంధించి రెన్యువల్, నూతనంగా ఉపకార వేతనాల మంజూరు కోసం రిజిస్ట్రేషన్‌లను ఆన్‌లైన్ ద్వారా చేసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న 2014-15, 2015-16, 2016-17 అర్హత కల్గిన విద్యార్థుల వివరాలను పరిగణలోకి తీసుకుని దరఖాస్తులు చేయాలని పేర్కొన్నారు. సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులచే దరఖాస్తు, రెన్యువల్ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్‌గా కమరుద్దీన్ నియామకం హర్షణీయం

స్టేషన్ మహబూబ్‌నగర్ : రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్‌గా ఆల్‌మేవా రాష్ట్ర చైర్మన్ కమరుద్దీన్‌ను నియమించడం హర్షణీయమని ఆల్‌మేవా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇష్రత్‌అలీ, మహ్మద్ అయూబ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. మైనార్టీల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని కమరుద్దీన్‌కు విజ్ఞప్తి చేశారు. అతడి నియామకానికి చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

మహబూబ్‌నగర్ క్లాక్‌టవర్ : ఈనెల 6, 7న జరిగే నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లో విజయ్‌కుమార్ టూరిజం భవన్‌లో జరిగే ఎమ్మార్పీఎస్(టీఎస్) రాజకీయ శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెపోగు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు జంబులయ్య కోరారు. గురువారం ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాజకీయ శిక్షణా తరగతులు ఎమ్మార్పీస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాతాకుల భాస్కర్, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్, జాతీయ ప్రధాన కార్యదర్శి మేడి సాయన్న ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. రాజకీయాల్లో రాణించేందుకు పాటించాల్సిన మెళకువలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు ముఖ్య అతిథులుగా ప్రజా యుద్ధనౌక గద్దర్, ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ, గురుకుల పాఠశాలల కార్యదర్శి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, ప్రముఖ కవి శ్రీనివాస్, చిరంజీవి హాజరవుతారని, జిల్లాలోని ఎమ్మార్పీఎస్‌టీఎస్ కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : పరిసర ప్రాంతాలతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటిస్తేనే సంపూర్ణ ఆరోగ్యంతో జీవనం గడుపుతామని టీడీ గుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని టీడీ గుట్ట పాఠశాలలో గత మూడు రోజులుగా రాష్ట్రీయ బాల స్వస్తియ (ఆర్‌బీఎస్‌కే) ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యార్థులు పూర్తిస్థాయిలో తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలతోపాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. విద్యార్థులు వ్యాధుల నివారణ కోసం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ శ్యాంరెడ్డి, డాక్టర్ వనజ, ఏఎన్‌ఎంలు, ఎండీ ఖలీమ్, సంతోష్‌కుమార్, రాములు, ఎల్లప్ప తదితరులు ఉన్నారు.

రవాణా వాహనాలకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీటీసీ మమతా ప్రసాద్

మహబూబ్‌నగర్ క్రైం : పర్మిట్ ఉన్న ప్రతి రవాణా వాహన యజమానులు లేబర్ డిపార్ట్‌మెంట్‌లో రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేసుకోవాలని డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మమతా ప్రసాద్ సూచించారు. గురువారం డీటీవో కార్యాలయంలో మోటర్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యాక్ట్ గురించి ఆర్టీవో, లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీటీసీ మాట్లాడుతూ పర్మిట్ ఉన్న వాహన యజమానులు లేబర్ డిపార్ట్‌మెంట్‌లో రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేసుకోకపోతే ఆర్టీఏకు సంబంధించిన ట్యాక్స్ టోకెన్లు మీ సేవ కేంద్రాల్లో జారీ చేయడం కుదరదన్నారు. అదేవిధంగా పర్మిట్, రెన్యువల్, ఎఫ్‌సీ రెన్యువల్‌కు వచ్చినా హైర్ పర్చేస్ అగ్రిమెంట్, ట్యాక్సీవేషన్‌కు డూప్లికేట్ ఆర్‌సీ, డూప్లికేట్ పర్మిట్ అనుమతించబడదన్నారు. ట్యాక్స్ కట్టకుండా వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో వనపర్తి ఎంవీఐ నరేంద్రనాయీ, మహబూబ్‌నగర్ ఏఎంవీఐ నరేష్, పెబ్బేరు ఏఎంవీఐ సతీష్, కల్వకుర్తి ఏఎంవీఐ అనూప్‌రెడ్డి, మహబూబ్‌నగర్ కార్మిక శాఖ అధికారులు అబ్దుల్ సయీద్, షఫియొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు టీకా వేయించాలి



టీకా వేస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్ వ్యవసాయం : తెలంగాణ ప్రభుత్వం పశు సంపద పెంచేందుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా పశువులకు ఉచితంగా టీకాలను పంపిణీ చేస్తున్నదని, ప్రతి పశువుకు టీకాలు వేయించి వ్యాధుల బారి నుంచి కాపాడుకోవాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి గంధం దుర్గయ్య తెలిపారు. గురువారం జిల్లాలోని పలు గ్రామాల్లో పశువులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని పరిశీలించిన అనంతరం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో 3.12 లక్షల పశువులు ఉన్నాయని, ఇందుకు సరిపడు మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. పశు వైద్యులను 65 బృందాలుగా ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే 35 శాతం పశువులకు ఉచిత టీకాలు వేశామన్నారు. ఈనెల 13 వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో పశువులకు ఉచిత టీకాలు వేయనున్నట్లు తెలిపారు. గాలికుంటు వ్యాధి పశువులకు సోకకుండా ముందుజాగ్రత్తగా టీకాలు వేయించాలన్నారు. ఈ టీకాలతో పశువులు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. ఇటీవల విడతల వారీగా పంపిణీ చేసిన గొర్రెలు ఆరోగ్యంగా ఉన్నాయని, కొన్నిచోట్ల పలువురి తప్పిదాల వల్ల చిన్నపాటి లోపాలు జరిగాయని ఆయన తెలిపారు.

అందరి సహకారంతో అభివృద్ధి చేస్తా

- మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ రాంచందర్



ఇన్‌చార్జి కమిషనర్ రాంచందర్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ : అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో పురపాలిక అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ రాంచందర్ నాయక్ అన్నారు. కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన గురువారం తన ఛాంబర్‌లో 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడారు. కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టడం సమస్యగా భావించనన్నారు. మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. జిల్లా కలెక్టర్ ఎంతో నమ్మకంగా అప్పగించిన బాధ్యతలను అంతే బాధ్యతాయుతంగా నిర్వహిస్తానని తెలిపారు.మున్సిపల్ గైడ్‌లైన్స్ ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రధానంగా తాగునీటి సమస్యను తీర్చేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పారిశుధ్య పనులపై పర్యవేక్షణ చేస్తూ పాలమూరు పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు సిబ్బంది సహకారం తీసుకుంటానని తెలిపారు. ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, చైర్‌పర్సన్ రాధాఅమర్, అన్ని పార్టీల కౌన్సిలర్ల సహకారం తీసుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా చూస్తామన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : జిల్లా ఎరుకల ఉద్యోగుల సంఘం టేబుల్ క్యాలెండర్‌ను గురువారం జడ్పీ సీఈవో కొమురయ్య తన ఛాంబర్‌లో అవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శి పర్వతాలు, కోశాధికారి భీమయ్య, లాల్‌కోట శ్రీనివాస్, ఆర్.రాములు, రమణయ్య, వెంకటస్వామి, హన్మంతు, శేఖర్, వెంకటేష్ తదితరులు ఉన్నారు. అలాగే, తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను డీఈవో సోమిరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోవిందనాయక్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రఘు చౌహాన్, సూర్యానాయక్, దశరథ్‌నాయక్, లావణ్య, రాజునాయక్, మోహన్, బాలునాయక్, హీరాలాల్, శ్రీనివాస్, గంగ్యానాయక్ తదితరులు ఉన్నారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం- ఏ/సి, ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 6.00, 9.15PM
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మీ కాంప్లెక్స్- కొత్తపేట 11,15AM	గెలాక్సీ 70 ఎంఎం ఏ/సి- టోలిచౌకి 11.00AM
స్వప్న 35 ఎంఎం ఏ/సి- ఆబిడ్స్ 11,30 AM	రాఘవేంద్ర కాంప్లెక్స్- మల్కాజ్‌గిరి 11.15AM
శ్రీనివాస 70 ఎంఎం ఏ/సి- ఉప్పల్ 11.15 AM	

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30 AM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.50 AM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 5.30 PM

పరమేశ్వర్ 70 ఎంఎం ఏ/సి- షాద్‌నగర్	కృష్ణకళ 70 ఎంఎం ఏ/సి- జనగాం
తిరుమల 70 ఎంఎం ఏ/సి- నిర్మల్	శ్రీ కృష్ణ టాకీస్ 70 ఎంఎం ఏ/సి- సత్తుపల్లి
వెంకటేశ్వర 70 ఎంఎం ఏ/సి- మంచిర్యాల	శివశక్తి టాకీస్ 70 ఎంఎం ఏ/సి- తాండూర్
నర్తకి 70 ఎంఎం ఏ/సి- ఖమ్మం	

SRI VENKATESHWARA FILMS RELEASE

విజయవంతమైన 2వ వారం



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.30 PM, 9.45 PM
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శివపార్వతి 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30

జిపిఆర్-కూకట్‌పల్లి 4.20	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15
సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.35, 10.30	సినీప్లానెట్ - కొంపల్లి 1.30
M CUBE - అత్తాపూర్ 1.30	సినీటౌన్ - మియాపూర్ 9.15
	ఉషాప్రసాద్ - నిజామాబాద్ 4.30

ఆరాధన - తార్నాక 11.00, 2.00, 6.00, 9.00	జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
నర్తకి 70ఎంఎం- అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీనివాస 70ఎంఎం- ఉప్పల్ 2.00, 6.00, 9.00PM	జ్యోతి - ఐడిఏ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
	విజేత - బోరబండ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటసాయి - కీసర 11.00, 2.00, 6.00, 9.00
రుక్మిణి - పటాన్‌చెరువు 11.00, 2.00, 6.00, 9.00	శారద - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00

మరియు మీ అభిమాన థియేటర్లలలో.... ASIAN ENTERPRISES

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00	పివిఆర్ -పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM	సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM	సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM	రాధిక- కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM	పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM	టివోలి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM	సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM	M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM	బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM	విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM	తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM	బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM	జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM	మంత్రామాల్ -అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM	షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM			సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM	శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
			మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45	ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
				ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్
దేవి - జనగాం
రామకృష్ణ - షాద్‌నగర్
నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
సాయి డీలక్స్ -నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ- మాన్వి

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30		శ్రీదేవి- చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00	SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15	శ్రీ ప్రేమ- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	సూపర్- బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15		కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15	సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	విమల్- బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15	వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00	అంబ- మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

హరితహారం నర్సరీలకు..
సన్నద్ధం కావాలి

- **ఇంటింటికీ మరుగుదొడ్డి నిర్మించుకునే లబ్ధిదారులకు అవగాహన**
- **ఉపాధిహామీ పనుల ప్రణాళికలు తయారు చేయండి**
- **మహిళా సంఘాల రుణాలు వేగవంతం చేయాలి**
- **అధికారుల సమీక్షలో ఎంపీడీవో నాగేంద్ర**



అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న ఎంపీడీవో నాగేంద్ర

అయిజ : 2018-19 ఏడాదిలో తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటేందుకు కావాల్సిన మొక్కల పెంపకానికి నర్సరీలను సిద్ధం చేయాలని ఈజీఎస్ సిబ్బందిని ఎంపీడీవో నాగేంద్ర కోరారు. గురువారం మండల పరిషత్ సమావేశం హాలులో ఆయన ఈజీఎస్, సెర్ప్, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, పీఎఫ్‌లతో సమీక్ష నిర్వహించారు. మండలానికి అవసరమయ్యే మొక్కలను మన నర్సరీలలో పలు రకాల మొక్కలను పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తెలంగాణకు హరితహారానికి మొక్కల కొరత రాకుండా, ముందస్తుగా మొక్కలను అధిక సంఖ్యలో పెంచేందుకు చర్యలు చేపట్టాలని ఈజీఎస్ సిబ్బందిని ఆదేశించారు. అలాగే ప్రస్తుతం వ్యవసాయ పనులు తగ్గుతున్న క్రమంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తి ఉపాధి హామీలో పని కల్పించాలన్నారు. అందుకోసం ప్రణాళికలు రూపొందించి పంచాయతీలలో ఆమోదం పొందాలన్నారు. మహిళా సంఘాల సమాఖ్యలు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించేందుకు అవగాహన కల్పించి, రికవరీ పెంచాలన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన మరుగుదొడ్లను ఈ నెల 26 నాటికి పూర్తి చేయడంతోపాటు అవసరమైన లబ్ధిదారులకు మరుగుదొడ్ల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపాలన్నారు. సిబ్బంది ఎప్పటికప్పుడు దృష్టి సారించి పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంఈవో గిరిధర్, ఈవోపీఆర్‌డీ సురేష్, ఏపీఎం కోటేశ్వరి, ఏపీవో చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరుగుపందెంలో ప్రతిభ చాటిన విద్యార్థి



పరుగు పందెంలో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

వడ్డేపల్లి : మండల కేంద్రంలోని శాంతినగర్‌లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న హరికృష్ణ అనే విద్యార్థి కర్నూల్‌లో బుధవారం జరిగిన అథ్లెటిక్స్‌లో 100 మీ, 200 మీ, 400మీటర్ల పరుగు పందెంలో 100 మీటర్లను 12.30 సెకెండ్లలో పరుగెత్తి అర్హత సాధించాడు. ఈ నెల 9న జరిగే ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరులో జరిగే 100 మీటర్ల పరుగు పందెం ఉమ్మడి రాష్ట్రాల తరపున జరుగుతుందని ఎంఈవో నరసింహ తెలిపారు. అర్హత సాధించిన హరికృష్ణ , పీఈటీ శ్రీనును ఉపాధ్యాయులు హరుణ్ రషీద్, జనార్ధన్, దావీదు, ఊషన్న , సీఆర్‌పీలు నాగేష్, మల్లేష్‌లు అభినందించారు.

ఈ - పాస్ మిషన్ల ద్వారా..
రేషన్ సరుకుల పంపిణీ

అయిజ : రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన ఈ-పాస్ యంత్రాల ద్వారా రేషన్ సరుకులను పంపిణీ చేస్తున్నట్లు తహసీల్దార్ యాదగిరి తెలిపారు. గురువారం అయిజ నగరపంచాయతీలో ఈ-పాస్ మిషన్ ద్వారా లబ్దిదారులకు రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని తహసీల్దార్ ప్రారంభించారు. ఇక మీదట ఆహార భద్రత కార్డులో ఉన్న లబ్దిదారులలో ఒకరు వేలి ముద్ర వేసి రేషన్ సరుకులను పొందాల్సి ఉంటుందని తహసీల్దార్ పేర్కొన్నారు. లబ్దిదారులు ఆహార భద్రతకార్డుతోపాటు ఆధార్‌ను విధిగా రేషన్ దుకాణానికి విధిగా తీసుకురావాలని సూచించారు.

అధికారుల సూచనలతో
పంటలకు కాపాడుకోండి

అడ్డాకుల: మండలంలోని వివిధ గ్రామాల రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి చీడపీడల నుంచి పంటలను కాపాడుకోవాలని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రామకృష్ణ, అడ్డాకుల వ్యవసాయ అధికారి శ్రీనివాసులు తెలిపారు. గురువారం మండలంలోని పెద్ద మున్గాల్ చేడ్ గ్రామంలో ఏరువాక కేంద్రం (డాట్ సెంటర్), మండల వ్యవసాయ శాఖ సంయుక్తంగా గ్రామ విత్తనోత్పత్తి పథకం, నారుమడిలో చలితీవ్రత ప్రభావం అనే అంశాలపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేరుశనగలో కాండం కుళ్లు వైరస్, వేరుశనగ కాయలపై నల్లటి తెగుళ్లు వస్తాయని దీనిని కాళహస్తి మెలోడి రోగం అంటారని వారు వివరించారు. దీని నుంచి పంటను కాపాడుకోవటానికి రైతులు ఎసిఫేట్ 2గ్రాములు ఒక లీటర్‌కు, హెక్సకోనజల్ 2మి.మీటర్లు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని వారు సూచించారు.అనంతరం వేరుశనగ, వరి పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఏఈవోలు చక్రవర్తి, ప్రవీణ్‌కుమార్, రైతు సమన్వయ కమిటీ సభ్యులు సంజీవ రెడ్డి, చల్మారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులు సాగర్, రైతులు పాల్గొన్నారు.

జోగుళాంబ ఆలయానికి రూ.20 లక్షల ఆదాయం



వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

- **వాహన పార్కింగ్‌కు రూ.18.20లక్షలు**
- **బాత్‌రూంల నిర్వహణకు రూ.1.80 లక్షలు**
- **వేలం పాటలో ఆసక్తిగా ఆశావహులు**
- **గతం కంటే సుమారుగా రూ.5 లక్షలు ఎక్కువ**

అలంపూర్,నమస్తే తెలంగాణ : చారిత్రక పేరు ప్రఖ్యాతులు గాంచిన అలంపూరు బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాల సముదాయంలో గురువారం నిర్వహించిన వేలంలో ఆలయాలకు సుమారుగా రూ.20 లక్షల ఆదాయం సమకూరినట్టు దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శకుంతల, ఆలయ ఈవో గురురాజా, ఆలయ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డిలు తెలిపారు. ఆలయాలకు వచ్చే భక్తుల వాహన పార్కింగ్ ఒక సంవత్సరానికి సంబంధించిన వేలంలో మొత్తం ఏడుగురు సభ్యులు పోటీ పడగా వారిలో నాగరాజు అనే వ్యక్తి రూ.18,20,000లకు దక్కించుకున్నారు. గత సంవత్సరం రూ. 14,60,000 లు ఉండగా ఈ సారి రూ. 3,60,000లు అదనంగా వచ్చినట్లు తెలిపారు. అదే విధంగా బాతురూంల నిర్వహణ కోసం ఒక సంవత్సరానికి రమేష్ అనే వ్యక్తి రూ.1,80,000 లకు దక్కించుకున్నారు. గత ఏడాది రూ.85వేలు కాగా ఈ సంవత్సరం రూ.95 వేలు అదనంగా ఆదాయం వచ్చింది. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది చంద్రయ్యాచారి, రంగనాథ్, ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అలంపూరు జోగుళాంబ ఆలయం సమీపంలో పార్కింగ్ చేసిన వాహనాలు

సహస్ర కళశాభిషేకం

బిజినేపల్లి : ఈనెల 19నుంచి 21వరకు పాలెం వేంకటేశ్వరస్వామి దేవాలయంలో నిర్వహించే సహస్ర కళశాభిషేకంపై గురువారం సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఇక్కడ నిర్వహించే కార్యక్రమాలపై గ్రామ పెద్దలు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నర్సింహస్వామి, శ్రీనివాస్‌గౌడ్, వెంగల్‌రావు, గోపాల్‌రావు, గ్రామస్తులు ఉన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఈడీ

బిజినేపల్లి : మండలంలోని లింగసానిపల్లి యూపీఎస్ పాఠశాలను గురువారం రాష్ట్ర మానిటరింగ్ అధికారులు, ఈడీ మదుసూధన్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల మానిటరింగ్‌లో భాగంగా త్రీఆర్‌ఎస్, పుస్తకాల బరువు, సీసీఈ తదితర అంశాలను పరిశీలించడం జరిగిందన్నారు. సామార్థ్యాలు చేరుకోలేని పిల్లలకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. పాఠశాలలో వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులతో పాటు ఇతర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో రఘునందన్, కిషన్‌రావు, సుమతి, చలపతిరావు, శ్రీవాణి, రామకృష్ణ ఉన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

■ **ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్**

బిజినేపల్లి : పల్స్ పోలియోను విజయవంతం చేయాలని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్ అన్నారు. గురువారం మండలంలోని పాలెం గ్రామంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పల్స్ పోలియోపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని సూపర్‌వైజర్లకు ఈ శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 28న జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో 5 సంవత్సరాల్లోపు చిన్నారులకు ఏ ఒక్కరు కూడా తప్పిపోకుండా యాక్షన్ ప్లాన్‌తో ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సర్వే చేసి పిల్లల వివరాలు సేకరించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించి సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రాఘవేంద్ర, డిప్యూటీ డీఎంహెచ్‌వో వెంకటదాసు, రవిశంకర్, సాయినాథ్‌రెడ్డి, విద్యాసాగర్, శ్రీనివాసులు, కుమార్, వైద్య సిబ్బంది ఉన్నారు.



మాట్లాడుతున్న ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్

హత్యాయత్నం ఘటనలో ఏడేళ్ల జైలు శిక్ష

■ **రూ.5వేల చొప్పన జరిమానా**

నాగర్‌కర్నూల్ క్రైం : పొలం తగాదా విషయంలో ఓ వ్యక్తిపై దాడిచేసి హత్యాయత్నానికి ప్రయత్నించిన సంఘటనలో ఇద్దరు నిందితులకు సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్‌రెడ్డి ఏడేళ్ల జైలు శిక్ష, రూ.5వేల చొప్పున జరిమానా విధించారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. పెద్దకొత్తపల్లి మండలం కల్వకోలుకు చెందిన మార్క వెంకటస్వామి, మార్క రామకృష్ణ 2013లో అదే గ్రామానికి చెందిన చింతకుంట శేఖర్‌ను పొలం తగాదా విషయమై ఘర్షణపడి ఎద్దుల బండి గడగోయతో దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ విషయమై అప్పటి పెద్దకొత్తపల్లి ఎస్‌ఐ దశరథం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి పూర్తి వివరాలతో కోర్టులో సమర్పించారు. ఈ మేరకు గురువారం వారికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామ్మూర్తి 32మంది సాక్షులను ప్రవేశపెట్టి హత్యాయత్నం కేసును నిరూపించడంతో జడ్జి శ్రీనివాస్‌రెడ్డి నిందితులైన మార్క వెంకటస్వామి, మార్క రామకృష్ణకు ఏడేళ్ల జైలు శిక్ష, రూ.5వేల చొప్పున జరిమానాలు విధిస్తూ తీర్పు చెప్పినట్లు కోర్టు కానిస్టేబుల్ నాయక్ తెలిపారు.

మృతుడి కుటుంబాన్ని.. పరామర్శించిన ఎమ్మెల్యే మర్రి



తెలకపల్లి : మండలంలోని తాళ్లపల్లికి చెందిన మృతుడు పర్వతాలు కుటుంబాన్ని గురువారం సాయంత్రం ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి పరామర్శించారు. గత నెల 31న రోడ్డు ప్రమాదానికి గురై పర్వతాలు మృతి చెందగా.. గురువారం ఎమ్మెల్యే మర్రి మృతుడు పర్వతాలు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు హన్మంత్‌రావు, విండో చైర్మన్ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు పర్వతాలు, రాములు, టీఆర్‌ఎస్ నాయకులు రాజురెడ్డి తదితరులు ఉన్నారు.

చిట్టెం నర్సిరెడ్డి కృషితోనే..
ఉన్నత విద్య

- చిట్టెం నర్సిరెడ్డి కృషితోనే నారాయణపేటలో డిగ్రీ కళాశాల ఏర్పాటయ్యింది
- ఎమ్మెల్యేలు ఎస్ రాజేందర్‌రెడ్డి, చిట్టెం రాంమోహన్‌రెడ్డి
- ఎస్ఎల్‌డీసీ ప్రభుత్వ పరం చేస్తూ మంజూరైన జీవోను అందజేసిన ఎమ్మెల్యేలు





కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు ఎస్.రాజేందర్‌రెడ్డి, చిట్టెం రాంమోహన్‌రెడ్డి

నారాయణపేట, నమస్తే తెలంగాణ: దివంగత ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి కృషి ఫలితమే నారాయణపేట డివిజన్‌లో విద్యార్థులకు ఉన్నత విద్యలు అందుతున్నాయని నారాయణపేట, మక్తల్ ఎమ్మెల్యేలు ఎస్.రాజేందర్‌రెడ్డి, చిట్టెం రాంమోహన్‌రెడ్డిలు అన్నారు. చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో గురువారం సాయంత్రం జరిగిన అభినందనసభకు కళాశాల ప్రిన్సిపల్ డా.కె సత్యభాస్కర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నారాయణపేట, మక్తల్ ఎమ్మెల్యేలు, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయచంద్రకాంత్, కళాశాల యాజమాన్య కమిటీ సభ్యులు గన్‌శ్యాందాస్‌ధరక్, డా.పీ నర్సింహారెడ్డి, వార్డు కౌన్సిలర్ మారుతీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ 1984లో అప్పటి ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి కృషి చేయడం వల్లనే నారాయణపేటలో డిగ్రీ కళాశాల ఏర్పాటయ్యిందన్నారు. 8 ఎకరాల 13 గుంటల భూమిని సద్వినియోగం చేసుకుని కళాశాలను ముందుకు తీసుకపోవాలని కళాశాల ప్రభుత్వపరం కోసం కృషిచేసిన చిట్టెం రాంమోహన్‌రెడ్డికి అదేవిధంగా దివంగత చిట్టెం నర్సిరెడ్డి కళాశాల ప్రభుత్వపరం అంశం గొప్పదనం తనకు అందించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. కళాశాల ప్రభుత్వపరంతో చిట్టెం నర్సిరెడ్డి ఎక్కడ ఉన్నా ఆయన ఆత్మకు శాంతిచేకూరుతుందన్నారు. దీని వల్ల 34 సంవత్సరాల కాలంలో వేల మంది విద్యార్థులు గ్రాడ్యుయేట్ కావడం జరిగిందన్నారు. ఒక కళాశాల స్థాపించడం అంటే ఎంతో కష్టతరమని అలాంటిది ఎన్నో కష్టవ్యయాలకు ఎదుర్కొని కళాశాల స్థాపించి 34 సంవత్సరాలుగా ముందుకు తీసుకరావడం అభినందనీయమన్నారు. తాను 2014 ఎన్నికల్లో సూర్యలక్ష్మి డిగ్రీ కళాశాలను ప్రభుత్వపరం చేస్తాననీ మాట ఇచ్చానని, మాటను నిలెబెట్టుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మనం చేసే పని మంచికో చెడ్డకో ఒక్కసారి ఆలోచించాలన్నారు. కళాశాల ప్రభుత్వపరం విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుకు అదేవిధంగా రాష్ట్ర మంత్రులు తారకరామారావు, జూపల్లికృష్ణారావు, లక్ష్మారెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెల్పుతున్నారన్నారు. వాస్తవంగా ఇదివరకే కళాశాల ప్రభుత్వపరం అయ్యేది ఉండేదని కానీ కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఆలస్యం కావడం జరిగిందని ఏది ఏమైన బుధవారం రాత్రి 11 గంటల వరకు సచివాలయంలో ఉండి 11.04 నిమిషాలకు జీవో నెం.1 విడుదల కావడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి దివంగత చిట్టెం నర్సిరెడ్డి ఆశయాలు రెండు ఉండేవని అందులో ఒకటి భీమా ప్రాజెక్టు, రెండోవది ఎస్ఎస్‌డీసీ ప్రభుత్వపరం చేసేది దన్నారు. ముఖ్యమంత్రి కృషితో భీమా ప్రాజెక్టును పూర్తి చేసుకొని నేడు నాలుగు మండలాలకు సస్యశ్యామలం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. అదే సమయంలో జీవో నెం.1 ద్వారా సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాల ప్రభుత్వపరం చేస్తూ ఇకపై చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా నామకరణం చేస్తూ తన తండ్రి చేసిన కృషికి తాను ఎంతగానో గర్విస్తున్నానన్నారు. కళాశాల ప్రభుత్వపరం చేస్తూ జీవో విడుదల అయిన ఆనందంలో ఉండగా కొంతమంది కావాలని పనికట్టుకొని ఎలాగైన అడ్డుకోవాలనే ఉద్దేశంతో కళాశాలపై కేసు వేయడం జరిగిందన్నారు. అలాంటి వారికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. కళాశాలకు చెందిన ఆస్తులు ప్రతి లెక్కపత్రాలు కళాశాలలో ఉన్నాయని 24 గంటలు ఎప్పుడు వచ్చిన అందుబాటులో ఉంటాయని వచ్చి చూసుకోవాలన్నారు. కేవలం కమీషన్ల కోసమే కేసులు వేశారన్న విషయం అర్థమవుతుందన్నారు. కార్యక్రమంలో మక్తల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహాగౌడ్, పేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్రామారెడ్డి, నాయకులు హరినారాయణ్‌భట్టడ్, సరాఫ్ నాగరాజ్, కోట్ల రాజవర్ధన్‌రెడ్డి, కన్నజగదీష్, కే. నర్సింహారెడ్డి, వెంకట్రామిరెడ్డి, ఊట్కూరు మండల జడ్పీటీసీ సూర్యప్రకాష్‌రెడ్డి, కళాశాల అధ్యాపక బృందం శేఖర్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, శ్రీనివాసులు, రంగారెడ్డి, గోపాలక్రిష్ణ, లక్ష్మణాచారి, రవికుమార్ పాల్గొన్నారు.

సమైక్య రాష్ట్రంలో తీరని అన్యాయం

- రాష్ట్ర క్రీడల అథారిటీ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి

కోస్గి: సమైక్య రాష్ట్రంలో క్రీడాకారులకు ఆదరణలేక అవకాశాలు ఉన్నా గుర్తించే వారు లేక తీరని అన్యాయం జరిగిందని రాష్ట్ర క్రీడల అథారిటీ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మండల పరిధిలోని హకీంపేట గ్రామంలో శ్రీరాకమకొండ స్వామి వారి క్రికెట్ టొర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను కల్పిస్తుందని తెలిపారు. ఓ వైపు రాష్ట్రం సంక్షేమ పథకాలను అమలు చేస్తూ కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి వైపు దూసుకుపోతుంటే అందుకు తగ్గట్లుగా తెలంగాణ ప్రాంత పల్లెల యువత ముందుకు పోవడం లేదని అన్నారు. దేశం మొత్తం తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిపై దృష్టిని కేంద్రీకరించి పరిశీలిస్తుండగా అందుకు యువత తమ ఆలోచన భావాలను మరింత మెరుగు పరుచుకొని సామాజిక స్పృహతో ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలోని యువత క్రీడలపై మరింత మక్కువ పెంచుకొని ప్రతీ క్రీడలో తమ ప్రతిభను కనబర్చి రాణించాలని ఆయన కోరారు. తమ విద్యార్థి దశలో క్రీడలపై అత్యంత మక్కువ కనపర్చే వారమని తమలో ప్రతిభ ఉన్నా గుర్తించే నాధుడు లేక నిరుపయోగంగా మారామన్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు తెలంగాణ ఉద్యమంలో పాల్గొని పోరాటం చేస్తూ రాష్ట్రం సాధించాక రాష్ట్ర క్రీడల అథారిటీ చైర్మన్ పదవిని పొందానన్నారు. క్రీడలలో తమకు గుర్తింపు లేకున్నా మాలో ఉన్న తీవ్ర అసంతృప్తిని చైర్మన్ పదవితో సంతృప్తి పొందానన్నారు. ప్రభుత్వ అండతో ప్రతిభ గల క్రీడాకారులను తయారు చేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రాంతంలోని ఏ క్రీడాకారుడికి ఎక్కడా ఎలాంటి అన్యాయం చోటుచేసుకోకుండా ఉండేందుకు అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు.

తెలంగాణ ఉద్యమంలో నీ ఆచూకీ ఎక్కడ..?

ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి గత రెండు పర్యాయాలుగా ఇక్కడ ఎమ్మెల్యేగా పదవి అనుభవిస్తున్నావు ఈ హకీంపేట్ గ్రామ వెనకబాటు నీకు కనిపించలేదా? అంటూ చురకలు వేస్తూ ఎమ్మెల్యే రేవంత్‌పై విరుచుకుపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో నీ ఆచూకీ ఎక్కడో ఇక్కడి ప్రజలకు తెలియజేయాల్సి ఉందన్నారు. నీ మోతెపరి తనంతో ఇక్కడి ప్రజల ఓట్లు దండుకొని ఈ ప్రాంత అభివృద్ధిని దగా చేశావని ఆరోపించారు. ఇక నియోజకవర్గంలో నీ జిమ్మిక్కులు నడవవని వాటికి స్వస్తి పలికే రోజులు దగ్గర పడ్డావని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు శ్యాసం రామకృష్ణ, చెన్నప్ప, గ్రామ సర్పంచ్ అరుణయాదయ్య, గ్రామ యువకులు, పాఠశాల ఉపాధ్యాయులు నాగరాజు, పీఈటీ సత్యనారాయణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది

ప్రముఖ కవి గోరటి వెంకన్న



మాట్లాడుతున్న గోరటి వెంకన్న

ధన్వాడ: ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని ప్రముఖ కవి గోరెటి వెంకన్న అన్నారు. మండలంలోని కొండాపూర్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు భాస్కర్‌రెడ్డి పదవీవిరమణ కార్యక్రమానికి గోరెటి వెంకన్న ముఖ్య అథితిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చి దిద్దేది ఉపాధ్యాయులేనన్నారు. ఉద్యోగ రీత్యా ప్రతి ఒక్కరూ పదవీ విరమణ తప్పనిసరన్నారు. ఉద్యోగంలో ఉన్నన్ని రోజుల్లో మనం ఆ ఉద్యోగానికి న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. భాస్కర్‌రెడ్డి ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో న్యాయం చేయడం జరిగిందన్నారు. అనంతరం భాస్కర్‌రెడ్డి దంపతులను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో జీహెచ్ఎం లక్ష్మి, సర్పంచ్ శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ భీంరెడ్డిలు పాల్గొన్నారు.

దత్త క్షేత్రంలో హంపీ పీఠాధిపతి



స్వామిని దర్శించుకుంటున్న హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతీ స్వామి

మక్తల్, నమస్తే తెలంగాణ : మండలంలోని వల్లభపురం మహిమాన్విత దత్త క్షేత్రంలో గురువారం హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతీ స్వామి దత్తత్రేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి విద్యారణ్యభారతీస్వామి మాట్లాడుతూ క్రిష్ణానది ఒడ్డున వెలసిన శ్రీపాధ వల్లభుడు స్వయాన నడయాడి, తపస్సు చేసిన ఎంతో మహిమాన్వితమైన పుణ్య స్థలమని పేర్కొన్నారు. ఇక్కడి స్వామి వారిని దర్శించుకోవడం ఎంతో అదృష్టకరమైన విషయమని పేర్కొన్నారు. విద్యారణ్యభారతీస్వామి వారికి దత్తక్షేత్రంలో అర్చకులు స్వామి తీర్థ ప్రసాదాలను అందించి ఘనంగా సన్మానించారు. స్వామి వారి వెంబడి బీజేపీ నాయకులు కొండయ్య, దత్తప్ప, టీఆర్ఎస్ నాయకులు రాజమహేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

విజ్ఞాన విహార యాత్రలో విద్యార్థులు

ధన్వాడ: బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు విజ్ఞాన విహార యాత్రకు వెళ్లారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ ష్ట్రాల్లోని పలు ప్రదేశాలకు ఉపాధ్యాయులు విద్యార్థులను తీసుకెళ్లారు. విజ్ఞానం, వినోదం కోసం విద్యార్థులకు చూడదగ్గ ప్రదేశాలపై తెలియజేశారు. ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్, ఉపాధ్యాయులు వెంకట్రాములు, పీఈటీ గజనంద్, జగదీష్, శ్రీనివాసులు, రవిబాబుతో పాటుగా పలువురు వివాహయాత్రకు వెళ్లిన వారిలో ఉన్నారు.



విహార యాత్రలో ధన్వాడ విద్యార్థులు

స్వామియే శరణం అయ్యప్పా

- అయ్యప్ప మాలధారణలో మక్తల్‌ది ప్రత్యేక స్థానం
- 1983లో తొలిపూజ
- నేడు 35వ అయ్యప్ప మహాపడిపూజ
- వేలాదిగా హాజరుకానున్న భక్తులు
- మహాపడిపూజతో పట్టణానికి కొత్తశోభ..



అయ్యప్పస్వామి దేవాలయం

మక్తల్ టౌన్ : హరిహరసుతుడు, మణికంఠుడు, అనాథ రక్షక ప్రభువు ఇలా...అనేక పేర్లతో పిలువబడే అయ్యప్పస్వామి, కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా శబరిమలలో వెలిసి, భక్తుల పాలిట శాంతి స్వరూపుడిగా దర్శనమిస్తుంటాడు. అలాంటి అయ్యప్పస్వామి దీక్ష ధరించేందుకు ప్రతి ఒక్కరూ ఎంతో ఆసక్తితో, నియమ నిష్టలతో స్వామివారిని కొలిచి, ఆయన కృపకు పాత్రులయ్యేందుకు సన్నద్ధంగా ఉంటారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే దాదాపు 34ఏళ్ల కిందట, మక్తల్ పట్టణంలో తొలిసారి అయ్యప్పస్వామి మాల ధరించి, స్థానిక పడమటి ఆంజనేయ స్వామి ఆలయంలో 1983లో తొలిసారి మహాపడి పూజ నిర్వహించారు. అప్పటినుంచి నేటివరకు నిరాంటంకంగా ఎంతోమంది కన్నెస్వాములు మాల ధరించి 41 రోజులపాటు నియమ, నిష్టలతో స్వామివారిని పూజించి, ఇరుముడితో శబరిమాల యాత్ర చేసి 18 మెట్లు ఎక్కి, స్వామివారిని దర్శించుకుంటారు. 34ఏళ్ల కిందట అతికొద్ది మందితో ప్రారంభమైన అయ్యప్పస్వామి మాల దీక్షలు నేడు సుమారు 150 మంది వరకు స్వాములు ఒకే ఆలయంలో, ఒకే గురుస్వామితో దీక్ష ధరించి మాలవేసుకుని, ఇరుముడి తీసుకోవడం అన్నది బహుశా అరుదుగా కనిపించే సాంప్రదాయం. దాదాపు ముప్పై ఏళ్లకు పైగా అయ్యప్ప మాలలు ధరిస్తున్నా, సొంతంగా అయ్యప్పస్వామి ఆలయం లేదు. పదిహేనేళ్ల కిందట 2002లో అయ్యప్పస్వామి దేవాలయానికి శంకుస్థాపన జరిగింది. దాదాపు పదేళ్ల తర్వాత..గతేడాది అయ్యప్పస్వామి ఆలయానికి ప్రారంభోత్సవం జరిగింది. వేదమంత్రోచ్చారణల మధ్య, పవిత్ర నదీజలాలతో తీసుకు వచ్చి, స్వామివారి విగ్రహాన్ని అత్యంత వైభవంగా ప్రతిష్ఠింపజేశారు. స్వామి వారికి ఇరువైపులా వినాయకులు, సుబ్రమణ్యేశ్వరస్వామి ప్రతిమలను ఏర్పాటుచేశారు. తొలిసారి మాల ధరించినవారిని కన్నె స్వామి అని, రెండో సారి మాల వేసుకున్నవారిని కత్తి స్వామి, మూడో సారి గంటస్వామి, నాలుగోసారి గద స్వామి, ఆ పైన మాలలు వేసుకున్నవారిని గురుస్వాములుగా పిలుస్తారు. 18వ సారి మాలవేసుకున్నవారు ఎంతో ప్రత్యేకమైన వారని, వారిని 18వ పాదం అని, ఈ సారి మక్తల్ పట్టణానికి చెందిన జగదీశ్ రెడ్డిని ఆ అదృష్టం వరించిందని స్వాములు తెలిపారు. మక్తల్ పట్టణంనుంచి సుమారు 30 మంది వరకు స్వాములు పాదయాత్రగా శబరిమలకు బయలుదేరి స్వామిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది.



అయ్యప్పస్వామి విగ్రహం

సుబ్రమణ్యేశ్వరస్వామి విగ్రహం

వినాయక విగ్రహం

మహాపడిపూజకు ఏర్పాట్లు పూర్తి..

నేడు మక్తల్ పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో 'మన జిల్లా మన పడిపూజ ' ముగింపు ఉత్సవాలుగా పిలిచే మహాపడిపూజకు ఏర్పాట్లన్నీ పూర్తి చేశారు. జిల్లాలోనే మక్తల్ మహాపడిపూజ ప్రత్యేకమైనది కావడంతో ఇక్కడే ముగింపు పలుకుతారు. దీనికి అఖిలభారత అయ్యప్పదీక్షా ప్రచార సమితి వ్యవస్థాపకులు రాజ్‌దేశ్ పాండే హాజరవుతారు. మహాపడి పూజలో భాగంగా శుక్రవారం ఉదయం 5 గంటలకు గోపూజ, 5.30 గంటలకు గణపతి హోమం, 6.30 గంటలకు కలశ స్థాపన, ఉదయం 8.30 గంటలకు ఆజాద్ నగర్ లోని ఈశ్వరాలయం నుంచి అయ్యప్పస్వామి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహిస్తారు. అనంతరం 10.30 గంటలకు ధ్వజారోహణ, 11 గంటలకు మహాపడిపూజ ప్రారంభమవుతుంది. అందులో భాగంగానే స్వామివారికి ప్రత్యేక పూజలతోపాటు మహిళలకు కుంకుమార్చన చేపట్టనున్నారు. అశోక్ గురుస్వామి ఆధ్వర్యంలో జరిగే మహాపడిపూజకు సుమారు 5 వేల నుంచి 10 వేల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉండటంతో అందుకు తగినట్లే ఏర్పాట్లు చేశారు. మహా అన్నదానం కూడా పెద్దఎత్తున చేపడుతున్నారు. పడిపూజకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు.

దీక్ష ధరించడం పూర్వజన్మ సుకృతం



మక్తల్ పట్టణంలో అయ్యప్పస్వామి దీక్షను ప్రారంభించిన వారిలో నేను ఒకరిని. మక్తల్‌లో 35వ మహాపడిపూజలో భాగస్వామి కావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఉమ్మడి జిల్లాలోనే మక్తల్ మహాపడిపూజకు ప్రత్యేక స్థానం ఉంది. ఎక్కడా జరగనంత వైభవంగా మక్తల్ లో మహాపడి పూజ జరుగుతుంది. ఈ సారి సుమారు 150 మంది వరకు స్వాములు మాల ధరించారు. ప్రతి ఏడాదీ స్వాముల సంఖ్య పెరుగుతూ వస్తోంది. అయ్యప్పదీక్ష ధరిస్తే పుణ్యం ప్రాప్తిస్తుందని భక్తుల నమ్మకం.

- అశోక్ గౌడ్, గురుస్వామి, మక్తల్.

ఆలయ ఏర్పాటు ఆనందకరం



అయ్యప్పస్వామి ఆలయం నిర్మించాలన్న చాలా మంది భక్తుల కోరిక నెరవేరడం ఆనందంగా ఉంది. గతేడాది స్వామివారిని ప్రతిష్ఠించుకున్నాం. శబరిమల స్వామి సన్నిధి తరహాలో ఆలయాన్ని ఏర్పాటుచేశాం. ఇందు కోసం భక్తులందరీ నుంచి చందాలు సేకరించాం. ఆలయ ఏర్పాటులో వేలసంఖ్యలో భక్తులు భాగస్వాములు కావడం ఆనందాన్నిస్తోంది. మహాపడిపూజకు అన్ని ఏర్పాట్లు చేశాం. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై మహాపడిపూజను విజయవంతం చేయాలి

- అనిల్, గురుస్వామి, మక్తల్.

పతిసారీ సరికొత్త అనూభూతినిస్తోంది



అయ్యప్పస్వామి మాల ధరించిన ప్రతి సారీ సరికొత్త అనుభూతినిస్తోంది. మాల ధరించిన 41 రోజులు నిష్టగా స్వామివారిని ఆరాధించాలి. అయ్యప్పస్వామి దీక్షతో అన్ని పాపాలు తొలగిపోయి, సుఖ, శాంతులు చేకూరతాయి. మహాపడిపూజలో స్వామివారిని దర్శించునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివస్తుంటారు. ఆ స్వామి దీవెనలు తీసుకుని, ఆలయ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి.

- జనార్దన్ రెడ్డి , మక్తల్.



స్వయంభూ వేంకటేశ్వర స్వామి దేవాలయం

ఆధ్యాత్మికం

అదివో..అల్లదివో

- కొలిచిన వారికి కొంగుబంగారంగా వేంకటేశ్వర స్వామి
- చైత్ర పౌర్ణమి రోజు అంగరంగవైభవంగా స్వామి వారి బ్రహ్మోత్సవాలు

మక్తల్, నమస్తేతెలంగాణ : కృష్ణ మండలం గుడెబల్లూర్ గ్రామంలో వెలసిన స్వయంభూ వేంకటేశ్వర స్వామి దేవాలయం భక్తులతో దినదినాభివృద్ధి చెందుతోంది.

చైత్రపౌర్ణమిన బ్రహ్మోత్సవాలు

చైత్ర మాసంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలను తొమ్మిది రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. చైత్ర పౌర్ణమి తెల్లవారుజామున స్వామి వారి రథోత్సవాన్ని నిర్వహిస్తారు. మహర్షి సేవకులైన యాదవుల ఇంటి వద్ద బ్రహ్మోత్సవాల్లో తొమ్మిదో రోజు స్వామి కళ్యాణోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. స్వామి వారి బ్రహ్మోత్సవాలకు తెలంగాణ ప్రజలతో పాటు మహరాష్ట్ర, కర్నాటక నుంచి భక్తులు తరలివస్తారు.

దేవాలయానికి చేరుకునేది ఇలా..

స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయానికి హైదరాబాద్ నుంచి 175 కి.మీ దూరంలో గల గుడెబల్లూర్ గ్రామానికి రోడ్డు మార్గంలో ద్వారా చేరుకోవచ్చు. ప్రతి 20 నిమిషాలకు ఒక బస్సు ఉంది. మహరాష్ట్ర, కర్నాటక నుంచి వచ్చే భక్తులు రాయిచూర్ రైల్వే స్టేషన్ నుంచి 26 కి.మీ రోడ్డు మార్గం ద్వారా గుడెబల్లూర్‌కు చేరుకోవచ్చు. గండలాపురంలో వెలసిన వేంకటేశ్వర స్వామి లీలలు ఎంతో అద్భుతమని కొలిచే భక్తుల కోరికలు తీర్చే స్వామిగా ఇక్కడి ప్రాంతంలో ప్రతీతి.

వంశపారంపర్యంగా స్వామి సేవలో



వంశ పారంపర్యంగా స్వామి సేవలో అర్చకులుగా నిత్య పూజలో ఉన్నాం. ప్రతి చైత్ర మాసంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తాం. మూడు సంవత్సరాలకు ఒకసారి స్వామి ఉద్దాల కార్యక్రమం ఉంటుంది. మాండవ్య మహర్షి సేవకులుగా ఉన్న మేం. స్వామికి తొలి పూజను అందించడం సంతోషంగా ఉంది.

-వాసుదేవ యాదవ్, ఆలయ అర్చకులు



హాజరైన భక్తులు(ఫైల్)

లారీని ఢీ కొన్న కారు.. ఇద్దరి మృతి



మృతి చెందిన పూర్ణ చందర్‌రావు, మాధవరెడ్డి



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

రాజాపూర్: బాలానగర్ మండల కేంద్రం సమీపంలో గురువారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో రంగారెడ్డి జిల్లాలోని కక్కులూరు, శంకర్‌రావుపల్లికి చెందిన ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. బాలానగర్ ఎస్ఐ నిరంజన్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం కక్కులూరుకు చెందిన పూర్ణ చందర్‌రావు(61), శంకర్‌రావు పల్లికి చెందిన మాధవరెడ్డి (50) వ్యక్తిగత పని మీద మహబుబ్‌నగర్ జిల్లా కేంద్రానికి వెలుతుండగా 44వ నెంబర్ జాతీయ రహదారిని అనుసరించి ఉన్న ఓ ప్రైవేటు కంపెనీకి సమీపం దగ్గర కారు ముందుర టైర్ పంచర్ కావడంతో అదుపుతప్పింది. దీంతో కారు రోడ్డు డివైడర్‌ను ఢీ కొట్టి రొడ్డవతలి భాగంలో వెలుతున్న లారీని ప్రమాదవశాత్తు ఢీ కొట్టింది. ఈ క్రమంలోనే కారులో ప్రయణిస్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటనతో రోడ్డు పై వాహనాల రాకపోకలకు తీవ్రమైన అంతరాయం కలిగింది. బాలానగర్ పోలీసులు సంఘటన స్థలికి చేరుకుని108 వాహనంలో మృతదేహాలను షాద్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

భూత్పూర్: మండలంలోని అమిస్తాపూర్ గ్రామంలో జూ.ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో 2018సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా అధ్యక్షుడు ఫెరోజ్‌ఖాన్ ఆవిష్కరించారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభిమానులు సినిమాలకే పరిమితం కాకుండా సమాజసేవకు అంకితం కావాలని కోరారు. సమాజంలో జరిగే కొన్ని సంఘటనలకు స్పందించాల్సిన అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు వెంకటేష్, భాస్కర్, శేఖర్, తిరుపతయ్య, జహంగీర్, నరేందర్, ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

క్లోరోహైడ్రిక్ పట్టివేత

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : పెంట్లవెల్లి మండలం వేంకల్ గ్రామంలో విష్ణుగౌడ్ ఇంటిపై నాగర్‌కర్నూల్ జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ పరమేశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఇంట్లో అక్రమంగా నిల్వ చేసుకున్న క్లోరోహైడ్రిట్‌ను స్వాధీనం చేసుకొని విష్ణుగౌడ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు డీటీఎఫ్ సీఐ తెలిపారు. తమకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి దాడి చేసినట్లు ఆయన విలేకరులకు తెలిపారు. పట్టుబడిన వాటిని కొల్లాపూర్ ఎక్సైజ్ అధికారులకు అప్పగించినట్లు పేర్కొన్నారు. క్లోరల్ హైడ్రిట్ కల్లును కల్తీ చేయడానికి వినియోగిస్తారని, కల్తీకల్లు తయారు చేసే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

సబ్సిడీ గొర్రెలను విక్రయిస్తే కఠిన చర్యలు

- జేడీ దుర్గయ్య



గొర్రెలను పరిశీలిస్తున్న జేడీ దుర్గయ్య

మద్దూర్ : ప్రభుత్వం అందించిన గొర్రెలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి దుర్గయ్య అన్నారు. గురువారం మద్దూర్ మండలంలోని కిషన్‌నగర్ గ్రామంలో గొల్ల కురుమలకు ప్రభుత్వం అందించిన గొర్రెలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గొల్ల కురుమలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో గొర్రెలను అందించడం జరిగిందని తెలిపారు. ఎవరైన వాటిని విక్రయిస్తే జైలుకు పంపుతామని హెచ్చరించారు. అలాగే ప్రభుత్వం పశువులకు వేస్తున్న గాలికుంట టీకాల రికార్డులను పరిశీలించారు. మద్దూర్ మండలంలో ఇప్పటి వరకు 600టీకాలు వేయడం జరిగిందని వైద్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో రాఘువేందర్‌గౌడ్, రాంచందర్, రమేష్, శోభన్‌నాయక్, బాలకిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

హరితహారంలో ప్రణాళికలతో ముందుకెళ్లండి

- ప్రతి మొక్కను సంరక్షించేందుకు చర్యలు తీసుకోండి
- ఎంపీడీవోలతో కలెక్టర్ రొనాల్డ్‌రోస్

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ: మొక్కల పెంపకం మహా అద్భుత కార్యక్రమం, ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అన్నారు. గురువారం కలెక్టరేట్ నుంచి వీసీ ద్వారా మండల ఎంపీడీవోలతో మాట్లాడారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఏ ఒక్క మొక్క ఎండిపోకుండా చూడాలని సూచించారు. మొక్కలు పెంచుతున్న వారికి నిబంధనల మేరకు ప్రతి నెల డబ్బులు చెల్లించాలని అన్నారు. మొక్కల పెంపకం సంబంధించి ఎక్కడ నిర్లక్ష్యం జరుగకుండ ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పర్యవేక్షణ చేయాలన్నారు. నర్సరీలలో పెంచుతున్న మొక్కల ప్రక్రియను కూడ అధికారులు ప్రత్యేకంగా చూడాలని చెప్పారు. వర్షాలు సక్రమంగా సహకరించకపోవడంతో మొక్కలు లక్ష్యాన్ని చేరుకోలేదని, వస్తున్న వర్షకాలంలోనైనా పూర్తిస్థాయిలో మొక్కలు పెంచేందుకు అవసరమైన ప్రాంతాలను పర్యవేక్షణ చేయాలన్నారు. మొక్కలకు ట్రిగార్డ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జేసీ కృష్ణాఆదిత్య, డీఆర్వో వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

క్రికెట్‌లో యువకులు రాణించాలి

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి



యువకులకు క్రికెట్ కిట్టును అందజేస్తున్న నిరంజన్ రెడ్డి

అడ్డాకుల: మండల పరిధిలోని కన్మనూరు గ్రామంలోని యువకులకు గురువారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి క్రికెట్ కిట్టుతో పాటు రూ.30వేల చెక్కును అందజేశారు. ఈ నెల 10వ తేదీ నుంచి కన్మనూరులో నిరంజన్ రెడ్డి తండ్రి రాంరెడ్డి జ్ఞాపకార్థం ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు యువకులు తెలిపారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రీడలతో పాటు అంతర్జాతీయ క్రీడ క్రికెట్‌లో యువకులు రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల నాయకులు వేణు, జగదీశ్వర్ రెడ్డి, గ్రామ యువకులు పాల్గొన్నారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : అనుకున్న పనులు సమయానికి పూర్తి కాకపోవటం లేదా అనుకోని అడ్డంకులు రావటం వలన మానసికంగా చికాకుకు, కలతకు లోనవుతారు. మీ స్నేహితుల కారణంగా సమస్య కొంత తగ్గుతుంది. మీ పిల్లల ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. ఆర్థిక సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం కాదు.

వృషభం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. మీ కుటుంబ సభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. ఇతరుల విషయాలలో జోక్యం చేసుకుని అవమానం పాలవకండి.

మిథునం మీ మనసు, ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనాలోచిత నిర్ణయాల కారణంగా ఆత్మీయులతో వివాదాలు ఏర్పడటం కానీ, వారి కోపానికి గురవటం కానీ జరగవచ్చు. ఉద్యోగం , పని విషయంలో నిర్లక్ష్యం చేయకండి. మీ బంధువులలో ఒకరి నుంచి అనుకోని సాయాన్ని పొందుతారు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. ఆర్థిక విషయాలు పెద్దగా అనుకూలించవు.

కర్కాటకం : ఇతరులతో వ్యవహరించేటప్పుడు జాగ్రత్తగా ఉండటం మంచిది. మీ మాటతీరు కానీ, వ్యవహార శైలికానీ ఎదుటివారిని ఇబ్బంది పెట్టే అవకాశముంది. వివాదాల్లో తలదూర్చకండి, దాని కారణంగా మీ ఆత్మీయులు దూరమయ్యే అవకాశముంటుంది. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది.

సింహం : మీ స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉంటారు. మీ జీవితభాగస్వామి మీకు అనుకోని బహుమతి అందించే అవకాశమున్నది. ఉద్యోగ విషయంలో సామాన్యదినం. ఎక్కువసేపు ఇంటిలో ఉండాలని, కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటారు.

కన్య : ఈ రోజు ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. ఖర్చులు పెరిగే అవకాశముంటుంది. మీ కుటుంబ సభ్యుల కొరకు లేదా విలువైన వస్తువులు కొనుగోలు చేయటం కొరకు ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తారు. మాట విషయంలో జాగ్రత్త అవసరం. మీ మాట కారణంగా ఇబ్బందులు వచ్చే అవకాశముంటుంది.

తుల : ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. అనుకోని విధంగా డబ్బురావటం కానీ, లేదా మిత్రులు, బంధువుల ద్వారా ఆర్థిక సహాయం అందటం కానీ జరుగుతుంది. మీరు తలపెట్టిన పనులు సులువుగా పూర్తి చేయగలుగుతారు. ఉద్యోగంలో కానీ వ్యాపారంలో కానీ అనుకోని శుభపరిణామాలుంటాయి.

వృశ్చికం : మీ వ్యాపార లేదా ఉద్యోగ సంబంధ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. అలాగే విదేశీయానం గురించి కానీ, ఉద్యోగంలో మార్పు గురించి కానీ మీరు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తాయి. స్థిరాస్థి సంబంధ వ్యవహారాలకు, పై అధికారులను కలవటానికి అనుకూల దినం. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది.

ధనుస్సు : దూరప్రదేశం నుంచి వచ్చిన మిత్రులను కానీ, చిన్ననాటి మిత్రులను కానీ కలుసుకుంటారు. అలాగే విదేశీయానానికి సంబంధించి ఒక ముఖ్యసమాచారాన్ని అందుకుంటారు. పని ఒత్తిడి కారణంగా అలసటకు గరవుతారు. అనుకోని ఖర్చులు అవుతాయి. ఆధ్యాత్మిక క్షేత్రదర్శనం చేసుకుంటారు.

మకరం : చేపట్టిన పనుల్లో అనుకోని ఆటంకాలు ఎదురవుతాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. మానసికంగా ఒత్తిడికి లోనవుతారు. మాట విషయంలో జాగ్రత్త అవసరం. అపార్థాల కారణంగా బంధువులతో వివాదాలు ఏర్పడతాయి. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. మీ పిల్లల గురించి శుభవార్త వింటారు.

కుంభం : ఈ రోజు మీ వృత్తికి సంబంధించిన ఒప్పందాలు పూర్తి చేస్తారు. కొత్త ప్రాజెక్టులు కాంటాక్టులు పూర్తి చేస్తారు. మీ వ్యాపార భాగస్వామితో వ్యవహారం చేసేటప్పుడు జాగ్రత్త అవసరం. అనవసర అపోహలకు తావివ్వకండి. మీ జీవిత భాగస్వామి ఆరోగ్య విషయంలో అనుకూల ఫలితాలు ఏర్పడతాయి.

మీనం : ఈ రోజు మీరు చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. ఆవేశానికి, అత్యుత్సాహానికి పోకుండా పనులు పూర్తి చేయండి. మీ పై అధికారులతో వ్యవహరించేటప్పుడు జాగ్రత్త అవసరం. మీ ఆరోగ్యం మెరుగుపడుతుంది. బ్యాంకు లేదా వ్యక్తుల నుంచి రావలసిన ఆర్థిక సహాయం అందుతుంది.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

భారీగా టీఆర్ఎస్‌లో చేరికలు

- మంత్రి లక్ష్మారెడ్డి సమక్షంలో
- స్వచ్ఛంధంగా గులాబీ గూటికి
- ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి సమక్షంలో 200 మంది టీఆర్ఎస్‌లోకి
- బీజేపీ నుంచి 15మంది



మంత్రి లక్ష్మారెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరుతున్న టీడీపీ,కాంగ్రెస్ కార్యకర్తలు

జడ్చర్ల,నమస్తేతెలంగాణ: జడ్చర్ల నియోజకవర్గంలో కాంగ్రెస్, టీడీపీలకు చెందిన నాయకులు టీఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతున్నారు. నిన్నటి వరకు బాలానగర్, రాజాపూర్ మండలాలకు చెందిన నేతలు మంత్రి లక్ష్మారెడ్డి సమక్షంలో గులాబీ గూటికి చేరగా, గురువారం మిడ్జిల్ మండలం వాడ్యాల గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు టీఆర్ఎస్‌లో చేరారు. రెండు రోజుల వ్యవధిలో సుమారు 300 మంది వరకు కారెక్కారు. వచ్చే కొద్ది పాటి నెలల్లోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయని ఊహాగానాల నేపథ్యంలోనే ఆయా పార్టీలకు చెందిన ద్వితీయ శ్రేణి నాయకత్వం తమ పదవులతో పాటు పార్టీ ప్రాథమిక సభ్యత్వాలకు రాజీనామాలు చేసి అధికార పార్టీలోకి వలస వస్తున్నారు. గురువారం ఉదయం హైదరాబాద్‌లోని మంత్రి లక్ష్మారెడ్డి నివాసంలో మిడ్జిల్ మండలం వాడ్యాల గ్రామానికి చెందిన యాదయ్యతో పాటు గోస్కె్శ్రీను మరో పది మంది టీడీపీ నాయకులు టీఆర్ఎస్‌లో చేరడం జరిగింది. ఈ నేపథ్యంలోనే బాలానగర్ మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన టీడీపీ, కాంగ్రెస్ పార్టీల సీనియర్ నాయకులు మంత్రి లక్ష్మారెడ్డి సమక్షంలో టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బాదేపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మార్పడగ రమేష్ రెడ్డి ఆనంద్‌గౌడ్ పాల్గొన్నారు.

కృష్ణాజలాలతో ఉగాది పచ్చడి

దామరగిద్ద: మిషన్‌భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ నీరు అందించి వచ్చే ఉగాది పండుగకు కృష్ణానీటితో ఉగాది పచ్చడిని అందిస్తామని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఉడ్మల్‌గిద్ద గ్రామంలో 60వేల లీటర్ల సామర్థ్యంతో రూ.15లక్షల 80వేల వ్యయంతో చేపట్టిన మిషన్‌భగీరథ ట్యాంకు నిర్మాణ పనులను గురువారం స్థానిక ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ జెండావిష్కరణ చేశారు.

ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరికలు..

దామరగిద్ద మండల మాజీ సర్పంచ్ ఈదప్ప స్థానిక ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి సమక్షంలో గురువారం టీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. పార్టీలో చేరిన వారు కొత్త, పాత అనే బేదాభిప్రాయాలు లేకుండా పని చేయాలన్నారు. మనం ఉన్నది టీఆర్ఎస్ పార్టీ అని భావించి బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్ని నిధులు అడిగిన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు మంజూరు చేస్తున్నారని అందుకు ముఖ్యమంత్రికి తామంతా రుణపడి ఉంటామన్నారు. రైతులకు నిరంతరంగా 24 గంటల విద్యుత్‌ను అందిస్తున్న ఘనత టీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ నుంచి మండల కేంద్రానికి బీటీరోడ్లు మంజూరు చేసి వేయించడం జరుగుతుందన్నారు. దామరగిద్ద మండల మాజీ సర్పంచ్ ఈదప్పతో పాటు బాపన్‌పల్లి మాజీ ఎంపీటీసీ శేఖర్, ఉల్లిగుండం లక్ష్మప్ప, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రహ్లాద్‌గౌడ్, నర్సింహగౌడ్, ఎండీ ఉస్మాన్‌తో పాటు మాజీ సర్పంచ్ ఈదప్ప అనుచరులు సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీ నుంచి టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భారీ ర్యాలీలో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి యానగుంది రోడ్డు నుంచి స్థానిక భవానీ ఆలయం వరకు నిర్వహించిన ఎడ్లబండి ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ బాలాజీ సఫారే, ఎంపీపీ పెద్ద కిష్టప్ప, పీఏసీఎస్ చైర్మన్ హన్మిరెడ్డి, దామరగిద్ద సర్పంచ్ రవీంద్రనాథ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కానుకుర్తి భీంరెడ్డి, నాయకులు దామోదర్‌రెడ్డి, కన్కిరెడ్డి, రాఘవేంద్రగౌడ్, కేవీఎన్‌రెడ్డి, సంగారెడ్డి, కిషన్‌రావు, వెంకటేశ్వర్‌రెడ్డి, నీలి మాణిక్యప్ప, ఖాజామియా, కేవీఎన్ రెడ్డి, ఎస్ఆర్‌రెడ్డి ప్రగతిసభ సభ్యులు జ్ఞానేశ్వర్, నర్సింహ పాల్గొన్నారు.

బీజేపీ నుంచి..

దామరగిద్ద మండలంలోని ఉడ్మల్‌గిద్ద గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు 20 మంది బీజేపీని వీడి ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల్లో గ్రామానికి రోడ్డు మంజూరు చేశాకే ఉడ్మల్‌గిద్ద గ్రామానికి వస్తానని చెప్పడం జరిగిందని రూ.80లక్షలతో ఉడ్మల్‌గిద్ద గ్రామానికి బీటీరోడ్డు మంజూరు చేసి మాటకు కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే తెలిపారు. టీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో గోపాల్, హన్మంతు, భీంషప్పలు తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిన మాజీ సర్పంచ్ ఈదప్ప

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి



రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

దేవరకద్ర, నమస్తేతెలంగాణ: మార్కెట్ యార్డ్‌లో ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న కందుల కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అన్నారు. గురువారం కలెక్టర్ మార్కెట్ యార్డును సందర్శించారు. దీంతో హాకా ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రం దగ్గర కందులను పరిశీలించి రైతులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. 12 శాతం తేమ ఉన్న కందులను మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతుందని తక్కువ శాతం ఉన్న వారికి ఆరబెట్టిన అనంతరం కొనుగోలు చేస్తున్నామని అధికారులు తెలిపారు. కందులు విక్రయించేందుకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు.

ఈ-పాస్ యంత్రాలతో రైతులకు ఎంతో మేలు

ప్రభుత్వం రైతులకు రాయితీపై ఎరువులను అందించేందుకు ఈ-పాస్ యంత్రాలను ఉపయోగిస్తుందని దీంతో రైతులకు చాలా మేలు కల్గుతుందన్నారు. రైతులు ఎరువులను కొనుగోలు చేసే సమయంలో ఆధార్‌కార్డుతో పాటు బ్యాంకు అకౌంట్ నంబర్‌ను ఇస్తే ప్రభుత్వం అందించే రాయితీ నేరుగా బ్యాంకులో జమ అవుతుందన్నారు. రైతులకు కావలసిన ఎరువులు కొనుగోలు చేస్తే డీలర్లు ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా ఉంటుందని తెలిపారు.

ప్రతి గ్రామాన్ని ఓడీఎఫ్‌గా మార్చాలి

ప్రతి గ్రామంలో వ్యక్తి గత మరుగుదొడ్లు నిర్మించి ఓడీఎఫ్‌గా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అన్నారు. గురువారం మండలంలోని జిన్గురాల గ్రామంలోమరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వ్యక్తి గత మరుగుదొడ్డి, ఇంకుడు గుంత ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని దీంతో గ్రామంలో మరుగుదొడ్లు లేనివారి విధిగా నిర్మించుకోవలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సుచరిత, తహసీల్దార్ చెన్నకిష్టన్న, ఎంపీడీవో భాగ్యలక్ష్మి, ఏడీ యశ్వంత్ , మార్కెట్ కార్యదర్శి భాస్కర్, ఆలయ చైర్మన్ భాస్కరెడ్డి , కొండ శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న కలెక్టర్

సమష్టి సమావేశాలతోనే పురోగతి తథ్యం



ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌తో సమావేశమైన ఆర్య వైశ్య మహిళా సంఘం సభ్యులు

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లేందుకు ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందని, సమష్టి కృషితోనే పురోగతి తథ్యమని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం క్యాంపు కార్యాలయంలో ఆర్యవైశ్య మహిళ సంఘం సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంఘాల పనితీరు జరుగుతున్న పురోగతి తదితర వివరాలను పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహిళా సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని స్పష్టంచేశారు. సమస్యలు ఎవైనా తమ దృష్టికి తీసుకురావాలని సమస్యలను పరిష్కారించుకుంటూ ముందుకు సాగుదామన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇప్పటికే అనేక విధాలుగా అభివృద్ధి పథంలో తీసుకెళ్లడం జరుగుతుందని స్పష్టంచేశారు. నిధులు మంజూరు చేయడం పట్ల ఆర్యవైశ్య మహిళా సంఘం నేతలు ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య మహిళా సంఘం సభ్యులు మంజుల, బాలమణి, భార్గవి, సంధ్యారాణి, రేణుక, ఏఎంసీ చైర్మన్ రాజేష్, రాజయ్య, లక్ష్మణ్ ఉన్నారు.